RNI.No. APTEL/2014/57702 | Estd.: 2000 | www.voodayam.com /voodayam /Voodayam




# ఉదయం

Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal




సంపుటి : 10 | సంచిక : 151 | గుంటూరు | ఆదివారం, నవంబర్ 10, 2024 | VOODAYAM Telugu Daily | వెల : రూ. 1.00 | పేజీలు : 12

## కాంగ్రెస్ పార్టీ అంతా అవినీతి మయం

- కాంగ్రెస్ రాష్ట్రాలు పార్టీ 'షాహి పరివార్'కు ఏటిఎం
- ఎన్నికల్లో విజయానికి ఆ పార్టీ భారీగా అవినీతికి పాల్పడుతుంది
- మహారాష్ట్రను కాంగ్రెస్ ఎటిఎంను కానివ్వం
- అకోలాలో ఎన్నికల ర్యాలీలో ప్రధాని మోడీ



## పాక్‌లోని క్వెట్టా రైల్వే స్టేషన్‌లో బాంబు పేలుడు



- 20 మంది మృతి
- బలూచిస్థాన్ రాజధాని క్వెట్టాలో ఆత్మాహుతి దాడి!
- తీవ్రంగా గాయపడిన మరో 30 మంది
- పేలుడు సమయంలో ప్లాట్‌ఫాంపై 100 మంది ప్రయాణికులు
- గాయపడిన వారిలో మరికొందరి పరిస్థితి విషమం



## అగ్రరాజ్యాల సరసన భారత్ ఉండాలి

- దేశాల కంటే వేగంగా అభివృద్ధి భారతదేశ చెందుతోంది
- రష్యా అన్ని రంగాల్లో భారత్‌తో సంబంధాలను పటిష్టం చేసుకుంటోంది
- ఇరు దేశాల మధ్య సంబంధాలపై ఒకరికొకరు లోతైన బంధం ఉంది
- 1.5 బిలియన్ల జనాభాతో, ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ భారత్
- ప్రాచీన సంస్కృతి, భవిష్యత్తు అభివృద్ధికి అపారమైన సామర్థ్యం
- రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్

# బీ కేర్ ఫుల్

## మా ట్రీట్మెంట్ వేరేలా ఉంటుంది



- నల్లమల అడవుల్లో సీ ప్లేన్ లో ప్రయాణం చేయడం ఒక కొత్త అనుభూతి కలిగిందన్నారు.
- 95 సీఎం అంటే ఏంటో ఇంకా కొంతమందికి అర్థంకావడంలేదు!
- ట్రెక్కింగ్‌కు ధ్యాన కేంద్రాలకు అనుకూలంగా ఉంది
- సీ–ప్లేన్ ప్రయాణం సరికొత్త అనుభూతి
- పర్యాటక రంగంలో విప్లవాత్మక మార్పులు
- రాబోయే రోజుల్లో యువత స్మార్ట్ వర్క్‌కు ప్రాధాన్యమివ్వాలి
- రాష్ట్రంలో టూరిజం అభివృద్ధికి ప్రత్యేక విధానంతో కృషి

**నంద్యాల**

శ్రీశైలంలో సీ ప్లేన్ వినూత్న కార్యక్రమంకు ముఖ్యమంత్రి చంద్ర బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీ ప్లేన్ ద్వారా విజయవాడ కనకదుర్గమ్మ.. శ్రీశైలం పరమ శివుడు ఆలయం కనెక్ట్ చేయడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. శ్రీశైలానికి రోజుకు 25 వేల మంది వస్తారని, వీకెండ్ లో 70 వేలు, పండుగలకు లక్ష ఇరవై వేల మంది వస్తారని తెలిపారు. నల్లమల ఫారెస్ట్ లో పెద్ద పులులు, చిరుత పులులు.. అనేక పక్షి జాతులు ఉన్నాయని.. తుమ్మల బైలులో జంగిల్ సఫారి చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. నల్లమల అడవుల్లో సీ ప్లేన్ లో ప్రయాణం చేయడం -



## ఏపీలో డైవర్షన్ పాలిటిక్స్

- గుడివాడ అమర్నాధ్ సంచలన ఆరోపణలు
- వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డిపై వ్యతిరేకంగా పెడుతున్న అసభ్యకర, వ్యంగ్య పోస్టులపై ఏపీ డీజీపీకి ఫిర్యాదు చేశాం
- రాష్ట్ర ప్రభుత్వం శాంతిభద్రతల విషయంలో విఫలమైంది
- నిజంగా వైసీపీ కార్యకర్త తప్పుడు పోస్టులు పెడితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం

**విశాఖపట్నం**

ఏపీలో కూటమి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని మాజీ మంత్రి గుడివాడ అమర్నాధ్ ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డిపై వ్యతిరేకంగా పెడుతున్న అసభ్యకర, వ్యంగ్య పోస్టులపై ఏపీ డీజీపీకి ఫిర్యాదు చేశామని


## అమరావతిలో సీప్లేన్ డెమో మనందరికీ గర్వకారణం



- కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు
- దేశంలో సీప్లేన్ రంగానికి చాలా పొటెన్షియల్ ఉందన్న మంత్రి
- చంద్రబాబు ఆశీర్వాదంతో సీప్లేన్ రీలాంచ్ జరుగుతోందని వ్యాఖ్య
- డ్రోన్ల నుంచి సీప్లేన్ దాకా ఎన్నో అద్భుత కార్యక్రమాలకు వేదికగా పున్నమి ఘాట్

**అమరావతి**

దేశంలో సీప్లేన్ రీలాంచ్ కు అమరావతి వేదిక కావడం మనందరికీ గర్వకారణమని పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. గుజరాత్ లో జరిగిన తొలి ప్రయత్నంలో పలు ఆటంకాలు ఎదురవడంతో ఈ ప్రాజెక్ట్ కొంత వెనుకబడిందని చెప్పారు. వాటర్ ఎయిరోడ్రోమ్ ల విషయంలో .



## పితృస్వామ్యమే అడ్డుపడితే ఇందిరాగాంధీ ప్రధాని ఎలా కాగలిగారు?

- నిర్మలా సీతారామన్
- పితృస్వామ్యం అనేది వామపక్షాలు కనిపెట్టిన భావన అన్న కేంద్రమంత్రి
- అద్భుతమైన పడికట్టు పదాలకు మోసపోవద్దని సూచన
- పితృస్వామ్యం మీ కలలను సాధించకుండా నిలువరించలేదని వ్యాఖ్య

# పదవుల పండగ!

- జనసేన, బీజేపీకి మొండి చెయ్యి!
- ఆ రెండు పార్టీ నేతల గరం గరం
- రెండో విడత నామినేటెడ్ పదవుల్లో ఆశించిన మేరకు ఆ పార్టీలకు దక్కని పదవులు
- టీడీపీకి 49, బీజేపీకి 3, జనసేనకు 10
- చాగంటికి, షరీఫ్ కు కేబినెట్ హోదా
- అనంతపురం నుంచి వరుణ్‌కు దక్కిన పదవి



**అమరావతి**

కూటమి ప్రభుత్వంలో శనివారం విడుదల చేసిన రెండో విడత నామినేటెడ్ పదవుల్లో బీజేపీ, జనసేన పార్టీలకు ఈ సారి కూడా మొండి చెయ్యే మిగిలింది. దీంతో ఆయా పార్టీలకు చెందిన కార్యకర్తలు గరం గరంగా ఉన్నారు. 63 మందికి నామినేటెడ్ పదవులు ఇవ్వగా ఇందులో టీడీపీకి చెందిన 49, బీజేపీకి 3, జనసేనకు చెందిన 10 మందికి అవకాశం దక్కింది. ఏ పార్టీతో సంబంధం లేని చాగంటి కోటేశ్వర్ రావు కు క్యాబినెట్ హోదా కల్పిస్తూ

## నేడు ఒక అద్భుతం ఆవిష్కృతమైంది



- మంత్రి కందుల దుర్గేశ్
- విజయవాడ నుంచి శ్రీశైలంకు సీప్లేన్ సర్వీస్
- విజయవాడలో డెమో లాంచ్ చేసిన చంద్రబాబు, రామ్మోహన్ నాయుడు
- ఇదొక వినూత్న కార్యక్రమం అంటూ టూరిజం మంత్రి దుర్గేశ్ వ్యాఖ్యలు

# రాష్ట్రానికి పెనుముప్పుగా డ్రగ్స్

- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సంచలన ట్వీట్!
- డ్రగ్స్ విషయమై 'ఎక్స్' వేదికగా స్పందించిన పవన్
- గత ప్రభుత్వం రాష్ట్రాన్ని గంజాయి, డ్రగ్స్‌కు అడ్డాగా మార్చిందని ఆరోపణ
- ఇదే ఇప్పుడు రాష్ట్రానికి పెనుముప్పుగా పరిణమించిందంటూ ట్వీట్
- కేంద్ర హోంశాఖ స్పందించి డ్రగ్ మాఫియాపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి

**అమరావతి**

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాదకద్రవ్యాల విషయమై 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పందించారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని గంజాయి, డ్రగ్స్‌కు అడ్డాగా మార్చిందని ఆరోపించారు. ఇదే ఇప్పుడు రాష్ట్రానికి పెనుముప్పుగా పరిణమించిందని ట్వీట్ చేశారు. కేంద్ర హోంశాఖ స్పందించి డ్రగ్ మాఫియాపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. "రాష్ట్రంలో డ్రగ్స్ పెనుముప్పుగా మారింది. మునుపటి అవినీతి, నేర పాలన నుండి సంక్రమించిన మరొక వారసత్వ సమస్య. రాష్ట్రంలో



# సంపాదకీయం

## ఇదేం ప్రజాస్వామ్యం!

"తమది ప్రపంచంలో అత్యంత గొప్ప ప్రజాస్వామ్య దేశంగా తమకు తామే కితాబు ఇచ్చుకుంటూ గొప్పలు చెప్పు కొనే అమెరికాలో, ఇప్పటివరకు ఒక మహిళను అధ్యక్షురాలిగా ఎన్నుకోలేని దుస్థితి. దీనినే మనం "పేరు గొప్ప ఊరుదిబ్బ" అంటాం. మంచి విద్యార్హతలు, విశేషమైన పరిపాలనా అనుభవం. దేశానికి ఉపాధ్యక్షురాలిగా విశేష సేవలు చేసి ప్రశంసలు పొందిన మహిళ కమలా హారిస్ ఓటమి చెందడం ఆశ్చర్యం. దాదాపు అన్ని ప్రీపోల్ సర్వేలు ఆమె ఈ సారి అధ్యక్ష పీఠం ఎక్కడం ఖాయం అంటూ ఊదరగొట్టాయి. ముఖాముఖి వాగ్ధాటిలో కూడా ట్రంప్‌ను కమలా హ్యారిస్ నిలవరించింది. మంచి వక్తగా పలువురి మన్ననలు పొందింది. అయినా ఇలా ఎందుకు జరిగింది? లోపం ఎక్కడుంది? కమలా హారిస్ ఓటమి అనేక ముఖ్యమైన ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. రాజకీయ నాయకత్వంలో లింగ సమానత్వానికి అమెరికాలో చోటు లేదా? అత్యున్నత అధ్యక్ష పదవికి మహిళలు పనికిరారా? గొప్ప ప్రజాస్వామిక దేశంలో రాజకీయ రంగంలో మహిళల ఎదుగుదలకు అడ్డంకులేమిటి?

అమెరికాలో మహిళలు 20వ శతాబ్దం ప్రారం భంలో రాజకీయ ప్రాతినిధ్యానికి పోరాటం చేశా రు. 1920లో రాజ్యాంగానికి 19వ సవరణను ఆమోదించడం ద్వారా మహిళలకు ఓటు హక్కు కల్పించబడింది. అయితే, సుమారు శతాబ్దం పాటు రాజకీయ కార్యాలయాలలో మహిళలకు ప్రాతినిధ్యం నామమాత్రంగా ఉంది. 2023 నాటికి, మహిళలకు కాంగ్రెస్ స్థానాలలో కేవలం 28 శాతం మాత్రమే అవకాశం దక్కింది. జనా భాలో (సుమారు 50.5%) మహిళలు ఉన్నా .. పార్టీలలో అధికార పదవులకు మహిళలకు ఇవ్వడానికి అమెరికా సమాజం ముందుకు రాలేదు. పార్టీ నాయకత్వంలో, ప్రభుత్వ పదవుల్లో మహిళలకు గుర్తింపు లేదు. ఇది మహిళల పట్ల అమెరికా వ్యవస్థ చూపుతున్న వివక్ష కాదా! ఇదేం ప్రజా స్వామ్యం. ఇదేమి అగ్రరాజ్య లక్షణం? మొదటి సారి మహిళా అధ్యక్షురాలిగా 1972లో డెమొక్రాటిక్ నామినేషన్ కోసం ఒక మహిళ పోటీ చేసినప్పుడు ఈ చర్చ ముందుకు వచ్చింది. అప్పటి నుండి, హిల్లరీ క్లింటన్, ఎలిజబెత్ వారెన్ వంటి ప్రముఖ వ్యక్తులు అధ్యక్షత్వాన్ని కోరారు. కానీ ఎవరికీ ఈ అధ్యక్ష పీఠం దక్కలేదు. 2016లో క్లింటన్ అభ్యర్థన ఒక మైలురాయిగా చరిత్రలో నిలిచింది. ఆమె ప్రజా ఓటును గెలిచినా, ఎలక్టోరల్ కాలేజీలో ఓడిపోయింది. ఇది కేవలం ఓటరు మద్దతుకు మించి ఉన్న వ్యవస్థాపక సవాల్‌గా అక్కడ ఎన్నికల వ్యవస్థ నిర్మాణం అలా ఉ ంది.

కమలా హారిస్‌తో పోలిస్తే ట్రంప్ అమెరికా అధ్యక్ష పదవికి సరితూగుతాడా!? నిజానికి కమలా హారిస్ కంటే డొనాల్డ్ ట్రంప్ ఎందులో గొప్ప? ఆయన బడా వ్యాపారవేత్త. కానీ వ్యాపారంలో నిజాయితీ లేదు. అత్యధిక ధనవంతుడు. అయినా ప్రభుత్వానికి ట్యాక్సులు ఎగ్గొడతాడు. ట్రంప్ వ్యక్తిగతంగా నిజాయితీ లేని స్త్రీలోలుడు. అనేక లైంగిక కేసులు తన పైన ఉన్నాయి. అమెరికాలో పలు కోర్టులలో అనేక ఆర్థిక నేరాల్లో నిందితుడు. వ్యాపారంలో మోసపు ఎత్తుగడలు వేయడం ఆయనకు హాబీ. వ్యాపార లెక్కలు అంతా ఫేకే. ట్యాక్సుల ఉల్లంఘన, ఎగవేతలూ మామూలే. తన క్రింద పనిచేసే మహిళా ఉద్యోగులపై లైంగిక వేధింపు కేసులు ఉ న్నాయి. లంచాలు ఇచ్చి కేసులు లేకుండా చేసుకోవటంలో దిట్ట. అనేక సార్లు ట్రంప్ ప్రవర్తనపై కోర్టు మొట్టికాయలు వేసింది. ఎన్నికల్లో తన ప్రత్యర్థులను గౌరవించడు. మహిళ అని మొహం కూడా చూడకుండా దూషణలు చేశారు. కమలా హారిస్ రంగును హేళన చేశాడు., ఆమె డ్రస్‌పై కూడా కామెంట్ చేశాడు.. తన ఆకారం అందం చూసుకోడు గానీ ఇతర మహిళలపై బాడీ షేమింగ్ కామెంట్లు చేస్తాడు. ఒకరకంగా మహిళలను గౌరవించని సంస్కార హీనుడు ట్రంప్.

అమెరికాలో మహిళల ప్రాతినిధ్యానికి అనేక వ్యవస్థాపక అడ్డంకులు ఉన్నాయి. ఎన్నికల మార్గదర్శకత్వం లేదు. మహిళా పార్టీల నిర్మాణాలు తక్కువ. స్థాపిత రాజకీయ నెట్‌వర్క్‌ల నుండి మద్దతు లభించలేదు. పార్టీలో, ప్రభుత్వంలో మహిళా నాయకుల కొరత కొట్టొచ్చినట్లు కనబడుతుంది. ప్రచార నిధులు పెద్ద అడ్డంకి. అమెరికా రాజకీయ ప్రచా రాలు ఖరీదైనవి. మహిళలకు తమ పురుష సహచరుల కంటే ఫండింగ్ వనరులు చాలా తక్కువ లభించాయి. అమెరికా పేరుకే అగ్రరాజ్యం. అక్కడ మహిళల లైంగిక వేధింపులు తక్కువ కాదు. వ్యభిచారం, డ్రగ్, గన్ కల్చర్ ఎక్కువ. నల్లవారి పట్ల జాతి వివక్షత ఇప్పటికీ కొనసాగుతోంది. సామాజిక, ఆర్థిక రాజకీయాలలో మహిళలు బాగా వెనుకబడి ఉన్నారు. భారతీయుల ప్రతిభ అంటే గిట్టదు. వారి వివాహ వ్యవస్థ విడాకులు లేకుండా దీర్ఘకాలం దాంపత్య జీవితం గడపగలగడంపై వారికి అసూయ. భారతీయులు తమ సంపాదనను పొదుపుగా వాడటంపై స్థానిక అమెరికా ప్రజలకు ఈర్ష. అందుకే భారతీయ మూలాలు ఉన్న కమలా హారిస్ ఓటమికి అనేక కారణాలలో ఇవి కూడా తోడ్పడ్డాయి.

అమెరికాలో ఒక మహిళా అధ్యక్షురాలిగా కమలా హారిస్ ఓడినా...ట్రంప్ గెలిచినా, అమెరికా గొప్పతనం ఇకముందు కూడా వెలిగి పోతుంది అనుకోవడం ఒట్టి భ్రమ మాత్రమే. ట్రంప్ అమెరికాను ఉద్ధరిస్తాడు అనుకోవడం భ్రమే. ఎందు కంటే... ఆర్థికంగా అమెరికా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటుంది. అనేక కంపెనీలు, బ్యాంకులు దివాలా తీశాయి. చైనా ఉత్పత్తులతో పోటీపడే పరిస్థితి లేదు. అమెరికా డాలర్ వన్నె తగ్గింది. అనేక మందికి కొవిడ్ తర్వాత ఉద్యోగాలు రోజుకు వేల సంఖ్యలో ఊడుతున్నాయి. డొనాల్డ్ ట్రంప్ నోటి దురుసుతనంతో యూరప్ సంబంధాలు కూడా అంతంత మాత్రమే. ఇతర దేశాలకు అమెరికా పరిశ్రమలు వలస పోతున్నాయి. రష్యా, చైనా, ఇండియా నార్త్ కొరియా, జపాన్ బంధాలు బలపడుతున్నాయి. పాలస్తీనా సమస్య తీరకపోవడానికి అమెరికా ఏకపక్ష స్వార్థ ప్రయోజనాలే కారణం. ట్రంప్ వల్ల నెతన్యాహు యుద్ధంలో మరింతగా రెచ్చిపోనున్నాడు. ట్రంప్ ఇజ్రాయిల్‌కి మొదటి నుండి మద్దతు పలుకుతుంది. యుద్ధం ట్రంప్ వల్ల మరింతగా గల్ఫ్‌కు పాకి ప్రపంచ యుద్ధానికి దారితీస్తుందా...? రాబోయే కాలమే తీర్పు చెబుతుంది.

# కఠిన శిక్షలుంటేనే.. కల్తీని అరికట్టగలం!

ఇటీవల నిర్మల్‌లోని ఓ హోటల్‌లో నాన్ వెజ్ తిన్న యువతి ఫుడ్ పాయిజన్ అయి మృతి చెందింది. హైదరాబాద్‌లో మోమోస్ తిని మరో మహిళ తనువు చాలించింది. కాగజ్ నగర్‌లోని మరో హోటల్‌లో చికెన్ మండి తిన్న పలువురు తీవ్ర కడుపు, తలనొప్పి, వాంతులతో ఆస్పత్రిలో చేరారు. ఇలాంటి ఘటనలు ప్రతిరోజు రాష్ట్రవ్యాప్తంగా ఏదో ఒక చోట జరుగుతూనే ఉన్నాయి. అయినా వీటిని అరికట్టడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు నామమాత్రంగానే ఉంటున్నాయి. జరిమానాలు విధించడం, కేసులు నమోదు చేయడం, ఆ తర్వాత పట్టించుకోకపోవడంతో కల్తీ, నాసిరకం ఆహార పదార్థాలతో ఫుడ్ బిజినెస్ చేసే వారి ఇష్టారాజ్యం కొనసాగుతున్నది. వారం, రెండు వారాల పాటు ఆ హోటల్‌ను మూసివేసి.. ఆ తర్వాత మళ్లీ ప్రారంభించుకోవడం కామన్ అయిపోయింది. చేసిన తప్పునకు అనుగుణంగా కఠిన శిక్షలు ఉంటే తప్ప, ఈ ఘటనలు ఆగవనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. హోటళ్లు, ఫుట్ పాత్‌లపై నోరూరించే, ఘుమఘుమలాడే వంటకాల వెనక అనేక నాసిరకం ఆహార పదార్థాలు దాగి ఉన్నాయి. వాటి యజమానులు కనీస ప్రమాణాలు పాటించకుండా మాంసాహారాన్ని నిల్వ ఉంచుతున్నారు. వాటికే రంగులద్ది మళ్లీమళ్లీ నూనెలో వేయించి.. వేడివేడిగా పొగలు కక్కిస్తూ వడ్డిస్తున్నారు. పలు చోట్ల రోగాల బారిన పడిన జంతువుల మాంసాన్ని సైతం వినియోగించిన ఘటనలు వెలుగుచూశాయి. నాసిరకం నూనె లు, అనుమతిలేని రంగులు మితిమీరి వాడుతున్నారు. కలుషిత ఆహారం కారణంగా ప్రతిరోజూ ఎంతో మంది తీవ్ర అనారోగ్యం బారిన పడుతున్నారు. పరిస్థితి చేయి దాటి ప్రాణాలు కోల్పోతున్న సంద ర్భాలు సైతం ఉన్నాయి. కలుషిత, కల్తీ ఆహారం తినడం వల్ల అతిసారం నుంచి కేన్సర్ల వరకు దాదాపు 200 రకాల ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. గుండె, ఊపిరితిత్తులు, నరాలు, ఎముకలు, మూత్రపిండాలు, మెదడు, చర్మ సంబంధిత సమ స్యలు వస్తాయని పేర్కొంటున్నారు. ఆహార పదా ర్థాల తయారీలో రుచి, రంగు కోసం హానికరమైన రసాయనాలు, రంగులను కలుపుతుండడంతో దేశంలో సుమారు 10కోట్ల మంది వివిధ వ్యాధు లతో బాధపడుతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. 2030 నాటికి ఈ సంఖ్య 15 కోట్లకు చేరుతుందని అంచనా వేసింది. గత కొన్ని నెలలుగా హైదరాబాద్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా వందలాది హోటళ్లపై అధికారులు వరుస దాడులు నిర్వహించారు. కుళ్లిపోయిన, బూజుపట్టిన మాంసం, నెలల తరబడి నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు, నిషేధిత రంగుల వాడకాన్ని గుర్తించారు. వంటశాలల్లో అపరిశుభ్ర వాతావరణం, చచ్చిన బొద్దింకలు దర్శనమిచ్చాయి. పురుగులు పట్టిన, కాలం చెల్లిన ఆహార పదార్థాలు, కల్తీ మసాలాలు, మళ్లీ మళ్లీ కాచి వాడుతున్న నూనెలు, అపరిశుభ్రమైన వంట శాలలు ఉన్నట్లు నిర్ధారించారు. పదుల సంఖ్యలో హోటళ్లపై కేసులు నమోదు చేశారు.

వంట నూనెల నియంత్రణ చట్టం–1947, నిత్యావసర సరకుల నియంత్రణ చట్టం–1955, పాల ఉత్పత్తుల నియంత్రణ చట్టం–1992, వంటివి క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలుకు నోచుకోవడం లేదు. ఆహారం కల్తీ చేయటం, నాసిరకం పదార్థా లు అమ్మటం నేరమని ఆహార భద్రతా ప్రమాణాల చట్టం–2006 చెబుతున్నది. ఆహార కల్తీ నిరోధక చట్టం–1954 కఠిన శిక్షలను నిర్దేశించింది. ఆహార, పానియాలను కల్తీ చేసి అమ్మేవారికి ఆరు నెలల తప్పనిసరి జైలు శిక్షతో పాటు రూ.25 వేల జరిమానా విధించాలని పార్లమెంటరీ ప్యానెల్ సైతం ఏడాది క్రితం సిఫారసు చేసింది. అయితే హోటళ్లు, రెస్టారెంట్లలో ఫుడ్ సేఫ్టీ అధికారులు నిత్యం తనిఖీలు చేస్తూ.. కలుషిత ఆహారాన్ని గుర్తిస్తున్నా.. వారికి శిక్షలు మాత్రం పడడం లేదు. జరిమానాలతో బయటికొచ్చి మళ్లీ అదే వ్యాపా రాన్ని కొనసాగిస్తున్నారు.

ఫుడ్ సేఫ్టీ యాక్ట్ ప్రకారం, నాసిరకం (సబ్ స్టాండర్డ్) ఆహారం అని తేలితే జాయింట్ కలెక్టర్ వద్ద నేరస్తుడిని ప్రవేశపెట్టి జరిమానా లేదా ఆరు నెలల జైలు శిక్ష వేసే అవకాశం ఉంది. సబ్ స్టాండర్డ్ కేసుల్లో రూ.వెయ్యి నుంచి రూ.2 లక్షల వరకూ జరిమానా చెల్లించి నేరస్తులు బయటపడుతున్నారు. కల్తీ ఆహారం అని తేలితే క్రిమినల్ కేసు బుక్ చేయాలి. వారికి గరిష్టంగా రెండేండ్ల జైలు శిక్ష విధించే అవకాశం ఉ ంది. ఒకవేళ కల్తీ ఆహారం తిని ఎవరైనా చనిపోయినట్లు నిరూపించగలిగితే గరిష్ఠంగా ఏడేండ్ల శిక్ష విధించేందుకు చట్టంలో సెక్షన్లున్నాయి. అయితే, కేసులు నిరూపితమై శిక్షలు పడ్డ ఘటనలు వేళ్లమీద లెక్కపెట్టొచ్చు. అందుకే పూర్తిస్థాయిలో కఠిన శిక్షలు అమలైతేనే హోటళ్లు, రెస్టారెంట్లు, రోడ్ సైడ్ ఫుడ్ బిజినెస్‌లో కల్తీ కాకుండా అరికట్టగలమనే అభి ప్రాయం ప్రజల్లో వ్యక్తమవుతున్నది. కల్తీ ఆహారం తిని ఎవరైనా మరణిస్తే వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేసి జీవితఖైదు విధించే అంశాన్నీ ప్రభుత్వాలు పరిశీలించాలనే డిమాండ్ వినిపిస్తున్నది. కల్తీ ఆహారానికి సంబంధించి వరుస ఘటనలు వెలుగుచూస్తుండటంతో రాష్ట్ర ప్రభుత్వంలో కదలిక వచ్చినట్లు కనిపిస్తున్నది. మోమోస్ తిని మహిళ మృతి చెందిన తర్వాత.. మయోనీస్‌తో ఫుడ్ పాయిజన్ అయినట్లు భావించి.. రాష్ట్ర ప్రభుత్వం మయోనీస్ వినియోగంపై ఏడాదిపాటు నిషేధం విధించింది. అంతేకాకుండా మంత్రి దామోదర రాజనర్సింహ వరుస సమీక్షలు నిర్వహి స్తూ అధికారులకు సూచనలిస్తున్నారు. టాస్క్ ఫోర్స్ కమిటీల పనితీరుపై ఆరా తీస్తున్నారు. అంతేకాకుండా ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కారానికి కలెక్టరేట్లలోనే ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతున్నది. మరిన్ని మొబైల్ టెస్టిం గ్ ల్యాబ్స్‌ను అందుబాటులోకి తీసుకువస్తున్నది. హోటళ్లు, రెస్టారెంట్లకు రేటింగ్ ఇచ్చే ఆలోచనలో కూడా రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తున్నది. అ యితే ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకున్నా.. కఠిన చర్యలు లేకుంటే మాత్రం హోటళ్లు, రెస్టా రెంట్ల నిర్వాహకుల్లో మార్పు రాదనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది.

# ఎన్నికల సంస్కర్త శేషన్"



భారత దేశ ఎన్నికల వ్యవస్థనే సమూలంగా ప్రక్షాళన చేసి, రాజకీయ నాయకులకు, స్వార్థ అధికారులకు సింహ స్వప్నంగా నిలిచారు దివంగత భారత ఎన్నికల చీఫ్ కమిష న్ శేషన్.భారత ఎన్నికల వ్యవస్థలో భారీ సంస్కరణలు తీసుకొచ్చిన కొన్ని అసాధారణ నిర్ణయాలు భారత ఎన్నికల వ్యవస్థనే మార్చేసి ఎన్నికల కమిషన్ కు ఉన్న అధికారాలు ఏమిటో సామాన్య ప్రజలకు సైతం కనువిప్పు కలిగించిన సంస్కర్త ఆయన. ప్రపంచంలోని అతిపెద్ద ప్రజాస్వామ్యమైన భారతదేశంలో ఎన్నికలకు క్రమం, న్యాయం, సమగ్రతను తీసుకు రావడానికి ఆయన చేసిన కఠిన చర్యలకు గుర్తింపుగా 1996 లో ప్రతిష్టాత్మక రామోన్ మాగ్సేసే అవార్డు పొందారాయన. భారత దేశ ఎన్నికలలో బూత్ , ప్రభుత్వ యంత్రాల దుర్వినియోగానికి రిగ్గింగ్ పర్యాయ పదంగా ఉ న్న సమయంలో టిఎన్ శేషన్ భారత ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం కల్పించారు. 1990 నుండి 1996 వరకు దేశంలోని 10 వ ముఖ్య ఎన్నికల కమిషనర్‌గా ఉన్న కాలంలో దేశ ఎన్నికల వ్యవస్థపై తన అధికారాన్ని ముద్రించ గలిగారు. తిరునెల్లాయ్ నారాయణ అయ్యర్ శేషన్ కేరళలోని పాలక్కాడ్ జిల్లా తిరునెల్లైలో డిసెంబర్ 15, 1932 న జన్మించాడు.ఆయన పాఠశాల విద్యను బాసెల్ ఎవాంజెలికల్ మిషన్ హయ్యర్ సెకండరీ స్కూల్ నుండి, పాలక్కాడ్ లోని ప్రభుత్వ విక్టోరియా కాలేజీ నుండి ఇంటర్మీడియట్ పూర్తి చేశాడు.అతను మద్రాస్ క్రిస్టియన్ కాలేజీ నుండి భౌతిక శాస్త్రంలో గ్రాడ్యుయేషన్ సాధించాడు. ఐఎఎస్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించినప్పుడు మద్రాస్ క్రిస్టియన్ కాలేజీలో 3 సంవత్సరాలు ప్రదర్శన కారుడిగా పనిచేశాడు. శేషన్ మొట్టమొదటి పోస్టింగ్ తమిళనాడులోని మదురై జిల్లాలోని దిండిగల్ లో సబ్ కలెక్టర్ గా. ఈ ప్రారంభ పోస్ట్‌లోనే, రాజకీయ నాయకుడి జోక్యం ఉన్నప్పటికీ చట్టాన్ని అమలు చేయడం ద్వారా శేషన్ మొదట తన ధృఢ సంకల్ప పాత్రను చూపించాడు. 1958 లో, శేషన్ ప్రోగ్రామ్స్ డైరెక్టర్‌గా, గ్రామీణాభివృద్ధి సచివాలయంలో డిప్యూటీ సెక్రటరీగా మద్రాస్‌కు తరలించబడి, 4 సంవత్సరాలు పదవి నిర్వహించాడు. తరువాత, శేషన్ డిసెంబర్ 1964 లో తమిళనాడు లోని మదురై జిల్లా కలెక్టర్‌గా చేరాడు. తర్వాత కాలక్రమంలో ప్రధాన మంత్రి కార్యాలయంలో అటామిక్ ఎనర్జీ విభాగంలో 1969 లో భారత ప్రభుత్వ సీనియర్ పదవులలో మొదటి స్థానానికి శేషన్ నియమితుడయ్యాడు.అక్కడ అటామిక్ ఎనర్జీ కమిషన్ కార్యదర్శిగా పనిచేశారు.


1972 – 1976 మధ్య పనిచేసిన సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ పరిధిలోని అంతరిక్ష విభాగంలో జాయింట్ సెక్రటరీ పదవికి 1976 లో బదిలీ అయినప్పుడు ప్రజలను, డబ్బును, వనరులను నిర్వహించడంలో తనదైన శైలి ప్రదర్శించాడు. తర్వాత శేషన్ తమిళనాడుకు తిరిగి వచ్చి, రాష్ట్ర పరిశ్రమల మరియు వ్యవసాయ కార్యదర్శిగా పనిచేశాడు. తమిళనాడు ముఖ్యమంత్రితో "గొడవ" తరువాత (శేషన్ స్వయంగా గుర్తుచేసుకున్నట్లు), రాజీనామా చేసి, ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కమిషన్ సభ్యునిగా ఢిల్లీకి తిరిగి నియమించ బడ్డాడు,

ప్రధాని రాజీవ్ గాంధీ ఆహ్వానం మేరకు, అతను 1985 నుండి 1988 వరకు పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ కార్యదర్శి అయ్యాడు. అలా కొనసాగడంతో పాటు, 1988 తరువాత రక్షణ మంత్రిత్వ శాఖ కార్యదర్శిగా 1989 వరకు తాను నిర్వహించిన అంతర్గత భద్రతా కార్యదర్శిగా శేషన్‌ను రాజీవ్ నియమించు కున్నాడు. పది నెలల తరువాత, ప్రధాని గాంధీ తనపై ఉంచిన నమ్మకానికి రుజువుగా శేషన్ కేబినెట్ కార్యదర్శిగా ఎంపికయ్యాడు. కొద్దికాలానికే, అప్పటి ప్రధాని చంద్ర శేఖర్‌కు న్యాయ మంత్రిగా ఉన్న మిత్రుడు సుబ్రమణ్యం స్వామి చొరవతో, శేషన్‌కు ముఖ్య ఎన్నికల కమిషనర్ పదవిని ఇచ్చాడు. శేషన్ మొదట ఈ ప్రతిపాదనను తిరస్కరించి, రాజీవ్ గాంధీని సంప్రదించి, అంగీకరించాలని నిర్ణయించుకుని, 1990 డిసెంబరులో పదవిని చేపట్టాడు. శేషన్ ఎన్నో ఎన్నికల దుర్వినియోగాలను గుర్తించాడు. సరికాని ఎన్నికల జాబితాల తయారీ, పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడంలో తప్పిదాలు, బలవంతపు ఎన్నికలు, ప్రచారం చేయడానికి చట్టపరమైన పరిమితి కంటే ఎక్కువ ఖర్చు చేయడం, పోలింగ్ బూత్‌లను లాక్కోవడానికి గూండాలను ఉ పయోగించడం, అధికారాన్ని సాధారణంగా దుర్వినియోగం చేయడం వంటివి ఉన్నట్లు కనుగొన్నాడు. వెంటనే రాజకీయ ఒత్తిళ్లను ధిక్కరించి ఎన్నికల సంస్కరణలను ప్రవేశపెట్టాడు, తన రాజ్యాంగ అధికారాన్ని ప్రశ్నించమని ప్రభుత్వాన్ని సవాలు చేసే స్థాయికి కూడా వెళ్ళాడు. శేషన్ సంస్కరణలు ముఖంగా...

ఎన్నికల సంఘం స్వయం ప్రతిపత్తి, సమగ్రతను కల్పించడం, ఓటర్లకు స్వేచ్ఛ అధికారం ఇవ్వడం, ఎన్నికల విధానాలను సంస్కరించడం, ఎన్నికల చట్టాలను మార్చడం. దేశంలో జాతీయ ఎన్నికలను అమలు చేసే అద్భుతమైన పనిలో, సిబ్బంది, ఉ ద్యోగులలో అధిక సంఖ్యాకులు విధులను తేలికగా తీసుకున్నారని శేషన్ గమనించాడు. 1992 లో కఠిన నిర్ణయాలు ప్రారంభించాడు.1993 లో తమిళనాడులో జరిగిన ఎన్నికలపై బ్యూరోక్రసీతో శేషాన్ కు గొడవలు తలెత్తాయి. తమిళ నాడులో భద్రతా దళాలను మోహరించాలని శేషన్ కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించాడు. వాటిని పూర్తిగా ఉ పయోగించు కోవాలని రాష్ట్రాన్ని ఆదేశించాడు. ఈ ఉత్తర్వు ద్వారా శేషన్ దేశ హోంమంత్రితో విభేదించాడు. శేషన్ ఆదేశాన్ని అమలు చేయడానికి నిరాకరించి నప్పుడు, ఎన్నికల కమిషన్ అధికారాన్ని ప్రభుత్వం గుర్తించే వరకు దేశంలో ఎన్నికలు జరగవని శేషన్ నిర్ణయించారు. మళ్ళీ, ఈ సమస్యను సుప్రీం కోర్టుకు పంపారు. తన అభిప్రాయాన్ని చెప్పిన తరువాత, ఈ వ్యూహాత్మక ఉపసంహరణ అతనికి ఓటర్ల దృష్టిలో ఘనతను సంపాదించింది. శేషన్ అధికారాలను తగ్గించడానికి, అక్టోబర్ 1993 లో, పార్లమెంట్ రాజ్యాంగాన్ని సవరించింది. ముఖ్య ఎన్నికల కమిషనర్‌తో అధికారాన్ని పంచుకోవడానికి ఇద్దరు అదనపు కమిషనర్లను చేర్చింది. ఎంఎస్ గిల్ మరియు జివిసి క్రిష్ణ మూర్తి, ఇద్దరూ ఘనులే. సుప్రీంకోర్టులో కొత్త నియామకాలను సవాలు చేస్తూ శేషన్ తిరిగి పోరాడాడు. ప్రత్యేకంగా ఎన్నికల కమిషన్ పనులపై చీఫ్ కమిషనర్‌కు పూర్తి నియంత్రణ ఇస్తూ కోర్టు మధ్యంతర ఉత్తర్వు జారీ చేసింది. ఓటర్ల హక్కుల గురించి ప్రజలలో అవగాహన కల్పించడంలో శేషన్ సఫల మైనాడు. చట్టబద్ధమైన ఓటర్లందరికీ ఫోటో ఐడెంటిఫికేషన్ కార్డులను జారీ చేయాలని 1992 లో శేషన్ ప్రభుత్వానికి పిలుపు నిచ్చారు. ఈ చర్య అనవసరమని, ఖరీదైనదని రాజకీయ నాయకులు తీవ్రంగా నిరసించారు. ప్రభుత్వం చర్యల కోసం 18 నెలలు వేచి ఉన్న తరువాత, ఓటర్లకు గుర్తింపు కార్డులు ఇవ్వకపోతే, జనవరి 1, 1995 తరువాత ఎన్నికలు జరగవని శేషన్ ప్రకటించారు. శేషన్ పట్టు బట్టడంతో, ప్రభుత్వం ఐడి కార్డులు ఇవ్వడం ప్రారంభించింది.

ఎన్నికల ప్రక్రియలో చట్టం అమలులో కఠినమైన ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అమలు చేశాడు. అర్హత కలిగిన ఓటర్లందరికీ ఓటరు ఐడిల జారీ, ఎన్నికలలో అభ్యర్థుల ఖర్చుపై పరిమితి, ప్రగతిశీల, స్వయంప్రతిపత్తి గల ఎన్నికల కమిషన్... ఎన్నికలను నిర్వహించే రాష్ట్రాలు కాకుండా ఇతర రాష్ట్రాల నుండి ఓటింగ్ యంత్రాలు, ఎన్నికల అధికారులను వినియోగించాడు. ఓటర్లకు లంచం ఇవ్వడం లేదా బెదిరించడం, ఎన్నికల సమయంలో మద్యం పంపిణీ, ప్రచారం కోసం అధికారిక యంత్రాల ఉ పయోగం, ఓటర్ల కుల లేదా మత భావాలకు విజ్ఞప్తి, ప్రార్థనా స్థలాలను ప్రచారానికి ఉపయోగించడం, ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా లౌడ్‌స్పీకర్లు, అధిక వాల్యూమ్ స్పీకర్లు ఉపయోగించడం, తదితరాలను నియంత్రించే కఠిన చర్యలు గైకొన్నాడు. 1997 లో భారత రాష్ట్రపతి పదవికి పోటీ చేసి కేఆర్ నారాయణన్ చేతిలో ఓడిపోయాడు. 10 నవంబర్ 2019న (వయసు 86) చెన్నైలో మరణించాడు.

## ప్రపంచ సైన్స్ దినోత్సవం - విజ్ఞాన శాస్త్రానికి పర్వ దినం




ప్రపంచ సైన్స్ దినోత్సవం ప్రతి సంవత్సరం నవంబర్ 10న జరుపు కుంటారు. ఈ రోజు సైన్స్ ప్రాముఖ్యతను గుర్తించడం ద్వారా మానవాళి అభివృద్ధికి దోహదం చేసే విజ్ఞాన శాస్త్రంపై అవగాహన పెంచుతుంది. సైన్స్ ప్రపంచాన్ని అర్థం చేసుకోవడానికి, సమస్యలను పరిష్కరించడానికి, జీవన ప్రమాణాలను మెరుగు పరచడానికి కీలక పాత్ర పోషిస్తుంది.ప్రపంచ సైన్స్ దినోత్సవం ప్రధానంగా నాలుగు ప్రధాన కారణాల కోసం జరుపుకుంటారు. సైన్స్ మన ఆరోగ్యం, ఆహారం, శక్తి, పర్యావరణం వంటి అనేక రంగాలలో కీలక పాత్ర పోషిస్తుంది. సైన్స్ వినియోగం ఎలా జరుగుతుందో, అది ప్రజలకు ఎలా ఉపయోగ పడుతుందో ఈ రోజుతో అవగాహన కలుగుతుంది. వివిధ రంగాల్లో పరిశోధనలు, కనుగొనడాలు చేసిన శాస్త్రవేత్తలు విజ్ఞాన శాస్త్రానికి అసాధారణ చేసిన కృషిని గౌరవించడానికి ఈ రోజు ఒక మంచి అవకాశం. సైన్స్ ఆవిష్కారాలు, పురోగతులు సాంఘిక జీవనానికి ప్రయోజనం చేకూరుస్తాయి. సైన్స్ లోని కొత్త ఆవిష్కారాలను సొంతంగా మన జీవనంలో అనుసంధానించడం, వాటిని సమాజానికి సమర్థించు కోవడం ఈ రోజు ప్రాధాన్యత.

యువతలో సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించడం, పరిశోధనలకు ప్రోత్సాహం ఇవ్వడం, తద్వారా కొత్త శాస్త్రవేత్తలను తయారు చేయడం కోసం ఈ రోజు ఒక ప్రేరణ.ప్రపంచ వ్యాప్తంగా ఈ రోజును పలు రకాల కార్యక్రమాలతో జరుపు కుంటారు. పాఠశాలలు, కళాశాలలు, పరిశోధనా సంస్థలు విద్యార్థులకు తమ సైన్స్ ప్రాజెక్టులను ప్రదర్శించే అవకాశం ఇస్తాయి.

ప్రముఖ శాస్త్రవేత్తలు, పరిశోధకులు పాల్గొనే సదస్సులు నిర్వహించ బడతాయి. యువతలో సృజనాత్మకతను ప్రోత్సహించేందుకు అనేక రకాల సైన్స్ పోటీలు నిర్వహించ బడతాయి. సైన్స్ రంగానికి సంబంధించిన డాక్యుమెంటరీలు,

చిత్రాలు ప్రదర్శించ బడతాయి. సందర్శకుల కోసం సైన్స్ మ్యూజియంలు ప్రత్యేక ప్రదర్శనలు ఏర్పాటు చేస్తాయి.ప్రపంచ సైన్స్ దినోత్సవం విజ్ఞాన శాస్త్రం ప్రాముఖ్యతను గుర్తించే ఒక ప్రత్యేకమైన రోజు. సైన్స్ మన జీవితాలను మెరుగుపరిచే ఒక సాధనం మాత్రమే కాదు, అది సమాజానికి, ప్రపంచానికి పురోగతిని అందించే ఒక గొప్ప శక్తి. అందుకే, మనం ఈ రోజును జరుపుకోవడం ద్వారా సైన్స్ పట్ల గౌరవాన్ని, యువతకు సైన్స్ పై ఆసక్తిని పెంచడానికి కృషి చేయాలి.

# తెలుగు భాషకు చార్లెస్ బ్రౌన్ సేవ

పరదేశీయుడైనా, ఆంగ్ల భాష మాతృభాష అయినా, బహు భాషవేత్త అయి ఉండీ, ఈస్ట్ ఇండియా కంపెనీ ఉద్యోగిగా భారత దేశానికి వచ్చి, విధి నిర్వహణ కోసం తెలుగు భాష నేర్చుకుని, నాటికి కరడుగట్టి, మినుకు మినుకు మంటూ, ఆరిపోవడానికి సిద్ధంగా ఉన్న తెలుగు భాష ఉద్ధరణకు బ్రౌన్ తీసుకున్న చొరవ ప్రశంసనీయం. ఆంగ్లేయులు పురాణాలను ప్రచురించడం, వ్యాఖ్యానాలు రాయించడం, తెలుగు నేర్చు కోవడం కోసం వాచకాలు, వ్యాకరణ గ్రంథాలు రాయడం, ప్రచురించడం, సహస్రాధిక వేమన పద్యాలను వెలికితీసి ప్రచురిం చడం, పాఠశాలలు స్థాపించి, ఉ చిత విద్య నేర్చుకునే అవకాశం కల్పించడం, ప్రాచీన గ్రంథాలను అర్థం చేసుకోవడానికి ఏకంగా నిఘంటువుని అందించడం ద్వారా తెలుగు భాషా, సాహిత్య వికాసానికి బ్రౌన్ అందించిన సేవ అమోఘం, అపూర్వం, అస మానం అనితర సాధ్యం. చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ (నవంబర్ 10, 1798 – డిసెంబర్ 12, 1884) తెలుగు సాహిత్యమునకు విశేష సేవ చేసిన ఆంగ్లేయుడు. తొలి తెలుగు శబ్దకోశమును ఆయనే పరిష్కరించి ప్రచురించాడు. బ్రౌన్ డిక్షనరీని ఇప్పటికి తెలుగులో ప్రామాణికంగా ఉపయోగిస్తారు. సి. పి. బ్రౌన్ 1798 నవంబర్ 10న కలకత్తాలో జన్మించాడు. ఈయన తండ్రి డేవిడ్ బ్రౌన్ పేరొందిన క్రైస్తవ విద్వాంసుడు. తండ్రి మరణించిన తరువాత బ్రౌను కుటుంబం ఇంగ్లండు వెళ్ళిపోయింది. తండ్రి ఇచ్చిన స్ఫూర్తితో సీపీ బ్రౌన్ గ్రీక్, లాటిన్, పారశీ, సంస్కృత భాషల్లో ఆరితేరాడు, బ్రౌను అక్కడే హిందూ స్థానీ భాష నేర్చుకున్నాడు. తరువాత 1817 ఆగష్టు 4 న మద్రాసులో ఈస్ట్ ఇండియా కంపెనీలో ఉద్యోగంలో చేరాడు. ఉద్యోగ బాధ్యతల్లో భాగంగా మద్రాసులో కోదండరామ పంతులు వద్ద తెలుగులో ప్రాథమిక జ్ఞానాన్ని సంపాదించాడు. 1820 ఆగస్టులో కడపలో డిప్యూటీ కలెక్టరుగా చేరాడు. ఉద్యోగరీత్యా అనేక ప్రాంతాల్లో పని చేసినపుడు తెలుగులో మాట్లాడడం తప్పనిసరి అయింది. అయితే తెలుగు నేర్చు కోడానికి సులభమైన, శాస్త్రీయ మైన విధానం లేక పోవడం వలన, పండితులు తమ తమ స్వంత పద్ధతులలో బోధిస్తూ ఉండేవారు. తెలుగేతరులకు ఈ విధంగా తెలుగు నేర్చుకోవడం ఇబ్బందిగా ఉండేది. భాష నేర్చుకోవడం లోని ఇబ్బంది, బ్రౌనును తెలుగు భాషా పరిశోధనకై పురికొల్పింది. ప్రాచీన తెలుగు కావ్యాలను వెలికితీసి, ప్రజలందరికీ అర్థమయ్యేలా పరిష్కరించి, ప్రచురించడం, భాషకు ఓ వ్యాకరణం, ఓ నిఘంటువు, ఏర్పడడానికి దారి తీసింది. మచిలీపట్నం, గుంటూరు, చిత్తూరు, తిరునెల్వేలి మొదలైన చోట్ల పనిచేసి, 1826లో మళ్ళీ కడపకు తిరిగి వచ్చి అక్కడే స్థిర నివాస మేర్పరచు కొన్నాడు. కడపలోను, మచిలీపట్నంలోను కూడా పాఠశాలలు పెట్టి ఉచితంగా చదువు చెప్పించాడు. విద్యార్థులకు ఉచితంగా భోజన వసతి కూడా కల్పించాడు. 1834లో ఉద్యోగం నుండి తొలగించడంతో ఇంగ్లండు వెళ్ళిపోయి, తిరిగి 1837లో కంపెనీలో పర్షియను అనువాద కుడిగా భారత దేశానికి వచ్చాడు. 1827 నాటికే, బ్రౌన్ 'ఆంధ్ర గీర్వాణ ఛందము' అనే పుస్తకం రాసినప్పటికీ, ఆయనకు మంచి గుర్తింపు తెచ్చిన పుస్తకం 1829 నాటి 'వేమన శతకం'. అప్పటికి బ్రౌన్ అయిదేళ్లుగా వేమన సాహిత్యాన్ని అధ్యయనం చేస్తూ ఉ న్నారు. ఇందులో దాదాపు 700 పద్యాలకు ఆంగ్లాను వాదాలతో పాటు విస్తృతమయిన పదకోశం కూడా సమకూర్చారు.

మరో పదేళ్ల తర్వాత, 1164 పద్యాల వరకు విస్తరింపచేసి, తిరిగి 'వేమన శతకం' అచ్చువేశాడు. పదవీ విరమణ తరువాత 1854లో లండన్‌లో స్థిరపడి, 1865లో లండన్ యూనివర్సిటీలో తెలుగు ప్రొఫెసరుగా నియమితుడైనాడు. బ్రౌన్ కొలువులో తొలి తెలుగు కథకుడు తాతాచారి అనే పేరుతో ప్రాచుర్యం పొందిన నేలటూరు వేంకటాచలం. తాతాచారి చెప్పిన కథలను విన్న సి. పి. బ్రౌన్ అందులోంచి 24 కథలను, దానితోపాటు శ్రీకృష్ణమాచారి చెప్పిన రెండు కథలను కలిపి 1855లో పుస్తకంగా ముద్రించారు. 1916లో 'తాతాచారి కథలు ' గిడుగు వేంకట అప్పారావు సంపాదకత్వంలో ద్వితీయ ముద్రణ పొందాయి. 1951లో వావిళ్ల వారి తృతీయ ముద్రణ, 1974లో బంగోరె సంపాదకుడిగా చతుర్థ ముద్రణ పొందాయి. 1848లో చెన్నపట్నం వెళ్లి బ్రౌను కొలువులో ఏడేళ్లు పల్నాటి వీర చరితం, వసు చరిత్ర మొదలైన గ్రంథా ల పరిష్కార కృషిలో ఆయనకు సాయపడ్డారు. తాతాచార్యులు కావ్య తర్క వ్యాకరణముల యందు ప్రవీణత గలవాడు. తాతాచారి కథలు నీతి బోధకాలే కాక, ఆనాటి సామాజిక స్థితికి దర్పణంగాను ఉన్నాయి. అందులోని శైలి శుద్ధ వ్యావహారికం అయిన కారణంగా పండిత శైలికి దూరంగా ఉందనే బ్రౌన్ ప్రశంసకు యోగ్యమైంది. బ్రౌన్ వేమన పద్యాలను వెలికితీసి ప్రచురించాడు. 1829లో 693 పద్యాలు, 1839లో 1164 పద్యాలు ప్రచురించాడు.1841లో "నలచరిత్ర"ను ప్రచురించాడు."ఆంధ్ర మహా భారతము", "శ్రీమద్భాగవతము" లను ప్రచురించాడు. తెలుగు నేర్చుకునే ఆంగ్లేయుల కొరకు వాచకాలు, వ్యాకరణ గ్రంథాలు రాసాడు. 1840లో వ్యాకరణాన్ని ప్రచురించాడు.

# బెల్ట్ షాపులను నియంత్రణ చేయండి.

గ్రామాల్లో గ్రంథాలయాలను ఏర్పాటు చేయండి.

డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్.



భూపాలపల్లి ,నవంబర్09(ఉదయం ప్రతినిధి): జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాటారం మండల కేంద్రంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో బెల్ట్ షాపులు విపరీతంగా పెరుగుతున్నాయని వీటివలన సామాన్య ప్రజలు యువత మీద ప్రభావం పడుతుందని సామాన్య ప్రజలు యువత అలవాట్లను ఆసరా చేసుకొని గ్రామాల్లో బెల్ట్ షాపుల దందా పెరుగుతుందని దీనివలన ప్రజల ఆరోగ్యం యువత భవిష్యత్తును కోల్పోయే ప్రమాదం ఉందని అదే గనక జరిగితే దేశ భవిష్యత్తు కోసం శక్తిసామర్థ్యాలను ఉపయోగించాల్సిన యువకులు బెల్ట్ షాపులకు తద్వారా గంజాయికి బానిసలై దాన్ని వ్యసనంగా మార్చుకొని వారి భవిష్యత్తును కరిగించుకునే పరిస్థితి ప్రస్తుతం ఉందని నియంత్రించకపోతే యువత ఉన్మాదులుగా మారే అవకాశం ఉందని అది దేశ భవిష్యత్తుకే ప్రమాదం అని అంతేకాదు దీనిని ఆసరా చేసుకున్న వైన్సులు 20 నుండి 50 రూపాయల లాభం కోసం బెల్ట్ షాపులకి విపరీతంగా మందును విక్రయిస్తున్నారని తక్షణమే దీని నియంత్రించి యువతలో విజ్ఞానం సామాజిక స్పృహను పెంచేందుకు గ్రామాల్లో గ్రంథాలయాలను ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలను కల్పించి యువతను కాపాడాలని వినతి పత్రంలో కోరినట్లు తెలిపారు.

# అనుమతి లేని అక్రమ మట్టి రవాణా చేస్తున్న రెండు టిప్పర్లు ఒక జెసిబి నితాసిల్దార్ కార్యాలయానికి తరలించారు.

## మట్టి అక్రమ రవాణాకు చెక్ పెట్టిన అధికారులు...



వినపాక నియోజకవర్గం ,నవంబర్09(ఉదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం చెరువు సింగారం గ్రామంలో ఇరిగేషన్ కి సంబంధించిన భూములలో అనుమతి లేని అక్రమ మట్టి రవాణా చేస్తున్న రెండు టిప్పర్లు ఒక జెసిబి ని గ్రామస్తుల ఫిర్యాదు మేరకు పట్టుకుని బూర్గంపాడు తాసిల్దార్ కార్యాలయానికి తరలించారు.ఎన్నో నెలల నుండి ఈ ప్రాంతంలో అక్రమంగా గ్రావెల్ తోలకాలు జరుగుతున్నాయని, అందువల్ల ఈ ప్రాంతంలో రహదారి మొత్తం గుంతలుగా ఏర్పడి రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నట్లు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో ఈ రోడ్డుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేశారని కానీ రోడ్డు మాత్రం నిర్మాణం కాలేదని అందువల్ల గర్భిణీ స్త్రీలు పిల్లలు పెద్దలు అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రికి వెళ్లాలంటే నానా అవస్థలు పడవలసిన పరిస్థితి ఏర్పడిందని ఈ రహదారిని వెంటనే మరమ్మత్తులు చేయటం తోపాటు బీటీ రోడ్డు నిర్మాణం చేయాలని చెరువు సింగారం గ్రామస్తులు కోరుతున్నారు. దీంతోపాటు ఈ ప్రాంతంలో అక్రమ మట్టి రవాణా జరుగుతుందని దీని మీద చర్యలు తీసుకోవాలని మరోసారి ఈ ప్రాంతంలో ఈ మట్టి రవాణా జరగకుండా చూడాలని కోరారు. ఈ క్రమంలోనే శనివారం రోజు ఆ ప్రాంతంలో జెసిబి తో రెండు టిప్పరులతో మట్టి రమణకు పాల్పడుతున్న నేపథ్యంలో గ్రామస్తులు పలువురు అడ్డుకొని అధికారులకు సమాచారం అందించడంతో హుటాహుటిన సంఘటన స్థలానికి ఇరిగేషన్ అధికారులు ఫారెస్ట్ అధికారులు రెవెన్యూ అధికారులు పోలీసు అధికారులు చేరుకొని అక్కడ రవాణాకు సిద్ధంగా ఉన్న టిప్పర్లను జెసిబిలను అదుపులోకి తీసుకున్నారు.

# సర్పంచుల పెండింగ్ బిల్స్ డిసెంబర్ నెలాఖరుకు ఇవ్వాలి

## మాజీ సర్పంచ్, తెలంగాణ రాష్ట్ర జేఏసీ సహాయ కార్యదర్శి రాజేందర్



ముధోల్, నవంబర్ 9, (ఉదయం ప్రతినిధి)సర్పంచుల పెండింగ్ బిల్లులు డిసెంబర్ 2024 లోపు అందజేయాలని బీసీ సంక్షేమ రవాణా శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను మినిస్టర్ క్యాంపు ఆఫీసులో కలిసి తెలంగాణ రాష్ట్ర ఈసర్పంచుల సంఘం జేఏసీ తరపున మాజీ సర్పంచ్, తెలంగాణ రాష్ట్ర జేఏసీ సహాయ కార్యదర్శి వెంకటాపూర్ రాజేందర్ వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన మంత్రి రాష్ట్ర సర్పంచ్ సంఘ ప్రతినిధులను చర్చలకు పిలిచి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో అభివృద్ధి పనులకు ఆటంకాలు లేకుండా డబ్బులను సమకూర్చి విధులు నిర్వహించామన్నారు. వ్యక్తిగత జీవితంలో ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, సర్పంచ్ పదవి కాలం గడిచి ఎనిమిది నెలల అయిన సర్పంచులు చెల్లించాల్సిన బిల్లులపై ఎటువంటి స్పష్టత లేదన్నారు. పెండింగ్ బిల్లులు చెల్లించనట్లైతే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తముగా ఉన్న 12769 గ్రామాల సర్పంచులు, వారి కుటుంబ సభ్యులతో కలిసి ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల జేఏసీ అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాంతక వ్యాధుల నివారణకు గర్భవతులకు, చిన్నారులకు టీకాలు తప్పనిసరిగా వేయించాలి

## జిల్లా టీకాల అధికారి డాక్టర్ కే.రవికుమార్ నాయక్.



నాగర్ కర్నూల్ నవంబర్ 09(ఉదయం ప్రతినిధి) జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,ఆరోగ్య ఉప కేంద్రాల ద్వారా ప్రతి బుధవారం శనివారం గర్భవతులకు, నవజాత శిశువులకు, చిన్నారులకు ప్రభుత్వం ద్వారా అందిస్తున్న సార్వత్రిక టీకాల పంపిణీ కార్యక్రమాన్ని అర్హులైన అందరూ తప్పనిసరిగా వినియోగించుకోవాలని జిల్లా టీకాల అధికారి డాక్టర్ కే రవికుమార్ నాయక్ సూచించారు శనివారం నాడు జిల్లా లోని బిజినపల్లి మండల పరిధిలోని మంగనూర్, గంగారం ఆరోగ్య ఉప కేంద్రాలను ఒక ఆకస్మిక తనఖీచేశారు. పుట్టిన ప్రతి శిశువుకు 100 శాతం వ్యాధినిరోదక టీకాలు తప్పనిసరిగా వేయాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లట్టుపల్లిలో నిర్వహిస్తున్న కేంద్ర ప్రభుత్వం గర్భిణీలకు అమలుపరుస్తున్న ప్రధానమంత్రి స్వస్త్ మాతృత్వ అభియాన్ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా పరిశీలించి గర్భవతులకు ఆరోగ్య సూచనలు,పలువురికి,పరీక్షలు చేశారు. ప్రతి గర్భిణి తప్పనిసరిగా ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవం కావాలని సూచించారు. గర్భస్థ సమయంలో మరియు ప్రసవ అనంతరం కూడా పౌష్టికాహారం తీసుకోవడం తప్పనిసరి అన్నారు. ఆశా కార్యకర్తలు గర్భవతులను ఆరోగ్యపరీక్షలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రభుత్వాసుపత్రికి మాత్రమే తీసుకువెళ్లాలని సూచించారు. ప్రసవం అనంతరం బాలింత సందర్శనలు సూచించిన తేదీలలో సందర్శించాలన్నారు.

ఆమె ఆరోగ్యాన్ని గృహ సందర్శనలో విషయ సేకరణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ బి ఆలోచన,మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ డాక్టర్ తేజస్విని, ఆరోగ్య విస్తీర్ణ అధికారి బాదం రాజేశ్వర్,ఆరోగ్య కార్యకర్తలు టీ. యాదగిరి,జి. నగేష్, చంద్ర శేఖర్, విజయలక్ష్మి, జగియా బేగం,శశికళ,సుమిత్ర ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరగాళ్ల ఉచులో పడకుండా జాగ్రత్త పాటించాలి

## లింగాల ఎస్ ఐ, ఏ నాగరాజు యాదవ్



లింగాల,నవంబర్09(ఉదయం ప్రతినిధి): . ట్రై మీ ఫోన్‌ను ఎలా డిస్‌కనెక్ట్ చేయబోతోంది అనే దాని గురించి మీకు కాల్ చేస్తే, ప్రతిస్పందించవద్దు. ఇది ఒక స్కామ్. మీరు ఫీడెక్స్ ద్వారా ప్యాకేజీ గురించి పిలిచి, 1 లేదా మరేదైనా నొక్కమని అడిగితే, ప్రతిస్పందించవద్దు. ఇది ఒక స్కామ్.. ఒక పోలీసు అధికారి మీకు ఫోన్ చేసి మీ ఆధార్ గురించి మాట్లాడితే, స్పందించకండి. ఇది ఒక స్కామ్. మీరు 'డిజిటల్ అరెస్ట్'లో ఉన్నారని వారు మీకు చెబితే, స్పందించవద్దు. ఇది ఒక స్కామ్. మీ కోసం ఉద్దేశించిన లేదా మీరు పంపిన ప్యాకేజీలో డ్రగ్స్ కనుగొనబడిందని వారు మీకు చెబితే, ప్రతిస్పందించవద్దు. ఇది ఒక స్కామ్.. మీరు ఎవరితోనూ చెప్పలేరని వారు చెబితే, వారి మాట వినవద్దు. 1930లో సైబర్ క్రైమ్ పోలీసులకు సమాచారం ఇవ్వండి.. వారు వాట్సప్ లేదా ఎస్ ఎం ఎస్ ఉపయోగించి మిమ్మల్ని సంప్రదిస్తే, ప్రతిస్పందించవద్దు. ఇది ఒక స్కామ్. ఎవరైనా మీకు కాల్ చేసి, వారు పొరపాటున మీ యు పి ఐ , ఐ డి కి డబ్బు పంపారని మరియు వారు తమ డబ్బును తిరిగి ఇవ్వాలని కోరితే, ప్రతిస్పందించవద్దు. ఇది ఒక స్కామ్.. ఎవరైనా మీ కారు లేదా మీ వాషింగ్ మెషీన్ లేదా మీ సోఫా కొనుగోలు చేయాలనుకుంటున్నారని చెబితే మరియు వారు సైన్యం లేదా సి అర్ పి ఎఫ్ నుండి వచ్చారని మరియు వారి ఐ డీ కార్డును మీకు చూపిస్తే, ప్రతిస్పందించవద్దు. ఇది ఒక స్కామ్.. ఎవరైనా శ్వేగి లేదా జమోటో నుండి కాల్ చేస్తున్నారని మరియు మీరు 1 లేదా మరేదైనా నొక్కడం ద్వారా మీ చిరునామాను నిర్ధారించాలని చెబితే, ప్రతిస్పందించవద్దు. ఇది ఒక స్కామ్.

. ఆర్డర్ లేదా రైడ్ లేదా మరేదైనా రద్దు చేయడానికి ఓ టి పీ ని షేర్ చేయమని వారు మిమ్మల్ని అడిగితే, ప్రతిస్పందించవద్దు. ఇది ఒక స్కామ్. ఎట్టి పరిస్థితుల్లోనూ, మీ ఓ టీ పీ ని ఎవరితోనూ ఫోన్‌లో పంచుకోవద్దు.. వీడియో మోడ్‌లో ఎటువంటి కాల్‌లకు సమాధానం ఇవ్వవద్దు.. గందరగోళంగా ఉంటే మీ ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి ఆ నంబర్‌ని బ్లాక్ చేయండి.. నీలం రంగులో వ్రాసిన ఏ లింక్‌ను ఎప్పుడూ నొక్కకండి. మీకు అత్యున్నత పోలీసు, సి బి ఐ లేదా ఐ టీ డిపార్ట్‌మెంట్ నుండి నోటీసు వచ్చినప్పటికీ, ఆఫ్‌లైన్‌లో ధృవీకరించండి.. అటువంటి లేఖలు అధీకృత ప్రభుత్వ పోర్టల్‌ల నుండి వచ్చాయో లేదో ఎల్లప్పుడూ తనిఖీ చేయండి. డిజిటల్ పరిశుభ్రత విషయంలో, మీ చిరునామా, స్థానం, ఫోన్, ఆధార్, పన్ డేట్ ఆఫ్ బర్త్, లేదా ఏదైనా వ్యక్తిగత వివరాలను ఫోన్ లేదా సందేశాల ద్వారా ఎవరితోనూ పంచుకోవద్దు. కాల్‌లో మీ పేరును గుర్తించడానికి కూడా నిరాకరించండి. వారు మీకు కాల్ చేసినందున, వారు మీ పేరు, నంబర్ మరియు మీరు 'ధృవీకరించాలని' కోరుకునే ఏవైనా వివరాలను తెలుసుకోవాలని వారికి చెప్పండి. వారు మీ వివరాలను కలిగి ఉన్నప్పటికీ, నిర్ధారించవద్దు లేదా తిరస్కరించవద్దు లేదా ఏదైనా సంభాషణలో చిక్కుకోవద్దు. కేవలం డిస్‌కనెక్ట్ చేసి బ్లాక్ చేయండి. ఈ సందర్భాలలో మరియు ఇలాంటి వాటిలో ప్రతి ఒక్కటి, మిమ్మల్ని మీరు రక్షించుకునే విధానం చాలా సులభం: కాల్ కట్ చేయండి, నంబర్‌ను నోట్ చేసి బ్లాక్ చేయండి. కాల్ సమయంలో ఎటువంటి నంబర్లను నొక్కవద్దుబీ వారి మాట వినవద్దు. కాల్ కట్ చేసి, నంబర్‌ను బ్లాక్ చేయండి. గుర్తుంచుకోండి, వారు మీపై ఒత్తిడి తెచ్చినా, మిమ్మల్ని భయపెట్టినా లేదా వెంటనే చర్య తీసుకోమని లేదా ప్రతిస్పందించమని బలవంతం చేస్తే, అది స్కామ్. సైబర్ మోసగాళ్లు మిమ్మల్ని ట్రాప్ చేయడానికి %c% ఫ్లీస్ చేయడానికి విభిన్నమైన కార్యనిర్వహణతో బయటకు వస్తున్నారు. ఏదైనా బ్యాంకు సంబంధిత లావాదేవీల కోసం మీ స్మార్ట్‌ఫోన్‌ను ఉపయోగించకూడదనేది ఆచరణాత్మక పరిష్కారాలలో ఒకటిబీ బదులుగా, పాత కీప్యాడ్ రకాన్ని ఉపయోగించండి. పైన పేర్కొన్నవన్నీ ఉన్నప్పటికీ, మీరు చిక్కుకుపోయినట్లయితే, ఎటువంటి సంకోచం లేకుండా 1930/ నివేదించండి,

# ఒక్కరికి 350 పైగా కుటుంబాల కేటాయింపు.

## అధిక భారాన్ని తగ్గించాలని అధికారులకు వినతి.



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 9, (ఉదయం జిల్లా ప్రతినిధి)కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండల కేంద్రంలో హాస్పిటల్ ఏరియా వీకర్ సెక్షన్ కాలనీలో సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా మహిళా ఉపాధ్యాయురాలికి 350 పైచిలుకు కుటుంబాల సర్వే చేయాల్సిందిగా అధికారులు కేటాయించడం జరిగింది దీంతో సదరు ఉపాధ్యాయులు మరియు సర్వే అధికారులు అందరూ ఐక్యమై ఆ ఉపాధ్యాయురాలికి కేటాయించిన 350 కి పైచిలుకు ఉన్న కుటుంబాల సర్వే చేయడానికి అదనంగా ఇద్దరు(2) అధికారులను కేటాయించి మొత్తం ముగ్గురు(3) అధికారులతో ఈ ప్రాంతాన్ని సర్వే చేయించాల్సిందిగా ఉపాధ్యాయులు, సర్వే అధికారులు ఐక్యమై సదరు సర్వే అధికారికి ఎక్కువ పని భారం కలగకుండా అందరితో సమానంగా కుటుంబాల సర్వే చేయించాల్సిందిగా ఎంఈఓ మధుకర్ మరియు ఎంపీడీవో సుధాకర్ లను కలిసి వినతి పత్రాన్ని అందించడం జరిగింది.

# ప్రత్యేక ఓటర్ నమోదును పరిశీలించిన తాసిల్దార్.



బెజ్జూర్ ,నవంబర్09(ఉదయం ప్రతినిధి): బెజ్జూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఓటర్ నమోదు కార్యక్రమాన్ని శనివారం తాసిల్దార్ భుమేశ్వర్ పరిశీలించారు. 18 సంవత్సరాలు పూర్తయిన యువతి యువకులు ప్రతి ఒక్కరు ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ఓటరు నమోదు చేసుకోవాలని సూచించారు. అందుకోసం రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నేడు, రేపు ఈ నెల 9 ,10 తేదీల్లో సంబంధిత గ్రామాల్లోని పోలింగ్ బూత్లలో బి ఎల్ ఓ లు ఓటర్ నమోదు చేసుకోవడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని ఓటర్ నమోదులేని జనవరి 1,2025 నాటికి 18 సంవత్సరాలు పైబడిన వారందరూ ఓటర్ నమోదు చేసుకొని రానున్న ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరు ఓటర్ నమోదు చేసుకునేలా చూడాలని, బిఎల్ఓ లకు సూచించారు. ఈ సందర్భంగా ఆర్ఐ సంతోష్ ,సీనియర్ అసిస్టెంట్ అచ్యుత్ రావు ,అంగన్వాడి టీచర్ శారద ,బి ఎల్ ఓ సురేష్ తదితరులు ఉన్నారు.

# పోలీస్ కానిస్టేబుల్ పైన ఎస్సీ ఎస్టీ చట్టం కింద కేసు నమోదు చేయాలి

## తాజా మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్





అందోల్ , ,నవంబర్09(ఉదయం ప్రతినిధి): పోలీస్ కానిస్టేబుల్ సాయిలు అవమానించారని తట్టుకోలేక ఆత్మహత్య కు పాల్పడిన మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన తలారి శ్రీనివాస్ కుటుంబాన్ని శుక్రవారం అందోల్ తాజా మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ పరామర్శించారు.

ఫిర్యాదు చేయడానికి వచ్చిన వ్యక్తి పై దాడిచేసి జులుంచేయడం సహించరాని నేరం అని ఆయన అన్నారు. పోలీస్ ల తీరుపై నిరసన తెలపడానికి ప్రయత్నిస్తే స్థానిక సీ ఐ రేణుక తమని బెదిరించి శ్రీనివాన్ శవాన్ని బలవంతంగా గ్రామానికి తరలించారని కుటుంబ సభ్యులు అందోల్ తాజా మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ దృష్టికి తెచ్చారు. ఈ సంఘటనకు బాధ్యుడైన వ్యక్తిపై ఎస్సీ ఎస్టీ చట్టం నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే బాధితుడి కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# గోపినాథ్ జన్మదిన వేడుకలు

## శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మందుల సామేలు



శాలిగౌరారం నవంబర్ 9(ఉదయం ప్రతినిధి ):తుంగతుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు వేముల గోపినాథ్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే మందుల సామేలు సమక్షంలో శనివారం కేకు కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామేలు యూత్ కాంగ్రెస్ నాయకులు గోపినాథ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు సేవ చేస్తూ భవిష్యత్తులో మంచి స్థాయిలో ఉండేందుకు తమ వంతు పాత్రను పోషిస్తూ ముందుకు వెళ్లాలని , గోపినాథ్ కు ఆ భగవంతుడు ఆయురారోగ్యాలను ఉంచాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కందాల సమరం రెడ్డి, పిఏ సి ఎస్ చైర్మన్ తాళ్లూరి మురళి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గూని వెంకటయ్య, చింత ధనంజయ ,వడ్లకొండ పరమేష్ ,బిక్షం రెడ్డి, యుగంధర్ రెడ్డి ,భూపతి వెంకన్న, బోడ అరుణ్ పాకాల సతీష్,దేవరకొండ జయరాజు, తోటకూరి పరుశరాములు, పల్స సైదులు, నూక కిషోర్ ,దేవరకొండ శంకర్ ,తదితరులు పాల్గొన్నారు.

# కాన్సర్ వ్యాధిని జయించిన బాలుడు

## పరామర్శించిన భోస్లే నారాయణ రావు పటేల్



ముధోల్, నవంబర్ 9,(ఉదయం ప్రతినిధి) అతిభయాంకరమైన బ్లడ్ క్యాన్సర్ వ్యాధిని ముధోల్ బాలుడు జయించాడు. ముధోల్ మండల కేంద్రంలోని ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రిలో పనిచేస్తున్న నర్సయ్య కుమారుడు బ్లడ్ క్యాన్సర్ వ్యాధి నుండి సురక్షితంగా బయటపడ్డారు. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ బ్లడ్ క్యాన్సర్ వ్యాధి చికిత్స కొరకు మాజీ శాశనసభ్యులు,

కాంగ్రెస్ ముధోల్ నియోజకవర్గ ఇంచార్జ్ భోస్లే నారాయణ రావు పటేల్ ఇరవై ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారని, వ్యాధి నయం కావడంతో మాజీ ఎమ్మెల్యే కు ధన్యవాదాలు తెలిపారన్నారు. నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# బుర్ర పెట్టి ఆలోచించు

ప్రతి సమాజము తన
లక్షణాల అనుసారమే
జీవనం పొందుతుంది
తగిన శాస్తి అనుభవిస్తుంది

ప్రతి ఒక్కరు మిగతా వారిని
గమనిస్తారు అనుసరిస్తారు
పక్క వాడు చేలో మేస్తే
గట్టు మీద ఎవడు మేస్తాడు?
చేలో బడే అందరు మేస్తారు

మంచి నకలు కష్టం
చెడు నకలు సులభము
నీవు నేర్పిన విద్యయే నీరజాక్షి!

నాకు సుఖం కావాలి
సోమరితనం, అక్రమ ఆదాయం
దురాలోచనలు, దుర్మార్గం ప్రియం
పని వద్దు పక్క వాడి శ్రమ కావాలి
పరాయి ధనం కావాలి అని తలంచితే
పక్కవాడు నీ ధనం కావాలి
శ్రమ కావాలి అంటాడు
నీకు అటువంటి ఇరుగుపొరుగే వస్తారు
నీకు అలాంటి సంతానమే పుడుతుంది
నీకు ఆ వరస చుట్టాలే దొరుకుతారు
ఆ విధం వైద్యులు, సాంకేతిక నిపుణులు
ఆ రకం విద్యావేత్తలు, న్యాయ వాదులు,
ఆ మచ్చు రక్షక భటులు, సైనికులు
ఆ తరహా నౌకర్లు, యజమానులు,
ఆ జాతి రైతులు, కళాకారులు
ఆ తీరు మత పెద్దలు, బోధకులు
సమాజం అంతటా అవతరిస్తారు
అన్ని రంగాల వారు, అన్ని రకాల వారు
వారు మునుగుతారు
నిన్ను నిండా ముంచుతారు
సమాజం నశిస్తుంది
నీ సంతానం, వారి సంతానం
వారి వారి సంతానం భావితరాలు
నీ దుష్ట చర్యల ఫలితాలు భరిస్తాయి
బుర్ర పెట్టి ఆలోచించు
అంతా నీకే అర్థమవుతుంది

సీతా రామ రాజు సనపల

# సర్వే ప్రక్రియను నిబద్ధతతో పూర్తి చేయాలి

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలి

### జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,







నాగర్ కర్నూల్ నవంబర్ 09(వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు , మల్లు భట్టి విక్రమార్క మధిర నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల కలెక్టర్లు రాష్ట్రస్థాయి అధికారులకు ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే నిర్వహణపై పలు సూచనలు సలహాలను ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క అందజేశారు.

శనివారం తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు, మల్లు బట్టి విక్రమార్క, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ఉన్నత స్థాయి అధికారులతో కలిసి శనివారం నుండి ప్రారంభమైన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే)పై, జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. నాగర్ కర్నూల్ జిల్లా వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, సంబంధిత జిల్లా అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పాల్గొన్నారు. హౌస్ లిస్టింగ్ ప్రక్రియ పూర్తిచేసుకుని నేటి నుంచి ఇంటింటి సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో కలెక్టర్లు ఎన్యూమరేటర్లు పకడ్బందీగా సర్వే నమోదు చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ . దేశంలోనే ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను విజయవంతంగా నిర్వహించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం పథకాలు రూపొందించడానికి అవసరమైన సమాచారం సేకరణ కొరకు సర్వే నిర్వహించడం జరుగుతుందని ప్రజలందరూ అందుకు సహకరించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. అధికారులు ప్రజాప్రతినిధులు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై విస్తృత అవగాహన ప్రజలకు కల్పించాలని తెలియజేశారు. శనివారం నుంచి ఇంటింటి సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రజలకు అనేక సందేహాలు వస్తుంటాయని వాటిని నివృత్తి చేస్తూ ముందుకు సాగాలని సూచించారు. ఎలాంటి సందేహాలున్నా ఎన్యూమరేటర్లు కలెక్టర్లు దృష్టికి తేవాలని పేర్కొన్నారు. సర్వేపై ప్రజలతో మమేకం అయితే సందేహాలు ఏమిటో తెలుస్తామని తక్షణమే నివృత్తి చేయడానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రజలు ఎలాంటి అపోహాలు పడకుండా ఎన్యూమరేటర్లు కు సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వే ప్రక్రియలో ప్రజల పట్ల ఎన్యూమరేటర్లు భాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు స్థానిక ప్రజా ప్రతినిధులు సర్వేలో భాగస్వాములు అయ్యేల ఆహ్వానించాలని తెలిపారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చాలా మంచి కార్యక్రమమని ప్రజల సమగ్ర సమాచారం సేకరణ వల్ల అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందించి వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేయడానికి దోహదపడతాయని తెలిపారు. హౌస్ లిస్టింగ్ సర్వే దిగ్విజయంగా నిర్వహించారని, అదే ఉత్సాహంతో సర్వే ఆసాంతం పూర్తి అయ్యే వరకు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. సర్వే ప్రక్రియలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందుకు తీసుకెళుతున్నారని భాగస్వామ్యం అయిన కలెక్టర్లను, ఎన్యూమరేటర్లు ను, ప్రణాళికా శాఖ అధికారులను డిప్యూటీ సీఎం అభినందించారు. ఎన్యూమరేటర్లకు సర్వే పై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని, హౌస్ లిస్ట్ కూడా విజయవంతంగా పూర్తి చేశారని అభినందించారు. ఇదే రీతిలో కుటుంబ సర్వేను విజయవంతంగా నిర్వహించాలని కోరారు. మనదేశంలో జరిగే అతిపెద్ద కార్యక్రమని, సిబ్బంది నిబద్ధత, అంకితభావంతో సర్వే విజయవంతం చేయాలని అన్నారు. యావత్తు దేశం మన రాష్ట్రం చేపడుతున్న సర్వేను గమనిస్తుందని నిబద్ధతతో పూర్తి చేసి ఆదర్శంగా నిలవాలని వివరించారు. ఈ దేశంలో ప్రగతిశీల భావాలను, కార్యక్రమాలను వ్యాప్తి చేయడానికి ఈ సర్వే ఉపయోగపడుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్లు, ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి, ఇతర ఉన్న అధికారుల దృష్టికి తీసుకురావాలని, వచ్చిన సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తెలిపారు. సర్వే సమాచారం గ్రామస్థాయిలోని చిట్ట చివరి ఇంటికి చేరే విధంగా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, గ్రామాలు, పట్టణాల ప్రధాన కూడళ్ళలో హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. కలెక్టర్లతో పాటు అన్ని స్థాయిలలోని అధికారులు సర్వే ప్రక్రియ ను పరిశీలిస్తూ సిబ్బందికి తగు, సలహాలు సూచనలు ఇవ్వాలని, ప్రధానంగా పట్టణాలపై దృష్టి పెట్టాలని కోరారు.

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ.. జిల్లాల కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి ఎన్యుమరేటర్లు సేకరించే డాటా ఖచ్చితత్వాన్ని కలిగి ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. 150 కుటుంబాలకు ఒక ఏన్యూమరేటర్ చొప్పున కేటాయించాలని, సూపర్వైజర్లను జిల్లా అధికారులను పర్యవేక్షకులుగా నియమించాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ

సర్వే కొరకు జారీ చేసిన బుక్ లెట్ లో మొత్తం 56 అంశాలున్నాయని ఎలాంటి అనుమానాలు, సందేహాలకు తావు లేకుండా ప్రజల నుండి ఖచ్చితమైన సమాచారం సేకరణతో నమోదులు చేయాలని సూచించారు. సర్వే ప్రక్రియను సూపర్ వైజర్లు, మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని తెలియజేశారు. ఎన్యూమరేటర్లకు గుర్తింపు కార్డులు జారీ చేయాలని, అదనంగా ఏన్యూమరేటర్లను ఏర్పాటు చేసుకోవాలని, సూపర్వైజర్లతో, జిల్లా అధికారులతో నిరంతరం పర్యవేక్షణ జరపాలని, డాటా ఎంట్రీ చేయడానికి అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎన్యుమారేటర్లకు కావలసిన సామాగ్రిని అందుబాటులో ఉంచాలని, వారికి తలెత్తే సందేహాలను ఎప్పటికప్పుడు తమ దృష్టికి తేవాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వే ప్రక్రియను నిబద్ధతతో నిష్పక్షపాతంగా ఎలాంటి పొరపాటులకు తావు లేకుండా నిర్వహించాలని అన్నారు. ప్రజలు సర్వే సిబ్బందికి సహకరించి సమగ్ర సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వే కు ఒక రోజు ముందు గ్రామాలు, పట్టణంలో విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. ప్రజల నుండి సేకరించిన సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచడం జరుగుతుందని, ఎలాంటి అపోహాలు లేకుండా ప్రజలు ఖచ్చిత సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వేపై ప్రజలు ఎలాంటి దుష్ప్రచారాలు నమ్మొద్దని పేర్కొన్నారు. ఏలాంటి సందేహాలు ఉన్న ఎంపిడిఓ, తహశీల్దార్ల దృష్టికి తేవాలని తెలిపారు. సర్వే విజయవంతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలియజేశారు. క్షేత్రస్థాయిలో ఉన్నతాధికారులు, జిల్లా అధికారులు పర్యటించి ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించాలని, సర్వే నిర్వహించే ఎన్యుమరేటర్లు ఎదుర్కునే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు జిల్లా యంత్రాంగం పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈవో గోపాల్ డీఈఓ గోవిందరాజులు, డి ఆర్ డి ఎ పి డి చిన్న ఓబులేసు,సిపిఓ లక్ష్మయ్య, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# అనంతగిరి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడికి ఘన సన్మానం...



అనంతగిరి (వుదయం నవంబర్ 09) కుమ్మరి కుల సంఘం ఆధ్వర్యంలో అనంతగిరి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుడిమెట్ల రామకృష్ణను శనివారం ఘనంగా సన్మానించారు. కోదాడ పట్టణంలోని పబ్లిక్ ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమంలో కుమ్మరి కుల సంఘానికి చెందిన పలువురు పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామకృష్ణ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ప్రజల పక్షాన నిలబడాలని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం కొనసాగించాలని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థాయికి ఎదగాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మామిడి రామారావు,చలిగంటి రామారావు,చలిగంటి వెంకట నరసయ్య,బాడిన రామారావు,సీనియర్ జర్నలిస్ట్ లు కొలచలం నరేష్,చలిగంటి దామోదర్,చలిగంటి నాగరాజు,చలగంటి రంగా,శివ,అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల12 నుండి డిసెంబర్ 7 వరకు ఉమ్మడి జిల్లాలో వ్యాల్యూ గోల్డ్ మొబైల్ సేవలు.

## సంస్థ సీఈవో భరద్వాజ్ పంప త్వార్.




నాగర్ కర్నూల్ నవంబర్ 09 (వుదయం ప్రతినిధి) ఈనెల 12 నుండి డిసెంబర్ 7వ తేదీ వరకు ఉమ్మడి పాలమూరు జిల్లాలోని జిల్లా కేంద్రాలలో బంగారాన్ని తాకట్టుపెట్టి విడిపించుకోలేని ఆర్థిక పరిస్థితులలో ఉన్న వారికి సేవలు అందించేందుకు వ్యాల్యూ గోల్డ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ 12 నుండి డిసెంబర్ 7 వరకు మొబైల్ వాహన సేవలను కొనసాగిస్తున్నట్లు సంస్థ సీఈవో భరద్వాజ్ శనివారం నాడుఒక ప్రకటనలో తెలిపారు. తాకట్టు పెట్టిన బంగారాన్ని ఇతర బ్యాంకుల నుండి విడిపించి నాణ్యతను పరిశీలించి కొనుగోలు చేయడం జరుగుతుందని మిగతా డబ్బును వెంటనే చెల్లిస్తామని తెలిపారు తమ వాహనంలో బంగారాన్ని కరిగించే పరికరంతో పాటు బంగార నాణ్యతను పరిశీలించే మిషన్ ఉంటుందని వివరించారు. ఎవరైనా బంగారాన్ని పరీక్షించుకునేందుకు ఉచితంగా సేవలను అందించడం జరుగుతుందని తాకట్టు పెట్టిన బంగారాన్ని విడిపించేందుకు కొనుగోలు చేసేందుకు తెలంగాణ రాష్ట్రంలో తమ సంస్థ మాత్రమే మొబైల్ వాహనాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. 2023 సెప్టెంబర్ లో సంస్థను ప్రారంభించి ప్రస్తుతం ఐదు శాఖల ద్వారా ప్రజలకు సేవలు అందించడం జరుగుతుందని ఇప్పటివరకు కరీంనగర్ వరంగల్ నిజామాబాద్ నల్గొండ ఉమ్మడి జిల్లాలలో సేవలు అందించడం జరిగిందని తెలిపారు. 12 నుండి 16 వరకు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని లహరి గార్డెన్లో 17 నుండి 20 వరకు వనపర్తి లోని దాచా లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ లో 21 నుండి 25 వరకు గద్వాల జోగులాంబ జిల్లాలో స్టార్ ఈవెంట్ హాలులో 30 నుండి 7వ తేదీ వరకు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని షాలిమార్ ఫంక్షన్ హాల్ లో వాహన సేవలను అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు

# సంక్షేమ పథకాలను పునర్ ప్రారంభించాలి గుండువెంకటనర్సు

## చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి




హైదరాబాద్,నవంబర్09(వుదయం ప్రతినిధి): మోత్కూర్ లో జరిగిన చేనేత కార్మిక సంఘ సమావేశంలో ఆయన పాల్గొని,గుండువెంకటనర్సు మాట్లాడుతూ... చేనేత కార్మికులు రోజువారి కూలిపనిలో పొదుపు చేసి, కార్మికుడు 1200/ రూ లు, అనుబంధ కార్మికులు 800/రూ లు, చొప్పున ప్రతి నెల ఆర్ డి 1 బ్యాంక్ ఖాతలో జమచేస్తే, ప్రభుత్వం ఆర్ డి 2 లో రెండింతలు 4000/ రూల చొప్పున జమచేసి, మూడు సంవత్సరాలకు తీసుకునే విధంగా గత ప్రభుత్వం త్రిఫ్ట్ పథకం ప్రవేశపెట్టిందని, అది కరోనా కష్టకాలంలో, చేనేత కార్మికులకు ఎంతగానో ఉపయోగ పడిందని తెలిపారు. తరువాత మళ్ళీ 2021 లో పునర్ ప్రారంభించిన త్రిఫ్ట్ పథకం ఈ ఆగస్టు నెలలో ముగిసినందున, తిరిగి ఈ త్రిఫ్ట్ పతకాన్ని మళ్ళీ పునర్ ప్రారంభించాలని కోరారు. నూలుపై 40/ శాతం సబ్సిడీ నేరుగా కార్మికుల ఖాతల్లో జమచెయ్యాలని, ప్రతి చేనేత కుటుంబానికి పెట్టుబడి సాయంగా 5 లక్షల రూపాయల సాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇండ్లు లేని నిరుపేద చేనేత కార్మికులకు హౌజ్ కం వర్క్ షెడ్ నిర్మించి ఇవ్వాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కూరపాటి రాములు, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పసునూరి యాదగిరి పసునూరి రమేష్, రేగోటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పశువుల్లో గర్భకోశ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



సంగెం ,నవంబర్09(వుదయం ప్రతినిధి): పశువుల్లో గర్భకోశ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి, ఎప్పటికప్పుడు పశు వైద్యులను సంప్రదించాలని పశు వైద్యాధికారులు డాక్టర్ వారిపెల్లి నరేష్, డాక్టర్ రాజేష్ రెడ్డి తెలిపారు. మండలంలోని ఆశలపల్లి గ్రామంలో పశు సంవర్ద శాఖ, ఆర్ సి ఎఫ్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పశువుల్లో ఎదకు రాని, తిరగ కట్టే పశువులకు 55 పెద్ద పశువులకు, గర్భకోశ వ్యాధుల పరీక్షలు నిర్వహించరు. 15 చిన్న దూడలకు నట్టల నివారణ మందులు వేయడం జరిగింది. పాడి రైతులు ఉచిత పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాడి రైతులకు పశు వైద్యాధికారులు పలు సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో రమేష్, శుక్రుమియా, వీరేశం, ఆర్ సి ఎఫ్ లిమిటెడ్ వారిలో సురేష్ కంబెల్, స్టేట్ ఇంచార్జ్ ఇంద్రజిత్, ఏరియా ఖమ్మం ఏరియా ఇన్చార్జి పురుషోత్తం రతియ, వరంగల్ ఇన్చార్జి అభుటట్ గాడి, మెడికల్ రిసెప్షన్ డికొండ శ్రీధర్, యం. శ్రీకాంత్, పాడి రైతులు, తదితరులు పాల్గొన్నారు

# పట్టు పురుగుల పెంపకంతో అధిక లాభాలు



జన్నారం,నవంబర్ 9(వుదయం విలేఖరి) పట్టుపురుగుల పరిశ్రమతో అధిక లాభాలు పొందవచ్చని పట్టు పరిశ్రమ శాఖ అధికారి డాక్టర్ గుండి రాఘవేందర్ తెలిపారు. శనివారం రోజున మండలంలోని దేవునిగూడ,లోతొర్రె తండ గ్రామపంచాయతీలో రైతులకు పట్టు పెరుగులపై ప్రాంతీయ పట్టు పరిశోధన కేంద్రం,కేంద్రీయ పట్టు మండలి,ములుగు తెలంగాణ రాష్ట్ర పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రాఘవేందర్ మాట్లాడుతు చిన్న సన్న కారు రైతులకి పట్టు పెంపకంతో వారు ఆర్థికంగా ఎదగావచ్చానీ, కష్టపడితే లాభంలో దీనికి వేరె ఏ పంటలు సాటి రాదని, శాఖ అధికారులు ఎప్పుడు అందుబాటు లో ఉండి సహకారం అందిస్తారని తెలిపారు. ప్రభుత్వ ఇచే సబ్సీడీలు ఉపయోగించుకొని జన్నారం మండలం ఒక సెరికల్చర్ క్లస్టర్ లాగ తాయారు కావలని కోరరు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,గిరిజన రైతులు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలి

## ఏమ్యూనరేటర్లకు జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి ఆదేశం



కొండపాక ,నవంబర్09(వుదయం ప్రతినిధి): సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభమైన నేపథ్యంలో శనివారం జిల్లా కలెక్టర్ ఎం మనూ చౌదరి సిద్దిపేట మున్సిపాలిటీ లోని 33 వ వార్డు, కొండపాక మండల పరిధిలోని దుద్దెడ గ్రామం తో పాటు ములుగు మండల కేంద్రంలో పర్యటించి సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే ను పర్యవేక్షించారు. మొదటి రోజు కావడంతో వివరాల సేకరణలో ఏమైనా ఇబ్బందులు కలుగుతున్నాయా అని ఎన్యూమరేటార్లను అడిగితెలుసుకున్నారు. ఇబ్బందులు ఉంటే సూపర్వైజర్లకు గాని, ప్రత్యేక అధికారుల దృష్టికి గాని తీసుకురావాలని సూచించారు. సర్వేలో భాగంగా ఈనెల 6 నుంచి 8వ తేదీ వరకు ఇంటింటికి స్టిక్కరింగ్ వేయడం పూర్తి చేశామని ఈరోజు నుండి ప్రభుత్వం నిర్దేశించిన ఫారం లో సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ, కుల వివరాలను ప్రతి కుటుంబం నుంచి సేకరించి నమోదు చేయడం జరుగుతుందన్నారు. మొదటి రోజు కాబట్టి ఎన్యుమరేటర్లు ఎలాంటి పొరపాట్లు చేయకుండా జాగ్రత్తగా వివరాలను పొందుపరచాలని సూచించారు. దాదాపు 57కు పైగా అంశాలలో వివరాలను నమోదు చేయవలసి ఉన్నందున ఎమ్యూనరేటర్ కు ఒక సహాయకులను నియమించుకుంటే బాగుంటదని సూచించారు. ప్రతి ఒక్క బ్లాకు కు ఒక ప్రత్యేక ఎన్యుమరేటర్ ఉండేలా జాగ్రత్తగా తీసుకోవాలన్నారు. అన్ని స్థాయిల స్పెషల్ ఆఫీసర్లు క్షేత్రస్థాయిలో తిరుగుతూ సర్వేలో ఏమైనా ప్రాబ్లం ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సర్వే వలన ప్రభుత్వ పథకాలను మరింత సమర్థవంతంగా రూపొందించడానికి అవకాశం మెరుగవుద్ది కాబట్టి ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డు, రేషన్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం తదితర వివరాలను తమ వద్ద ఉంచుకొని సర్వే కోసం వచ్చే ఎన్యూమరేటర్లకు అందించి వివరాలను నమోదు చేయించుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు తెలియజేసాడు.

ఈ కార్యక్రమం లో కలెక్టర్ వెంట సిద్దిపేట ఆర్డీవో సదానందం, సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్, కొండపాక తాహసీల్దార్ దిలీప్ కుమార్, గజ్వేల్ ఆర్డీఓ చంద్రకళ, ములుగు తహసిల్దార్ ప్రవీణ్, ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డితదితరులు ఉన్నారు.

# మేయర్ ను కలిసిన ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు...



కుత్బుల్లాపూర్, నవంబర్ 9,(వుదయం ప్రతినిధి ), నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డిని నిజాంపేట్, బాచుపల్లి, ప్రగతినగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు. మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంబధిత ఆయా పాఠశాలలకు మౌలిక సదుపాయాలు, వసతులు కల్పించగలరలని కోరారు. మేయర్ సానుకూలంగా స్పందిస్తూ తగిన పరిష్కారాలకు కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ ఎం వీ వీ.రామకృష్ణ, నిజాంపేట్ జెడ్ పి హెచ్ ఎస్ హెడ్ మాస్టర్ పీ.రఘునాథ్, ప్రగతినగర్ జెడ్ పి హెచ్ ఎస్ హెడ్ మాస్టర్, ఎన్.చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

# 20 న కాంగ్రెస్ సేవాదళ్ దశాబ్ది ఉత్సవాలు

## సేవాదళ్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు నకిరేకంటి మోహన్ గౌడ్



హనమకొండ, నవంబర్ 09(వుదయం జిల్లా ప్రతినిధి) : హైదరాబాద్ గాంధీ భవన్ లో ఈనెల 20న తెలంగాణ కాంగ్రెస్ సేవాదళ్ దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని కాంగ్రెస్ సేవాదళ్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు నకిరేకంటి మోహన్ గౌడ్ పిలుపునిచ్చారు. శనివారం హనుమకొండలోని వరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో సేవాదళ్ నాయకులతో సమావేశం జరిగింది. మెహన్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి సేవాదళకార్యకర్తల కృషి మరువలేనిదని కొనియాడారు. ఉత్సవాలు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు మిద్దెల జితేందర్ అధ్యక్షతన జరుగుతాయని చెప్పరు. వరంగల్ జిల్లా నుండి సేవాదళ్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర జనరల్ సెక్రెటరీ సుంకరి శ్రీనివాస్ రెడ్డి,హనుమకొండ జిల్లా అధ్యక్షుడు చర్లకొండ సదానందం, సెక్రెటరీ ఆదినారాయణ, నాయకులు కరుణ కంటి అరుణ,పల్లపు యాదగిరి, గుల్లపెల్లి సురేందర్ గౌడ్, దొమ్మటి రాజేష్ గౌడ్, సయ్యద్, సోమయ్య, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# చర్లపల్లి లో పిడిఎస్ బియ్యం పట్టివేత

నడికూడ, నవంబరు 9 (వుదయం ప్రతినిధి) : నడికూడ మండలంలోని చర్లపల్లి గ్రామం నుంచి అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని పరకాల ఎస్ఐ శివకృష్ణ శుక్రవారం పట్టుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. చర్లపల్లి గ్రామానికి చెందిన తూర్పాటి ఐలయ్య రేషన్ బియ్యాన్ని తరలిస్తుండగా పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులు చౌటుపర్తి రోడ్డులోని చర్లపల్లి శివారులో పట్టుకున్నట్లు తెలిపారు. మొత్తం 85 క్వింటాళ్ల దొరికాయని, వీటి విలువ సుమారు రూ. 2.21 లక్షలు ఉంటుందని తెలిపారు. కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు

### భావన ఋషి దేవాలయ ప్రతిష్ట మహోత్సవమునకు కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ని ఆహ్వానించిన దేవాలయ కమిటీ



మేళ్లచెరువు/ హుజూర్నగర్ నవంబర్ 9 (వుదయం ప్రతినిధి): సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండల కేంద్రంలో వేంచేసి ఉన్న శ్రీ ఇష్టకామేశ్వరి సమేత శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి దేవస్థాన ప్రాంగణమునందు ఈనెల 18వ తారీకున నూతనంగా నిర్మిస్తున్న మార్కండేయ సహిత బద్రావతి భావనారుషి దేవాలయ ప్రతిష్ట మహోత్సవమునకు కోదాడ ఎమ్మెల్యే మరియు ఎస్టిమేట్ కమిటీ చైర్మన్ నలమాద పద్మావతి గారిని సాదరంగా ఆహ్వానించడం జరిగింది. ఇందుకు ఆమె సానుకూలంగా స్పందిస్తూ పద్మశాలీయులకు ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా మా నుంచి ఉంటాయని పేర్కొన్నారు. గ్రామ పెద్దలు, ప్రజల సహాయ సహకారాలతో ప్రతిష్ట మహోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శాగంరెడ్డి గోవిందరెడ్డి,దేవాలయ కమిటీ అధ్యక్షులు సామిలేటి.రంగారావు, మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు మిట్టకోలు.సాయికుమార్, గ్రామ పద్మశాలి సంఘం అధ్యక్షులు అవ్వారు. రాజు, మామిడి కొండలు, ఎలగందులమధు తదితరులు పాల్గొన్నారు.

### నారాయణపూర్ గ్రామపంచాయతీలో సామాజిక కుటుంబ సర్వే



పెద్దపల్లి జిల్లా: నవంబర్, 9 (వుదయం) ప్రతినిధిబీసామాజిక కుటుంబ సర్వేలో భాగంగా నారాయణపూర్ గ్రామపంచాయతీలో సర్వే నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో సర్వే సూపర్వైజర్గా డాక్టర్ కుమారస్వామి నాయకత్వం వహించారు. గ్రామస్థుల జీవన విధానం, ఆరోగ్య స్థితి, కుటుంబ పరిస్థితులు, ఆర్థిక స్థితిగతులు వంటి విషయాలను విశ్లేషించేందుకు ఈ సర్వే చేపట్టారు.సర్వేలో ఎన్యుమరేటర్లుగా పంచాయతీ కార్యదర్శి జీ.మంగతో పాటు సులోచన, విజయ, లక్ష్మి, మమత, జైపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి కుటుంబాల సమాచారాన్ని సేకరించారు. సర్వే ద్వారా సేకరించిన డేటాను ప్రభుత్వ విధానాల రూపకల్పనలో వాడతారు.

### తప్పులు లేకుండా ఇంటింటి సర్వే నిర్వహించాలి.. తహశీల్దార్ ఇమ్రాన్ ఖాన్ పఠాన్



బెల్లంపల్లి, నవంబర్09 (వుదయం ప్రతినిధి) సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా ఎన్యూమరేటర్లు వివరాలు నమోదు చేయాలని తహశీల్దార్ ఇమ్రాన్ ఖాన్ పఠాన్ అధికారులకు సూచించారు. శనివారం తాండూర్ మండలం అచ్చులపూర్ గ్రామంలో సమగ్ర ఇంటి సర్వేను ఎంపిడిఓ శ్రీనివాస్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా ఇళ్లను సందర్శించి కుటుంబ సర్వే నిర్వహణ కోసం అతికించిన స్టిక్కర్లను చూసి, వాటి పై నమోదు చేసిన ఇంటి నెంబరు, ఎన్యూమరేషన్ బ్లాక్, క్రమ సంఖ్య తదితర వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు.అనంతరం తహశీల్దార్ మాట్లాడారు సర్వేలో ఏ ఒక్క కుటుంబాన్ని కూడా విడిచి పెట్టవద్దని, అన్ని కుటుంబాలను సమగ్రంగా వివరాలు సేకరణ చేయాలని ఎన్యూమరేటర్లను ఆదేశించారు. సర్వే నిమిత్తం అధికారులు సందర్శించినప్పుడు తమ పూర్తి సమాచారాన్ని అందించి అధికారులకు సహకరించాలని ప్రజలను కోరారు. ఇంటి యజమాని ఇచ్చిన వివరాలను మాత్రమే ప్రొఫార్మాలో పొందుపరచాలని తహశీల్దార్ సూచించారు. ఎలాంటి తప్పులు లేకుండా ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకొని ఇచ్చిన ఫారాల్లో సమాచారాన్ని క్రోడీకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహశీల్దార్ ప్రసాద్, ఏఎస్ఓ శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గట్టు మురళీధర్ రావు, పంచాయతీ కార్యదర్శి కల్పన పాల్గొన్నారు.

### సమగ్ర కుటుంబ సర్వేలో ప్రజలు ఎలాంటి అపోహల కు గురికావద్దు నాగర్ కర్నూల్ జిల్లా ప్రత్యేక అధికారి రవి ఐఏఎస్



వెల్దండ నవంబర్ 9 (వుద యం ప్రతినిధి) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర కుటుంబ సర్వేలో ప్రజలు ఎలాంటి అపోహల గురి కావద్దని సర్వేకు కాల పరిమితి లేదని ప్రజలకు తమ ఇంటికి వచ్చే అధికారులకు సహకరించి కుటుంబ సభ్యుల పూర్తి వివరాలను అందజేయాలని పేర్కొన్నారు శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ గృహంలో ప్రారంభమైన కుటుంబ సర్వేలో పాల్గొని పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక, విద్య, రాజకీయ,, కుల గణనను ఎన్యుమా రేటర్ లు సేకరిస్తారని 8 పేజీలతో కూడిన పత్రాలలో సుమారు 75 ప్రశ్నలతో కూడిన సమాచారాన్ని సేకరించనున్నట్లు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్,, తాసిల్దార్ కార్తీక్ కుమార్, ఎంపీడీవో, సత్యపాల్ రెడ్డి, ఎంపీ ఓ లక్ష్మణ్, ఆర్ ఐ శంకర్, ఏ ఈ తిరుపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు

# అరుదైన అతిథి



కోనసీమ జిల్లా ,నవంబర్09(వుదయం ప్రతినిధి): బోడపాటి వరప్రసాద్ రాష్ట్ర కార్మిక శాఖ మాత్యులు వాసంశెట్టి సుభాష్ కు అరుదైన గౌరవం లభించింది. తాను చదువుకున్న కళాశాలకే రాష్ట్ర మంత్రిగా, ముఖ్యఅతిథిగా హాజరైన సంఘటన ఈరోజు అమలాపురంలో చోటుచేసుకుందిలి. లితమ కళాశాలలో చదువుకుని, మంత్రి హొదాలో కళాశాలలో జరిగే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రావడం అటు కళాశాల యాజమాన్యం ఇటు విద్యార్థి లోకంలో ఆనందానికి అవధులు లేకుండా పోయిందిలి లివివరాల్లోకెళ్తే శనివారం అమలాపురం ఎస్ కె బీ ఆర్ కళాశాలలో "చదువుల కోసం పని" ఆవిష్కరణ సభ జరిగిందిలి.లిఈ కార్యక్రమానికి ముఖ్య అధితులుగా రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సుభాష్ హాజరయ్యారులి లిఅలాగే అమలాపురం ఎంపీ హరీశ్ మాధుర్ ఎమ్మెల్సీలు సూర్యనారాయణ రావు, ఇజ్రాయెల్ కూడా హాజరయ్యారులి. లిమంత్రి సుభాష్ కళాశాల ప్రాంగణంలో ప్రవేశించగానే మాకళాశాల పూర్వపు విద్యార్థి అంటూ విద్యార్థులు కేరింతలు కొడుతూ మంత్రి సుభాష్ కు స్వాగతం చెబుతూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారులి. స్వాగత ద్వారాలు, ఫ్లెక్సీలు ఏర్పాటుచేసి కాలేజీ యాజమాన్యం తమ ఆనందాన్ని, అభిమానాన్ని చాటుకున్నారు.లి అనంతరం మంత్రి సుభాష్ కళాశాలలో ఏర్పాటుచేసిన "చదువుల కోసం పని" శిలాఫలకాన్ని ఆవిష్కరించారులి. లితదనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ తాను చదువుకున్న కళాశాల కి మంత్రి హొదాలో రావటం, విద్యార్థులతో మమేకం అవ్వటం జీవితంలో మరవురాని అనుభూతిని మిగిల్చిందన్నారులి. లిఈ సంతోషం పది కాలాలు పదిల పరచుకుంటానన్నారు. విద్యార్థి దశ ప్రతి ఒక్కరి జీవితంలో మధురమైన క్షణాలని మంత్రి తన విద్యార్థి దశను జ్ఞాపకం చేసుకున్నారులి విద్యార్థులుఅందరూ చక్కగా చదువుకుని ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్న రంగాల్లో ప్రావీణ్యం సంపాదించి ఉన్నత ఉద్యోగ అవకాశాలు పొందాలని సూచించారు. లితల్లిదండ్రులు తమ పిల్లల పై పెట్టుకున్న ఆశలను అడియాసలు చేయకుండా సమయాన్ని సద్వినియోగం చేసుకొని జీవిత కలలను సాకారం చేసుకోవాలని పిలుపునిచ్చారు. విద్యకు సంబంధించి ఏ కార్యక్రమం చేపట్టిన తన పూర్తి సహకారం అందిస్తానని మంత్రి సుభాష్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అమలాపురం ఎంపీ హరీష్ మాధుర్, ఎమ్మెల్సీలు కుడుపూడి సూర్యనారాయణ రావు, ఇజ్రాయెల్, మాట్లాడుతూ ఒక ప్రణాళిక ద్వారా చదువుకొని అనుకున్న లక్ష్యాలను సాధించాలని కోరారు. జన్మనిచ్చిన తల్లిదండ్రులు, విద్యాబుద్ధులు చెప్పిన గురువులను ఎన్నడు మరచిపోకూడదని హితవు పలికారు. కళాశాల కరస్పాండెంట్ ఎన్ సుబ్బరాజు,ప్రిన్సిపల్ ఎన్. శ్రీనివాస్ రావు, బంగార్రాజు, దత్తు, కామేశ్వరరావు సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## అక్రమంగా మద్యం తరలిస్తున్న ముగ్గురి అరెస్ట్.



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 9, ( వుదయం జిల్లా ప్రతినిధి ) కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ డి.వి శ్రీనివాస రావు , జిల్లా అదనపు ఎస్పి ప్రభాకర్ రావు ఆదేశాల మేరకు అక్రమంగా తరలిస్తున్న దేశదారును కౌటాల పోలీసులు పట్టుకున్నారు. మహారాష్ట్రలో గడిచిరోలి జిల్లాలో మద్యపాన నిషేధం కలదు అలాగే చంద్రపూర్ జిల్లాలో మద్యపానం నిషేధం లేదు. అందువలన మహారాష్ట్రలో ఎలక్షన్ కోడ్ నడుస్తున్నందున, మన రాష్ట్రానికి చెందిన చింతలమాలపల్లి మండలం గూడెం గ్రామనివాసి పర్వతాల ప్రవీణ్, తుమ్మిడిహెట్టి గ్రామానికి చెందిన ఒడిల ప్రకాష్ గూడెం గ్రామం కు చెందిన ఆటో డ్రైవర్ అగాడి కొండయ్య అను వ్యక్తులు చంద్రపూర్ జిల్లా, బంగారీ తర్విడి కి వెళ్లి అక్కడ దేశిదారు మద్యం కొనుగోలు చేసుకుని రోడ్డు మార్గానా వస్తే పోలీసు చెక్ పోస్ట్ లు ఉన్నాయని అట్టి మద్యంను పడవ సహాయంతో నది మార్గాన తుమ్మిడి హెట్టి గ్రామం కు తరలించి అక్కడి నుండి ఆటో ద్వారా గూడెం బ్రిడ్జి మార్గంలో గడ్చిరోలి జిల్లాలో అహేరి కి తీసుకువెళ్లి అధిక ధరలకు అమ్ముకొని లాభాలను సమానంగా పంచుకోవాలని దురుద్దేశంతో తీసుకొని వెళుతుండగా తుమ్మిడి హెట్టి పరిసర ప్రాంతంలో కౌటల ఎస్ఐ మధుకర్ మరియు సిబ్బంది పట్టుకున్నారు.

వారి వద్ద నుండి ఒక ఆటో టి ఎస్ 01 యు బి 1406 మరియు 20 పెట్టెలా దేశదారు మద్యం దీని విలువ రూ.1,80,000 ఉంటుందని. వీటిని కౌటల ఎస్ఐ మధుకర్ మరియు సిబ్బంది స్వాధీన పరుచుకొని కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు . ఈ కార్యక్రమంలో సిఐ ముత్యం రమేష్, ఎస్ఐ మధుకర్, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదివాసీ హక్కుల(తుడుందెబ్బ)జిల్లా మహాసభలను విజయవంతం చేయండి

### – తుడుండెబ్బ రాష్ట్ర కన్వీనర్ బూర్స పోచయ్య



హనుమకొండ, నవంబర్ 09(వుదయం జిల్లా ప్రతినిధి) : ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ జిల్లా మహాసభలను విజయ వంతం చేయాలని తుడుండెబ్బ రాష్ట్ర కన్వీనర్ బూర్స పోచయ్య అన్నారు.శనివారం నాడు గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఎన్నో అవమానాలకు,అన్యాయాలకు ఆదివాసీలు గురవుతున్నారని,ఆదివాసీలకు సరైన న్యాయం జరగడం లేదని అన్నారు. ఆగస్టు ఒకటవ తేదీన

భారత అత్యున్నత న్యాయస్థానం (సుప్రీం కోర్టు)ఎస్టీ,ఎస్సీ విద్య,ఉద్యోగ రిజర్వేషన్ల విషయంలో సంచలనమైన తీర్పు ను వెలువరించిందనీ, ఉద్యోగ రిజర్వేషన్లలో వర్గీకరణ చేసుకునే అధికారం మన భారత రాజకీయ వ్యవస్థ లో రాష్ట్రాలకు ఇస్తూ తీర్పును వెలువరించిందనీ ఆయన అన్నారు. ఉద్యమ చైతన్యంలో ఆలోచనలు పెరిగి ఆదివాసిలలో కొందరు లంబాడి, లంబాడా,బంజారా,సుగాలీల వలసలపై దృష్టి పెట్టారని,ఇతర రాష్ట్రాల నుండి వలసలు విపరీతంగా పెరిగాయనియన అన్నారు.ఇకనైనా ఈ కులాలను జనాభా ప్రాతిపదికన కాకుండా,సామాజిక నేపథ్యంలో జరిగే జనాభాను దృష్టిలో ఉంచుకొని ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడిందెబ్బ) జాతికి న్యాయం జరిగేలా చూడాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కో కన్వీనర్లు సిద్దబోయిన లక్ష్మీ నారాయణ,గుర్రాల రవీందర్,పెండూరి పుష్ప రాణి, ఆగబోయిన రవి,పొడెం బాబు,గొగ్గల గొప్పయ్య,సోయా రాజేందర్,పోడెం రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ మరియు ఎంఎస్పి అనుబంధ సంఘాల కమిటీల ఎన్నిక.





ధర్మసాగర్ ,నవంబర్09(వుదయం ప్రతినిధి): ధర్మసాగర్ మండల కేంద్రంలోని ఎస్సీ కమ్యూనిటీ హాలులో బొడ్డు శాంతి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో మండల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంద కుమార్ మాదిగ ఎంఎస్పి జాతీయ నాయకులు మరియు మరో ముఖ్య అతిథి దయాకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ మాజీ జాతీయ పొల్టీ బ్యూరో సభ్యులు పాల్గొని మాట్లాడుతూ, ఆగస్టు ఒకటో తారీఖున ఎస్సీల ఏబిసిడి వర్గీకరణను న్యాయమైన డిమాండ్ గా సుప్రీంకోర్టు భావించి ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పునివ్వడం జరిగినదని, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీలో వర్గీకరణకు అమలుకు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉన్నది అని, తప్పకుండా అమలు చేస్తామని చెప్పి రెండు నెలలు గడిచినా కూడా అమలు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తూ మాల పెద్దలకు భయపడి వర్గీకరణను అమలు చేయకుండా నీరుగారిస్తున్నాడు అని, అంతేకాకుండా గత రెండు నెలల కాల వ్యవధిలో టీచరు ఉద్యోగ నియమాకాలు చేపట్టడం జరిగినదని మెడికల్ సీట్లను కూడా చేపట్టడం జరిగినదని, గ్రూప్ వన్ గ్రూప్ టు ఉద్యోగాలను కూడా చేపట్టే కార్యక్రమంలో ఉన్నారు కావున తక్షణమే ఆ యొక్క ఉద్యోగ నియామకాలను నిలిపివేసి ఎస్సీ వర్గీకరణను అమలు చేసి ఉద్యోగ నియమకాలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం వేల్పుల సూరి ,ఎంఎస్పీ జాతీయ నాయకులు, బుర్ర బిక్షపతి మాదిగ ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి , జన్ను దినేష్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగంగారపు శ్రీనివాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు, బండారి సురేందర్ ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు ,గద్దల సుకుమార్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు, గార్ల ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ మరియు ఎంఎస్పి అనుబంధ సంఘాల కమిటీలను ఎన్నుకోవడం జరిగింది.ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులుగా సోంపల్లి అన్వేష్ మాదిగ, ఉపాధ్యక్షులు 1 గంగారపు మధు మాదిగ ,కొట్టే అంతోని మాదిగ,ప్రధాన కార్యదర్శి చిలుక రాజు మాదిగ,ప్రచార కార్యదర్శి సింగారపు పవన్ మాదిగ, సహాయ కార్యదర్శి కొలిపాక సుమన్ మాదిగ,మాదిగ ఉద్యోగుల సమైక్య మండల అధ్యక్షునిగాకొలిపాక రమేష్ మాదిగ,ఉపాధ్యక్షుడిగా కులిపాక కరుణాకర్ మాదిగ,ఎంఎస్పి మండల అధ్యక్షులుగా ఎండి శంషుద్దీన్ ,అధికార ప్రతినిధి గంగారపు రాజేందర్ ,ప్రధాన కార్యదర్శి పోలుమారి లుమారి బాబు మాదిగ,విహెచ్పిఎస్ మండల అధ్యక్షునిగా మాచర్ల బాబు మాదిగ ,ఉపాధ్యక్షులు మాచర్ల పౌలు మాదిగలను ఎన్నుకోవడం జరిగింది.

## వీధి కుక్కల దాడిలో ఇద్దరికి గాయాలు





లక్షెట్టిపేట నవంబర్ 9: (వుదయం ప్రతినిధి)వీధి కుక్కలు దాడి చేసిన ఘటన లక్షెట్టిపేట మున్సిపాలిటీలో చోటు చేసుకుంది. శనివారం వీధి కుక్కలు ఇద్దరి పై దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయని అన్నారు. స్థానిక నివాసైన ఎంబడి తిరుపతి తల్లి గంగమ్మ పని నిమిత్తం ఇద్దరు ద్విచక్ర వాహనం మీద వెళ్లగా ఉత్కూర్ చౌరస్తా సమీపంలో గల గణేష్ ఎంటర్ప్రైజెస్ వద్ద కుక్కల గుంపు ఒక్కసారి దాడి చేయగా తీవ్ర గాయాలపాలైన ఎంబడి గంగమ్మ ను మంచిర్యాల ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారని తెలపడం జరిగింది. వీధి కుక్కల వలన ఇబ్బందులు పడుతున్నామని పలుమార్లు మున్సిపల్ కమిషనర్, సంబంధిత అధికారులకు విన్నవించినా ఏ ఒక్కరూ కూడా పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపిస్తున్నారు. ప్రజల ప్రాణాల తో చెలగాటమాడుతున్న మున్సిపల్ అధికారులు ఇప్పటికైనా స్పందించి వీధి కుక్కలను నియంత్రించాలని డిమాండ్ చేశారు. లేనియెడల మున్సిపల్ కార్యాలయం ముందు బైటయించి ధర్నా చేస్తామని హెచ్చరించారు.

### పేద ఆడబిడ్డ పెళ్లికి అండగా ఏగోలపు కుమార్ గౌడ్ చారిటబుల్ ట్రస్ట్



పెద్దపల్లి జిల్లా: నవంబర్, 9 (వుదయం) ప్రతినిధిబీ కాల్వశ్రీరాంపూర్ మండలం ఇద్దులపూర్ గ్రామానికి చెందిన పేద కుటుంబం, దాసరి సత్తెమ్మ మరియు కీ.శే. మల్లేష్ దంపతుల కుమార్తె లికిత వివాహానికి ఏగోలపు కుమార్ గౌడ్ చారిటబుల్ ట్రస్టు సహాయం అందించింది. ట్రస్టు ఆధ్వర్యంలో ట్రస్టు అధ్యక్షుడు ఏగోలపు సదయ్య లికితకు బియ్యం మరియు పెళ్లి చీర అందజేశారు.ఈ సందర్భంగా సదయ్య మాట్లాడుతూ, గత 20 ఏళ్లుగా పెద్దపల్లి నియోజకవర్గంలోని నిరుపేద కుటుంబాలకు వివిధ సేవా కార్యక్రమాలు చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో సిద్ధం వైకుంఠం, దండవేణి రమేష్, హారికట్ల లక్ష్మణ్, నల్ల కేశవరెడ్డి, తోట శ్రీధర్, సిద్ధం శ్రీనివాస్, కంది రాములు, కెక్కర్ల అజాయ్, పెట్టం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### ఈనెల 18 లోగా పది పరీక్షల ఫీజు చెల్లించాలి



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 09(వుదయం ప్రతినిధి)

మార్చి–2025 లో జరిగే పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే రెగ్యులర్ సప్లమెంటరీ విద్యార్థులు ఎటువంటి ఆలస్య రుసుము లేకుండా ఈ నెల 18వ తేదీ లోగా పరీక్షల ఫీజు చెల్లించాలని జిల్లా విద్యాశాఖ అధికారి యం. రాజేందర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రూ.50 ఆలస్య రుసుముతో డిసెంబరు 2వ తేదీ వరకు, రూ. 200 ఆలస్య రుసుముతో డిసెంబర్ 12వ తేదీ వరకు, రూ.500 ఆలస్యరుసుముతో డిసెంబరు 21వ తేదీ వరకు సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు పరీక్ష ఫీజు చెల్లించవలెనని పేర్కొన్నారు. పరీక్షల ఫీజు రూ.125గా నిర్ణయించామన్నారు. ఒకేషనల్ విద్యార్థులు రెగ్యులర్ పరీక్ష ఫీజు తో పాటు 60 రూపాయలు అధనంగా కట్టాల్సి ఉంటుందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన విద్యార్థులు పట్టణాల్లో కుటుంబ వార్షిక ఆదాయం రూ.24 వేలు, గ్రామీణ ప్రాంతాల్లో రూ.20 వేల లోపు ఉన్నట్లయితే తహసిల్దార్ ఇచ్చిన ఆదాయ ధ్రువపత్రం సమర్పిస్తే పరీక్ష ఫీజు నుంచి మినహాయింపు ఉంటుందన్నారు. ప్రధానోపాధ్యాయులు సంబంధిత www.bse.telangana.gov.in వెబ్సైట్ను సందర్శించి 10వ తరగతి పాఠశాల కోడ్ ద్వారా లాగిన్ అయి ఆన్లైన్లో విద్యార్థుల వివరాలను నమోదు చేయగలరని ఈ వివరాలను నమోదుచేయుటకు నవంబర్ 11వ తేదీ నుండి వెబ్సైట్ అందుబాటులో ఉంటుంది అని అన్నారు.పది పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా సుమారు 3526 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని తెలిపారు.

### కార్తీకం కమణీయం

కార్తీక మాస తీర్థ స్నానాలు
కౌముది మాస జ్వాలాతోరణాలు
వెన్నెల మాస ఆకాశ దీపాలు
జీవుడి ఆర్తి కార్తీక గీతాలు
ఊరు వాడ పర్వదిన సందడులు !
హరిహరాత్మకం కార్తీకం
అది అద్వైత ప్రతిపాదకం
దాని స్వభావం సామూహికం
రేయెండలో ఆనంద తాండవం
వెన్నెల వర్షంలో తడిసి ముద్దవడం !

ప్రకృతిలో పరమాత్మ దర్శనాలే..
కార్తీక మాస వన భోజనాలు
సామూహిక కలిమి చెలిమికి..
ప్రేమల నెలవులు తోట విందులు
గుమ్మల్లోకి చేరిన సాగుబడి పంటలు !

బాల్య స్నేహాల అల్లరి గురుతులు
చేజారిన జీవన మాధుర్యాలు
తరిగి పోతున్న ఆత్మీయతలు
అరుదైన కలయికల తావులు
ఏరి పోగు చేసుకునే సందర్భాలు !

ఆకు పచ్చని చెట్ల నీడన చేరి..
ఆప్యాయతల కలబోతలు
తీపి జ్ఞాపకాలను తడుముకునే..
తోట విందుల తియ్యటి వడ్డింపులు
వెన్నెల నెల తేవాలి కోటి సౌభాగ్యాలు !

మధుపాళీ

# రైతు కళ్ళలో ఆనందమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం



పెద్దపల్లి జిల్లా: నవంబర్, 9 (వుదయం) ప్రతినిధి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు మాట్లాడుతూ, రైతుల సంతోషం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. శనివారం పెద్దపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన, ఎలాంటి కటింగ్ లేకుండా ధాన్యం మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని, సన్న ధాన్యానికి క్వింటాలుకు రూ. 500 బోనస్ అందిస్తామని తెలిపారు. రైతులు దళారుల మోసపోవద్దని సూచించారు. యాసంగి సాగు కోసం అనుకూల వాతావరణంలో నార్లు వేయాలని, తెగుళ్లను తట్టుకునే రకాలైన 1010, 64, 118ను యాసంగిలో సాగు చేయాలని సూచించారు.కార్యక్రమంలో మార్కెట్ ఛైర్మన్ ఈర్ల స్వరూప, సింగిల్ విండో ఛైర్మన్ చింతపండు సంపత్, కాంగ్రెస్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేయించి ఉపముఖ్యమంత్రి బట్టి మరో అంబేద్కర్ గా నిలవాలి

### మాదిగ జేఏసీ పార్లమెంట్ కన్వీనర్ వంగూరి జయశంకర్



నాగర్ కర్నూల్ నవంబర్ 09(వుదయం ప్రతినిధి)రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేయించి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కు మరో అంబేద్కర్ నిలవాలని మాదిగ జేఏసీ పార్లమెంట్ కన్వీనర్ వంగూరు జయశంకర్ అన్నారు శనివారం నాడు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మాదిగ జేఏసీ ముఖ్య నాయకుల సమావేశంలో నాగర్ కర్నూల్ పార్లమెంటు కన్వీనర్ జయశంకర్ మాట్లాడుతూ. దేశ సంపద వనరులను ప్రజలందరికీ అందాలని ఆకాంక్షించిన తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు బట్టి భవిష్యత్తులో ఎన్నో అత్యున్నత పదవులు అధిరోహించాలని దేశ సంపదను వనరులను దేశ ప్రజలందరికీ అందే విధంగా కృషి చేయాలని దేశ రాజకీయాలలో తనదైన ముద్ర వేయాలన్నారు అదేవిధంగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను సుప్రీంకోర్టు ఆదేశం ప్రకారం డా బిఆర్ అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్ సంపద ఫలాలు ఎస్సి కులాలలోని ఉపకులాల వారందరికీ అందే విధంగా ఎస్సి వర్గీకరణను తెలంగాణ రాష్ట్రంలో త్వరగా అమలు జరిగేటట్లు కృషిచేసి ఉపకులాల జీవితాలలో వెలుగు నింపి మరో అంబేద్కర్ గా చిరస్థాయిగా నిలవాలని కోరారు ఈ సమావేశంలో హుస్సేన్ రాము మహేష్ విష్ణు తదితరులు పాల్గొన్నారు

# నర్సంపేట కోర్టు లలో న్యాయమూర్తులను నియమించాలి.

## హైకోర్టు న్యాయమూర్తులకు నర్సంపేట బార్ అసోసియేషన్ విజ్ఞప్తి.



నర్సంపేట ,నవంబర్09(వుదయం ప్రతినిధి): నర్సంపేట లోని కోర్టులలో ప్రస్తుతం రెగ్యులర్ ఆఫీసర్ లేక కక్షిదారుల కేసులు సత్వర పరిష్కారము లేక ఇబ్బంది పడుతున్నారని కాబట్టి నర్సంపేటలో ప్రస్తుతం ఉన్న మూడు కోర్టులకు రెగ్యులర్ న్యాయమూర్తులను నియమించాలని నర్సంపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హనంకొండ సర్క్యూట్ గెస్ట్ హౌస్ లో పుష్ప గుచ్చము తో శుభాకాంక్షలు తెలిపి
హై కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సృజయ్ పాల్, మౌషమి బట్టాచార్య లకు వినతి పత్రం అందజేసినట్టు తెలిపారు. దీనిపై నర్సంపేట కోర్ట్ కీ రెగ్యులర్ ఆఫీసర్ లను నియమించడం కోసం కృషి చేస్తామని న్యాయమూర్తులు హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది అంబటి శ్రీనివాస్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుట్టపాక రవి, కార్యదర్శి సిలువేరు కిరణ్ కుమార్, మోటూరి రవి, అంబటి రాజ్ కుమార్, జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏజీపీ బండి శివ, దాస్యం రంగనాథ స్వామి, పండుగ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నట్టు తెలిపారు.

# ఈనెల 15న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవం



యాదాద్రి భువనగిరి / తుర్కపల్లి : నవంబర్ వుదయం ప్రతినిధి : తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలోని ఈనెల 15వ తేదీన శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వాసాలమర్రి గ్రామ దేవతల కమిటీ సభ్యులు కోరారు. శనివారం వాసాలమర్రి గ్రామంలో కళ్యాణ మహోత్సవ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 14వ తేదీన హనుమాన్ చందనం, 15వ తేదీన శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.
కళ్యాణ అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసాలమర్రి గ్రామ దేవతల కమిటీ సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి సన్నిధిలో అన్నదాన కార్యక్రమం



అనంతగిరి, వుదయం (నవంబర్ 09)తెలంగాణా శబరిమల గా పేరు గాంచిన అనంతగిరి శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి సన్నిధిలో 27,వ రోజు దాతలుగా కోదాడ పట్టణ వాస్తవ్యులు, శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి భక్త బృందం సభ్యులు, వ్యవహారించినారు,కార్యక్రమం లో చైర్మన్ కొండపల్లి వాసు, పందిరి వీరయ్య , అర్వపల్లి సత్యనారాయణ, యత్తపు యశ్వంత్,గాదం శ్రీను, వై, కుమార్ ఐతనబోయిన వెంకటేశ్వర్లు, జంగ శ్రీను, చాకిరాల నరసింహారావు,,పాలిక నరసింహారావు,గరిడేపల్లి ఉపెందర్ తదితరులు,మరియు ఈరోజు సుమారుగా350 మందికీ పైగా అయ్యప్ప లు పాల్గొన్నారు...

# జితేందర్ రెడ్డి సినిమా యువతకు ప్రేరణగా నిలుస్తుంది...

## : ఏబీవీపీ రాష్ట్ర నాయకులు సభావట్ కళ్యాణ్.



హైదరాబాద్, నవంబర్ 9,(వుదయం ప్రతినిధి ),జితేందర్ రెడ్డి సినిమా యువతకు ప్రేరణగా నిలుస్తుందని ఏబీవీపీ రాష్ట్ర నాయకులు సభావట్ కళ్యాణ్ తెలిపారు. హైదరాబాద్ లోని ప్రసాద్ ఐమ్యాక్స్ లో జితేందర్ రెడ్డి సినిమాను వీక్షించి సినిమా హీరో రాకేష్ వర్రేతో చిత్రంలోని సన్నివేశాలపై చర్చించారు. ఈ సంధర్భంగా సభావట్ కళ్యాణ్ మాట్లాడుతూ జగిత్యాల ఏబీవీపీ విద్యార్థి నాయకుడు జితేందర్ రెడ్డి జీవిత చరిత్రలో భాగంగా తెరకెక్కిన సినిమా జితేందర్ రెడ్డి అని తెలిపారు. ఈ సినిమాను ప్రతిఒక్కరు చూడాలని ప్రత్యేకంగా విద్యార్థులు చూడాల్సిన సినిమా అని పేర్కొన్నారు. నక్సల్స్ జరిపిన కాల్పుల్లో 72 బుల్లెట్లు తన శరీరంలో దిగినప్పటికీ వెనకడుగు వేయ కుండా జాతీయవాద సిద్ధాంతం కోసం పోరాడి భారత్ మాతాకీ జై, వందేమాతరం అనే నినాదాలతో రక్తపు ముద్దయి, నేలపై ఒరిగిన ఒక వీరుడి కథ అని తెలిపారు. సినిమాలో హీరో నటన అద్భుతంగా ఉందని కొనియాడారు. యువత ఈ సినిమాను ఆదర్శంగా తీసుకోవాలని సినిమా సూపర్ హిట్ అవుతుందని తెలిపారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ని పరిశీలించిన మేయర్ అమర్ సింగ్





మేడిపల్లి ,నవంబర్09(వుదయం ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్మాత్మకంగా చేపట్టిన సామాజిక,ఆర్థిక, విద్య,ఉపాధి,రాజకీయ, కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) లో పీర్జాదిగూడ మేయర్ అమర్ సింగ్ శనివారం 12వ డివిజన్ లో సర్వే చేస్తున్న ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలు పక్కాగా నమోదు చేస్తున్నారా అని మేయర్ అమర్ సింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు వార్డ్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

# 46వ డివిజన్‌లో అక్రమ కట్టడాల కూల్చివేత చర్యలు



పెద్దపల్లి జిల్లా ,నవంబర్09(వుదయం ప్రతినిధి): వివరాలు: రామగుండం కార్పొరేషన్ పరిధిలో అక్రమ నిర్మాణాలను కూల్చివేయడం, రోడ్డు వెడల్పు పెంచడం, నాల కబ్జాలో ఉన్న కట్టడాలను తొలగించడం వంటి చర్యలపై 46వ డివిజన్ కార్పొరేటర్ పాతపల్లి ఎల్లయ్య గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో మీడియా సమావేశంలో క్లారిటీ ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ, నాల కబ్జాలో ఉన్న సిరి ఫంక్షన్ హాల్ భాగాన్ని కూల్చడం సమంజసమని తెలిపారు. రోడ్డు విస్తరణలో భాగంగా, సౌకర్యాలు పెరిగి ప్రజల ప్రయాణం సులభం అవ్వాలని, దీనితో అభివృద్ధి సాధించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ చర్యల ద్వారా రామగుండం కార్పొరేషన్ పరిధిలో మరింత అభివృద్ధి సాధించవచ్చని ఆయన ధృడంగా తెలిపారు.

# ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఎన్నిక



గంగారం :నవంబర్ 9(వుదయం ప్రతినిధి )తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ ధర్మయుధ పోరాట సన్నాహ సభలో భాగంగా శనివారం రోజున గంగారం మండలం లో ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జి తీగల ప్రేమ్ సాగర్ మాదిగ సభ అధ్యక్షతనలో ముఖ్య అతిథిగా మహబూబాబాద్ జిల్లా ఇంచార్జి ఎమ్మార్పీఎస్ మరియు ఎం ఎస్ పి జాతీయ నాయకుడు గుగ్గిళ్ళ పీరయ్య మాదిగ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి గత 30 సంవత్సరాల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము ప్రకాశం జిల్లా ఈదుముడి గ్రామంలో మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో 20 మందితో ప్రారంభం అయిన దండోరాఉద్యమం దేశంలో బడుగు బలహీన వర్గాల కొరకు ఎన్నో పోరాటలు చేసి ఎన్నో అవమానాలు ఇబ్బందులు పడి మాదిగ జాతిని దేశం లోనే అన్ని సామజిక వర్గాలు అన్ని రాజకీయపార్టీలకు దీటుగా యావతు మాదిగజాతికి ఇచ్చిన మాట నిలబెట్టు కోవడానికి మందకృష్ణ మాదిగ తనజీవితన్నే త్యాగం చేసి ఉద్యమాన్ని కొనసాగిస్తూ స్వేచ్ఛగా నమ్మకంతో మనకు అందించరు. కావున గంగారం మండలంలో కుడా నమ్మకంతో ఉద్యమంను ముందుకు కొనసాగించాలని సూచించారు. అనంతరం మండల నూతన కమిటీని ఎన్నిక చెయ్యడం జరిగింది. మండల కమిటీ అధ్యక్షులు మెంతిని సురేష్ మాదిగను నియమించారు. ఈ కార్యక్రమంలో మెంతినీ వెంకన్న,యాకయ్య,పేరిక రామస్వామి లలయ్య,ప్రసాద్ కిరణ్,రామస్వామి, దార చిరంజీవి,రామస్వామి,పాల్దస్.బిట్టు,పద్మ,శారద,రాణి,లత తతితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి: జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్




జగిత్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 09 ( వుదయం ):ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ సూచించారు. (స్వీప్)ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం – 2025 లో భాగంగా జగిత్యాల జిల్లావ్యాప్తంగా ఈరోజు (శనివారం), రేపు (ఆదివారం) నవంబర్ 10 వ తేదీన ప్రత్యేక ఓటరు నమోదు నిర్వహిస్తున్నామని తెలిపారు. జనవరి 1వ తేదీ 2025 నాటికి 18 సంవత్సరాలు నిండే యువత,కొత్త ఓటర్ గా నమోదు చేసుకునేందుకు,మార్పులు సవరణకు,వెలువడిన ఓటరు జాబితాలో అభ్యంతరాల తెలిపేందుకు కోసం బూత్ లెవల్ ఆఫీసర్లు తమ బూత్ కార్యాలయాల్లో అందుబాటులో ఉంటారన్నారు. నూతన ఓటరు గా నమోదుకు ఫామ్ –6, అక్టోబర్ 29 న విడుదల చేసిన ఓటర్ ముసాయిదా లో అభ్యంతరాల కోసం ఫారం – 7, సవరణలకు ఫారం – 8 దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రజలు. ఆన్లైన్లో voters.eci.gov.in వెబ్సైటు ద్వారా కూడా దరఖాస్తూ చేసుకోవచ్చునని కలెక్టర్ తెలిపారు.

# ఊరుకొండ మండలంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభం





ఊర్కొండ ,నవంబర్09(వుదయం ప్రతినిధి): ఈరోజు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కొరకు ఎన్యూమరేటర్లుగా నియమించబడిన 17 మంది టీచర్స్, 12 మంది పంచాయతీ కార్యదర్శులు, 18 మంది స్థానిక సంస్థల, విద్యా శాఖల నాన్ టీచింగ్ సిబ్బందికి, సూపర్ వైజర్లుగా నియమించిన 6 గురు మండల స్థాయి ఉద్యోగులకు ఊర్కొండ రైతు వేదిక యందు సర్వే సామాగ్రి అందజేసి, మరియొక దఫా శిక్షణ ఎంపీడీఓ గారిచే ఇవ్వడం జరిగింది. గత 4 రోజులుగా ఇంటింటికి తిరిగి స్టిక్కర్లు అతికించి గుర్తించిన 6945 గృహాలకు/ కుటుంబాల దగ్గరకు ఈరోజు నుండే ఎన్యూమరేటర్లు వెళ్లి ప్రభుత్వం నిర్దేశించిన ఫారం యందు నమోదు చేస్తారు. ఇంకా ఎవరైనా ఇండ్ల గుర్తింపులో మిగిలిపోయినా సర్వే సమయంలో వారు కూడా నమోదు చేసుకోవచ్చు. సర్వేను ఎలాంటి తప్పులు లేకుండా పారదర్శకంగా వివరాలు సేకరించుటకు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ తో పాటు, శ్రీ రాంకోటి, తహసీల్దార్, శ్రీ లక్ష్మణ్ నాయక్, ఎంపీఓ, శ్రీ మురళీ మోహన్, ఏంఈఓ, శ్రీ బి. శీనయ్య, డిప్యూటీ తహసీల్దార్, శ్రీ నర్సింహా, ఎపీఓ, శ్రీ సహదేవ్, ఎపీఎమ్, శ్రీ పి. వెంకటేష్, సీనియర్ అసిస్టెంట్, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# మత్స్య కార్మికుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## -మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల లక్ష్మి...





అందోల్ , ,నవంబర్09(వుదయం ప్రతినిధి): మత్స్య కార్మికుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని వట్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల లక్ష్మి అన్నారు. మెదక్ జిల్లా అల్లాదుర్గం లోని పెద్ద పటేల్ చెరువు లో మత్స్యకారులకు 100 శాతం సబ్సిడీతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల లక్ష్మి మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో నాసిరకం చేప పిల్లలను పంపిణీ చేశారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమం, అభివృద్ధి కోసం పాట పడుతున్నట్టు తెలిపారు. చెరువులు ఆలస్యంగా నిండడంతో చేప పిల్లలు వేయడం కొంత ఆలస్యం అయిందన్నారు. అల్లాదుర్గం లో పెద్ద పటేల్ చెరువులో 1 లక్ష 11 వేల 230 చేప పిల్లలను వదలడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల శేషారెడ్డి అన్నారు. వీటిని ముదిరాజ్ సోదరులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు బలరాం మాట్లాడుతూ ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమం కోసం ఉచితంగా పంపిణీ చేసిన చేప పిల్లలు చెరువులో వదలడం వల్ల ఇవి పెరిగి పెద్దగా కాగానే వీటితో మత్స్య కార్మికులకు ఆర్థికంగా ఉపాధి లభిస్తుందని ఆయన అన్నారు. అందువల్ల మత్స్య కార్మికులు వీటిని సద్వినియోగపర్చుకొని లబ్ధి పొందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి భరత్, మండల ఏఈఓ అమృత్, జిల్లా మత్స్యశాఖ అధ్యక్షుడు రామకృష్ణయ్య,మత్స్యశాఖ డైరెక్టర్ లు అంజయ్య, అక్షయ్, అల్లాదుర్గం మత్స్యశాఖ అధ్యక్షుడు కనకంటి భూమయ్య, మత్స్యశాఖ సభ్యులు మురాడి రాములు, బుడాల యాదయ్య, కళాయి వెంకటేశం, గోడ్ల సాయిలు, నీళ్ల వీరేశం, అరిగే నర్సింలు, దొంత లక్ష్మయ్య, కాటి లక్ష్మణ్, నీళ్ల బేతయ్య, గోండ్ల బాలయ్య, కాంగ్రెస్ నాయకులు బాలకిషన్, సదానందం, బేతయ్య, మత్స్యశాఖ సిబ్బంది యాదగిరి, బాలాజీ, శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం

## వృద్ధ దంపతుల బైకును ఢీకొట్టిన ఇసుక లారీ.. మృతి చెందిన భర్త



శంకరపట్నం ,నవంబర్09(వుదయం ప్రతినిధి): కాచాపూర్ అడ్డా రోడ్డు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కాచాపూర్ గ్రామానికి చెందిన లింగంపల్లి సుధాకర్ రెడ్డి(65)అతని భార్య సుధా ను ఇసుక లారీ ఢీకొట్టడంతో తీవ్రంగా గాయాల పాలయ్యారు...ప్రత్యక్ష సాక్షులు కథనం ప్రకారం.... సుధాకర్ రెడ్డి, సుధా, లు వారి ద్విచక్ర వాహనంపై కలిసి కాచాపూర్ గ్రామం నుంచి ఆముదాల పల్లి రోడ్డు వైపు పొలం వద్ద వడ్లు నేర్పడానికి వెళుతుండగా అడ్డ రోడ్డు వద్ద కు రాగానే ఎదురుగా వీణవంక వైపు వెళుతున్న ఇసుక లారీ ఢీ కొట్టింది. సుధాకర్ రెడ్డి, సుధా కు తీవ్ర గాయాలు కావడంతో గమనించిన స్థానికులు వారి బంధువులకు సమాచారం అందించారు. వారు ఘటన స్థలానికి చేరుకొని గాయపడిన వారిని ప్రవేట్ వాహనంలో కరీంనగర్ కు ఆస్పత్రికి తరలించగా మార్గమధ్యంలో సుధాకర్ రెడ్డి, మృతి చెందాడు. తీవ్రంగా గాయపడ్డ సుద ను ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. ఇసుక లారీ అతి వేగం మూలంగానే ఈ ప్రమాదం జరిగినట్లు ప్రత్యేక సాక్షులు తెలియజేస్తున్నారు. ఈ ప్రమాదం కాచాపూర్ లో సంచలనం గా మారింది. ఇసుక లారీలు అతివేగం పట్ల పోలీసులు హెచ్చరికలు చేసినప్పటికీ లారీ డ్రైవర్ల వారి ధోరణి మార్చుకోకపోవడం వల్ల మూలంగా తరచూ ఈ ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్తులు వాపోతున్నారు.

# ఈనెల 22న విద్యార్థి యుద్ధభేరి మహాసభ.!

- సంక్షేమ హాస్టల్స్, గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలి
- ప్రస్తుత మెస్ ఛార్జీలు రూ.1500/- ల నుండి 4,000/- లకు పెంచాలి



హనుమకొండ, నవంబర్ 09(వుదయం జిల్లా ప్రతినిధి): ఈనెల 22న విద్యార్థి యుద్ధభేరి మహాసభ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సర్కిల్, హనుమకొండ యందు నిర్వహిస్తున్నట్లు వ్యవస్థాపక అధ్యక్షులు కూరెళ్ళ మహేష్ కుమార్హనుమకొండ ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ హాస్టల్స్, గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలి, ప్రస్తుత మెస్ ఛార్జీలు రూ.1500/- ల నుండి 4,000/- లకు పెంచాలనీ ప్రభుత్వాన్ని కోరారు.
తెలంగాణ రాష్ట్ర సాధనలో విద్యార్థుల పాత్ర చాలా కీలకమైనది. ఏ విద్యార్థులైతే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కారణమైనరో అదే విద్యార్థులకు, నిరుద్యోగులకు గత ప్రభుత్వంలో ఏమాత్రం న్యాయం జరగలేదనీ ఆయన ఆవేదన చెందారు. విద్యార్థి నిరుద్యోగులు కుటుంబాలు పూర్తిస్థాయిలో శ్రమించి. ప్రస్తుత ప్రభుత్వానికి మద్దతు ఇచ్చి గెలిపించడం, విద్యార్థులకు (ఎస్సీ, ఎస్టీ, బీసీ) బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు పూర్తిస్థాయిలో ఫీజు రీయింబర్స్ మెంట్స్, స్కాలర్షిప్స్ గాని ఇవ్వలేదు. సంక్షేమ హాస్టళ్లకు మరియు గురుకులాలకు మెస్ చార్జీలు పెంచకపోవడం చాలా బాధాకరమైన విషయంగా అన్నారు.ప్రైవేట్ కార్పొరేట్ స్కూల్, కాలేజీలలో ప్రభుత్వ సీట్లను పెంచాలి.నిరుద్యోగ భృతిని వెంటనే అమలు చేయాలి.సంక్షేమ హాస్టల్స్ లో చదువుకునే విద్యార్థులకు డిజిటల్ లైబ్రరీస్, స్పోకెన్ ఇంగ్లీష్ సెంటర్స్ ఏర్పాటు చేయాలి.ఈనెల 22న జరగబోయే విద్యార్థి యుద్ధభేరి మహాసభను వేలాది మంది విద్యార్థిని విద్యార్థులు తరలివచ్చి తమ హక్కులను సాధించుకోవాల్సిందిగా మహేష్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో మహేష్ కుమార్ తో పాటుగా విద్యార్థి సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# అమ్మవారి సన్నిధిలో మహారాష్ట్ర భక్తుల ఉచిత అన్న ప్రసాద వితరణ



బాసర నవంబర్ 09 (వుదయం ప్రతినిధి) నిర్మల్ జిల్లా బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి నిత్యన్న దాన సత్రంలో మహారాష్ట్రకు చెందిన భక్తులు ఉచితంగా అన్న ప్రసాదం కొరకై వివిధ కూరగాయలు,పప్పు దినుసులు,బియ్యము,వివిధ సరుకులను అందజేశారు. నాందేడ్ జిల్లా ధర్మాబాద్ తాలూకా జారికోట్ గ్రామానికి చెందిన మహాబలేశ్వర్ హిర్వంత్ ,సదానంద్,రోత్తం నందీశ్వర్ కుటుంబ సభ్యులు కలిసి భక్తులకు ఉచితంగా ఒక్కరోజు అన్న ప్రసాదం అందజేయడం ఆనందంగా ఉందన్నారు. అంతకుముందు కుటుంబ సమేతంగా సరస్వతి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. వీరికి ఆలయ తరఫున జూనియర్ అసిస్టెంట్ . నానం.సాయిలు వారిని సన్మానించి అమ్మవారి ప్రసాదాన్ని అందజేశారు.

# ఆసియన్ ఇనిస్ట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ, యూరాలజీ వారిచే ఉచిత వైద్య శిబిరం



కొండపాక ,నవంబర్09(వుదయం ప్రతినిధి): కొండపాక మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ భవనం లో శనివారం రోజు ఆసియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, యూరాలజీ హైదరాబాద్ వారు కొండపాక మండల నిరుపేద ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. సాధారణ పరీక్షలతోపాటు మూత్రపిండాలకు సంబంధించిన వ్యాధులకు కూడా రోగులకు తగిన సూచనలు చేసి వారికి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరం లో నలుగురు డాక్టర్ల బృందంతో పాటు ఎనిమిది మంది వైద్య సిబ్బంది కలిసి రోగులకు కావాల్సిన పరీక్షలు నిర్వహించి మందుల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు గౌతం, జార్జి మూలార్, సందీప్ కుమార్, గౌతం కుమార్, ఇనిస్ట్యూట్ అడ్మినిస్ట్రేటర్ జీకే రాజు ఆధ్వర్యంలో 200 మంది రోగులకు పరీక్షలు నిర్వహించి మందుల పంపిణీ చేశారు. వీరి యొక్క సేవాభావానికి స్థానికులు అభినందనలు తెలియజేశారు.

# ఆలయ నిర్మాణంలో భాగస్వామ్యం కావడం పూర్వజన్మ సుకృతం

## కాంగ్రెస్ నాయకులు కొండగొర్ల వేద ప్రకాష్



బెల్లంపల్లి, నవంబర్09 (వుదయం ప్రతినిధి) మహబూబాద్ జిల్లా స్టేషన్ గుండ్రాతిమడుగులో కాశీ విశ్వనాథ దేవాలయం మరియు శక్తి పీఠాలలో ఒకటైన శ్రీ చండి మాతా నూతన ఆలయ నిర్మాణం కొరకు బెల్లంపల్లి కి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండగొర్ల వేద ప్రకాష్ దంపతులు భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. గ్రామ ప్రజలు భక్తుల కోరిక మేరకు ఆలయ నిర్మాణం కొరకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆలయ ప్రతిష్టాపనకు శివ లింగం విగ్రహాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. ఆలయ నిర్మాణంలో భాగస్వామ్యం కావడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని వెల్లడించారు.అందరి సహ కారంతో భవ్యమైన దేవాలయం రూపుదిద్దుకోబోతుందన్నారు. ఇందుకు ప్రతీ ఒక్కరు సహకరించాలని కోరారు. శ్రీ చండి మాతా,
శివయ్య అసిస్సులు మీ కుటుంబానికి ఎల్లావేళలా ఉండాలని వేద ప్రకాష్ కుటుంబ సభ్యులను వేద పండితులు ఆశీర్వదించారు.

# విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో గోపాష్టమి వేడుకలు.

## ముక్కోటి దేవతల నిలయం గో మాత.



నర్సంపేట ,నవంబర్09(వుదయం ప్రతినిధి): నర్సంపేట విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో గోపాష్టమి సందర్బంగా వేంకటేశ్వర్ స్వామి దేవాలయం లో గోమాత పూజ చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో విశ్వహిందూ పరిషత్ వరంగల్ జిల్లా సహ కార్యదర్శి మల్యాల రవి పాల్గొని వారు మాట్లాడుతూ భారతీయ సంస్కృతి గో సంస్కృతి యొక్క స్వరూపమని వివిధ వండుగలలో గోవులను స్మరించుకుంటామని పూజిస్తామని మరియు గోవుకు ప్రత్యేక ప్రాముఖ్యతను ఇస్తాము హిందువులందరం గో మాత ను ముక్కోటి దేవతల నిలయం గా పూజిస్తాము ఇటువంటి మహాపర్వములలో గోపాష్టమి ఒకటి అన్నారు. ఈ పవిత్రమైన రోజున శ్రీకృష్ణుడు మొదటిసారిగా చెప్పులు లేకుండా గోసంరక్షణకు వెళ్ళాడు. తల్లి యశోద ఈ రోజున కృష్ణుని చేతికి సంకల్ప దారాన్ని కట్టి, కర్రలు మరియు నల్ల కమలం సమర్పించి, తన ప్రియమైన కృష్ణుడిని గోసంరక్షణ కోసం అడవికి పంపింది. ఆ రోజు నుండి కృష్ణుడిని గోపాల్ అని పిలుస్తారు. ఆ రోజు గోప అష్టమి తిథి అంటే కార్తీక శుక్ల పక్ష అష్టమి. ఈ తిథిని గోపాష్టమి అంటారు. ఆవులో చాలా సానుకూల శక్తి ఉందని శాస్త్రీయ పరిశోధనలో తేలింది. ఆవు వెనుక వెన్నెముకలో ఉండే సూర్యకేతు నాడి హానికరమైన రేడియేషన్ను అడ్డుకోవడం ద్వారా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతుంది. ఈ సూర్యకేతువు నాడి సర్వ రోగాలను నశింపజేస్తుంది, సర్వ విషనాశకము.ఆవు పేడ న్యూక్లియర్ రేడియేషన్ను నాశనం చేస్తుంది. ఆవు పేడ ఆల్ఫా, బీటా మరియు గామా కిరణాలను గ్రహించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది సూర్యకేతువు నాడి సూర్యకిరణాల నుండి వెలువడే శక్తిని గ్రహిస్తుంది, అది బంగారంగా ఉత్పత్తి అవుతుంది. ఆ బంగారం నేరుగా ఆవు పాలు మరియు మూత్రంలో చేరుతుంది. అందుకే ఆవు పాలు, మూత్రం లేత పసుపు రంగులో ఉంటాయి. ఈ పసుపు రంగు కెరోటిన్ మూలకం వల్ల వస్తుంది, ఇది క్యాన్సర్ మరియు ఇతర వ్యాధులను నివారిస్తుంది ఈ బంగారం ఆవు పేడ ద్వారా పొలాలకు వెళ్తుంది అందుకే 'గోమయే వసతే లక్ష్మీః' అంటారు. ఆవు పేడలో విటమిన్ బి-12 పుష్కలంగా ఉంటుంది. ఆవు పేడను కాల్చడం వల్ల క్రిములు, దోమలు నశిస్తాయి ఆవు నెయ్యితో హవాన్పై రష్యాలో శాస్త్రీయ ప్రయోగాలు జరిగాయి. ఒక తులం (10 గ్రాములు) ఆవు నెయ్యితో యజ్ఞం చేయడం ద్వారా ఒక టన్ను ఆక్సిజన్ ఉత్పత్తి అవుతుంది గోవు ఆధారిత వ్యవసాయం (సేంద్రీయ వ్యవసాయం) - ఉపాధి యోగ్యమైనది, ఆర్థికంగా ఫలోపేతం చేసేది, ఆరోగ్యాన్ని ప్రోత్సహించేది మరియు పర్యావరణ పరిరక్షణిఒక గ్రాము దేశవాళి ఆవు పేడలో కనీసం 300 కోట్ల బ్యాక్టీరియా ఉంటుంది. ఈ బాక్టీరియం పొలాల్లోని అనేక సూక్ష్మక్రిములను చంపడం ద్వారా నేలను సారవంతం చేస్తుంది. భారతీయ ఆవు పేడతో తయారైన ఎరువు వ్యవసాయానికి అత్యంత అనుకూలమైన సాధనం, ఆవు మూత్రంకు గల క్యాన్సర్ ని నివారించే గుణాలపై అమెరికా నుంచి భారత్ ఇప్పటి వరకు 6 పేటెంట్లు పొందింది. అందరి సేవలో సమస్తమూ ఉపయోగపడే ఏకైక జంతువు ఆవు. ఆవు పాలే కాకుండా మూత్రం, ఆవు పేడ, నెయ్యి, పెరుగు, మజ్జిగ, వెన్న మొదలైనవన్నీ చాలా ఉపయోగకరంగా ఉంటాయి. కావున ప్రతి ఒక్కరు గో రక్షణ గో సేవ చేస్తూ మన సంస్కృతి ని మన మనుగడని కాపడడం కోసం పాటు పడాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో విశ్వహిందూ పరిషత్ నర్సంపేట అధ్యక్షులు చోల్లేటి జగదీశ్వర్ కార్యదర్శి వేల్పుల శ్రీధర్ బజరంగ్ దళ్ కన్వీనర్ మేరుగు శోభన్ బలోపాసన ప్రముఖ్ ప్రేమ సప్తహిక్ మిలన్ ప్రముఖ్ శివ గణేష్ పోతారాజ్ కుమారస్వామి సందీప్ సస్సంగ్ ప్రముఖ్ ఆడెపు వేణు ఆలయ అర్చకులు బజరంగ్ దళ్ కార్యకర్తలు గో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అసత్య ప్రచారాలను నమ్మవద్దు

## జిల్లా కలెక్టర్ బి. యం.సంతోష్



గద్వాల నవంబర్ 9(వుదయం ప్రతినిధి) గద్వాల జిల్లాలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఎలాంటి సమస్యలు లేకుండా సజావుగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. రాజోలి మండలం పెద్దధన్వాడ గ్రామ సమీపంలో నిర్మిస్తున్న ఈథనాల్ ఫ్యాక్టరీని రద్దు చేయాలని అలంపూర్ శాసనసభ్యులు విజయుడు తొ కలసి గ్రామ ప్రజలు నిరసన తెలుపుతున్నారని, ఇట్టి వార్తను పొరపాటున సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను గ్రామంలో ప్రజలు అడ్డుకుంటున్నట్లు స్వతంత్ర వార్త టీవీలో ప్రసారం చేయడం పట్ల సంబంధిత రిపోర్టర్ ను అడగగా, వార్త పొరపాటున ప్రసరమైనట్లు తెలియజేయడం జరిగినదని, వచ్చిన ఇట్టి వార్తలో వాస్తవం లేదని, ఇలాంటి వార్తలను ప్రజలు నమ్మకూడదని, అసత్య వార్తలు ప్రచురించరాదని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా తెలియజేశారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సర్వేను నిర్వహించడం జరుగుతుందని, పొరపాట్లకు ఎలాంటి తావు లేకుండా ప్రణాళిక బద్ధంగా జిల్లాలో ఈరోజు ఉదయం నుండి అన్ని గ్రామాలలో సర్వే విజయవంతంగా చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రజలందరూ నిర్భయంగా పూర్తి సమాచారాన్ని ఇమ్యునరేటర్ లకు అందజేస్తూ సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజలు, ప్రజా ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# ఎడ్బిడ్ గ్రామానికి నిధులు మంజూరు

## ప్రొసీడింగ్ కాపీని అందజేసిన నారాయణ రావు పటేల్



ముధోల్, నవంబర్9 (వుదయం ప్రతినిధి)ముధోల్ మండలంలోని ఎడ్బిడ్ గ్రామానికి సిసి రోడ్డులు, డ్రైనేజీ నిర్మాణం కోసం 20 లక్షలు మంజూరు అయ్యాయని ముధోల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రావుల గంగారెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి వర్యులు సీతక్క ఆదేశానుసారం ఎడ్బిడ్ గ్రామంలో ఆర్ అండ్ బి రోడ్డు నుండి మల్లన్న టెంపుల్ వరకు 11 లక్షల సిసి రోడ్డు, డ్రైనేజీ కొరకు 9 లక్షలు మంజురైన ప్రొసిడింగ్ లెటర్ ను ముధోల్ తాలూకా మాజీ ఎమ్మెల్యే, ముధోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి భోస్లే నారాయణ్ రావు పటేల్ ప్రొసీడింగ్ కాపీని ముదోల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల గంగారెడ్డి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎడ్బిడ్ గ్రామస్తులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 09(వుదయం ప్రతినిధి)
బీజేపీ మహాదేవపూర్ మండల అధ్యక్షులు ఆకుల శ్రీధర్ ఆధ్వర్యంలో శనివారం మహాదేవపూర్ మండలంలోని బేగుళూర్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఆకుల శ్రీధర్ మాట్లాడుతూ భారతదేశ ప్రధాని నరేంద్ర మోదీ 10 కోట్ల సభ్యత్వం చేపట్టాలని ఒక సంకల్పంతో గత నెల సెప్టెంబర్ 2న చేపట్టిన భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని అన్నారు పార్టీ సిద్ధాంతాలు కలిగినటువంటి వ్యక్తులతో మరియు భారతీయ జనతా పార్టీ యొక్క అభివృద్ధి నచ్చిన వ్యక్తులతో సభ్యత్వం చేపివ్వడం జరిగిందని పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వం చేసే అభివృద్ధి చూసి యువత భారతీయ జనతా పార్టీ సభ్యత్వం తీసుకుని మోదీ కి మరియు భారతీయ జనతా పార్టీ కోసం కృషి చేయాలని ఉదేశంతో పార్టీలో సభ్యత్వం తీసుకోవడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో కన్నెబోయిన ఐలయ్య,రాంశెట్టి మనోజ్, ఉదరి పూర్ణచందర్, చాగర్ల రవీందర్, లింగంపల్లి జోగేశ్వర్, కొక్కు శ్రీనివాస్, మస్కా రాజు బండుగుల సంతోష్ మరియు బీజేపీ నాయకులు, కార్యకర్తలు,పాల్గొన్నారు.

# టాలెంట్ ఇన్స్పిరేషన్ అవార్డు అందుకున్న మహ్మద్ జహంగీర్




ధర్మపురి,నవంబర్09(వుదయం విలేఖరి):తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అందించే టాలెంట్ అండ్ ఇన్స్పిరేషన్ అవార్డు కు ధర్మపురి పట్టణానికి చెందిన మహ్మద్ జహంగీర్ ఎంపికగా శనివారం మైనారిటీ కమిషన్ ఛైర్మన్ జానబ్ తారిఖ్ అన్సారి చేతుల మీదుగా అందుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉర్దూ అకాడమీ ఛైర్మన్ జానభ్ తాహెర్ బిన్ హామ్ దాన్ సాహెబ్ పాల్గొన్నారు. సందర్బంగా జహంగీర్ మాట్లాడుతూ తాను చేసిన సామజిక సేవలను ప్రభుత్వం గుర్తించి అవార్గు ఇవ్వడం ఆనందంగా ఉందని అన్నారు. అవార్డు రావడం పట్ల పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# రైతు ను రాజును చేయడమే ప్రభుత్వ లక్ష్యం

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి



ఎండపల్లి, నవంబర్ 09(వుదయం విలేఖరి): రైతును రాజును చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని,రైతులు వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని సూచించారు.వెల్గటూర్ ఎండపల్లి ఉమ్మడి మండలంలోని పాత గూడూరు, గొడిసెలపేట,పైడిపల్లి, పడకల్, అంబారిపేట,
శాకాపూర్, రాంనూర్, సంకేనపల్లి, కోటిలింగాల గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏఎంసీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి స్థానిక నాయకులు కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్లు గూడ రాంరెడ్డి, గోలి రత్నాకర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శైలందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ మెరుగు మురళీ గౌడ్,జగదీశ్వర్ రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి పాలక మండలి సభ్యులు మహేందర్ రెడ్డి, జూపాక ప్రవీణ్,పోలోజు శ్రీనివాస్,సప్ప లింగయ్య , కడారు సత్తయ్య, దూడ రవి,మాజీ ఎంపీటీసీలు అనుమాల మంజుల,రంగు తిరుపతి,మాజీ ఉప సర్పంచ్ గుండాటీ సందీప్ రెడ్డి,పుదరి రమేష్, బందెల ఉదయ్ గౌడు, వడుకపురం రవి, సోమి శెట్టి రమేష్ , గాజుల విజయ్, గెల్లు శ్రీనివాస్ , మన్నే జితేందర్ ,శ్రావణ్ రెడ్డి, బుదగుంటి రాజయ్య, నరసయ్య , బిడారి భూమయ్య, సంతోష్ హరీష్, సుధాకర్, రాకేష్, పోచయ్య,రజిని, సంతోష్, హరీష్, నిమ్మ సుధాకర్, విష్ణు వాసు, దిలీప్, రత్నాకర్, రాపాక రాయ కోటయ్య, రమేష్, అశోక్, సతీష్, శ్రీను, కొమరయ్య, రాకేష్, అశోక్, శ్రీకాంత్, సురేష్, పవన్ లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు

# బిజినెస్






## ఎస్‌బిఐ ఫలితాలు ఆకర్షణీయం

దేశంలోనే అతిపెద్ద విత్త సంస్థ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జులై నుంచి సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో 28 శాతం వృద్ధితో రూ.18,331 కోట్ల నికర లాభాలు సాధించింది. రూ.15,500 కోట్ల లాభాలు ప్రకటించే అవకాశం ఉందని వచ్చిన అంచనాలకు.. మించి మెరుగైన ఫలితాలు సాధించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.14,330 కోట్ల లాభాలు నమోదు చేసింది. కాగా.. క్రితం క్యూ2లో బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం 5 శాతం పెరిగి రూ.41,620 కోట్లకు చేరింది. 2023-24 ఇదే క్యూ2లో రూ.39,500 కోట్ల ఎన్ఐఐ ప్రకటించింది. గడిచిన సెప్టెంబర్ త్రైమాసికంలో ఎస్‌బిఐ స్థూల రుణాలు 15 శాతం పెరిగి రూ.39.2 లక్షల కోట్లకు చేరాయి. డిపాజిట్లు 9 శాతం వృద్ధితో రూ.51.17 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. క్రితం క్యూ2లో వ్యక్తిగత రుణాలు 13.66 శాతం పెరిగి రూ.7,64,141 కోట్లుగా నమోదయ్యాయి. కరెంట్ ఎకౌంట్, సేవింగ్ ఎకౌంట్ డిపాజిట్లు 4.24 శాతం వృద్ధితో రూ.19,65,899 కోట్లుగా ఉన్నాయి. బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు 2.13 శాతానికి తగ్గాయి. గతేడాది ఇదే త్రైమాసికం ముగింపు నాటికి 2.55 శాతం ఎన్‌పిఎలు నమోదయ్యాయి. ఇదే సమయంలో 0.57 శాతంగా ఉన్న నికర నిరర్థక ఆస్తులు 0.53 శాతానికి తగ్గాయి. పారు బకాయిల కోసం రూ.4,506 కోట్ల కేటాయింపులు చేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రుణాల్లో 14-16 శాతం వృద్ధి ఉండొచ్చని ఎస్‌బిఐ ఛైర్మన్ సిఎస్ శెట్టి పేర్కొన్నారు. అయితే డిపాజిట్లలో మాత్రం 10-11 శాతం పెరుగుదల ఉండొచ్చని.. ఇంతక్రితం ఈ అంచనా 12-13 శాతంగా ఉందన్నారు. కార్పొరేట్ల రుణాల్లో తగ్గుదల ఉండొచ్చని శెట్టి ఆందోళన వ్యక్తం చేశారు. అన్‌సెక్యూర్డ్ రుణాల్లోనూ మందగింపు చోటు చేసుకోవచ్చన్నారు.

## ఎల్ఐసికి రూ.7621 లాభాలు

దిగ్గజ జీవిత బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసి) 2024-25 సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో రూ.7,621 కోట్ల నికర లాభాలు ప్రకటించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.7,925 కోట్ల లాభాలు నమోదు చేసింది. దీంతో పోల్చితే గడిచిన క్యూ2 లాభాల్లో 4 శాతం తగ్గుదల చోటు చేసుకుంది. ఇదే సమయంలో నికర ప్రీమియం ఆదాయం మాత్రం 11 శాతం పెరిగి రూ.1.19 లక్షల కోట్లకు ఎగిసింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.1.07 లక్షల కోట్ల ప్రీమియం ఆదాయం చోటు చేసుకుంది. గడిచిన క్యూ2లో పెట్టుబడులపై ఆదాయం 16 శాతం పెరిగి రూ.1.08 లక్షల కోట్లుగా ఉంది. ఇది గతేడాది క్యూ2లో రూ.93,942 కోట్లుగా నమోదయ్యింది. క్రితం సెప్టెంబర్ త్రైమాసికంలో సంస్థ తొలి ఏడాది ప్రీమియం ఆదాయం 12 శాతం పెరిగి రూ.11,201 కోట్లకు చేరగా.. గతేడాది ఇదే కాలంలో రూ.9,988 కోట్లుగా ఉంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ప్రథమార్థంలో మొత్తంగా 91.70 లక్షల వ్యక్తిగత పాలసీలను విక్రయించింది. 2024 సెప్టెంబర్ ముగింపు నాటికి ఎల్ఐసి అసెట్స్ అండర్ మేనేజ్‌మెంట్ (ఏయుఎం) ఆస్తులు 17 శాతం వృద్ధితో రూ.55.39 లక్షల కోట్లకు చేరింది.




## పదేళ్లలో రూ.1000 లక్షల కోట్లకు ఎన్ఎస్ఈ కంపెనీల విలువ

భారత ఆర్థిక వ్యవస్థ జోరుతో వచ్చే 10 ఏళ్లలో ఎన్ఎస్ఈలోని నమోదిత కంపెనీల మార్కెట్ విలువ ప్రస్తుతమున్న 5.5 ట్రిలియన్ డాలర్ల (దాదాపు రూ.460 లక్షల కోట్ల) నుంచి 12-13 ట్రిలియన్ డాలర్ల (రూ.1000- 1100 లక్షల కోట్ల)కు చేరుతుందని ఎన్ఎస్ఈ చీఫ్ బిజినెస్ డెవలప్‌మెంట్ అధికారి శ్రీరామ్ కృష్ణన్ శ్రీరామ్ తెలిపారు. 5.5 ట్రిలియన్ డాలర్ల మార్కెట్ విలువను చేరుకునేందుకు, ఎన్ఎస్ఈకి 30 ఏళ్ల సమయం పట్టింది. ప్రస్తుతం ఎన్ఎస్ఈలో 3,100 నమోదిత సంస్థలు ఉన్నాయి. మరో 3000 సంస్థలను జతచేసుకుంటే మొత్తం మార్కెట్ విలువను




12- 13 ట్రిలియన్ డాలర్లను చేరుకోవచ్చని కృష్ణన్ వివరించారు. 'ఇంకా నమోదుకాని యూనికార్న్ సంస్థలు 100కి పైగానే ఉంటాయి. ఇవి ఎక్స్ఛేంజీల్లో నమోదైతే, ఆ మేరకు మార్కెట్ విలువ పెరుగుతుంద'ని ఆయన తెలిపారు. ఎన్ఎస్ఈ పబ్లిక్ ఇష్యూపై స్పందిస్తూ ఇప్పటివరకు సెబీ నుంచి తమకు అనుమతులు రాలేదని వెల్లడించారు. కమొడిటీ విభాగంలో కొత్త కాంట్రాక్టులు: కమొడిటీస్ విభాగాన్ని బలోపేతం చేసుకునేందుకు, కొన్ని నెలల్లో ఈ విభాగంలో మరిన్ని కాంట్రాక్టులు తీసుకొచ్చే యోచనలో నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజీ (ఎన్ఎస్ఈ) ఉంది. వ్యవసాయేతర (నాన్ అగ్రి) కమొడిటీల్లో కొత్త కాంట్రాక్టులు తేవడంపై దృష్టి పెడుతున్నామని శ్రీరామ్ కృష్ణన్ తెలిపారు. సెబీ ఆమోదించిన వివిధ కమొడిటీల నుంచి, వీటిని ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. నగదు రూపేణా సెటిల్ చేసే కాంట్రాక్టులు తీసుకు రావాలనే అభిప్రాయం విదేశీ పోర్ట్‌పోలియో మదుపర్ల నుంచి వచ్చినట్లు వెల్లడించారు. ముడి చమురు, సహజ వాయువు లాంటి కీలక ఉత్పత్తుల విషయంలో ఎన్ఎస్ఈ కమొడిటీస్ ప్లాట్‌ఫామ్ బలమైన ముద్ర వేయగలదని భావిస్తున్నట్లు కృష్ణన్ చెప్పారు.

## అమెరికాలో వడ్డీరేట్ల కోత భారతీయ మార్కెట్లపై ఎలాంటి ప్రభావం

అమెరికా ఫెడరల్ రిజర్వ్ గురువారం వడ్డీ రేట్లను 0.25 శాతం తగ్గించింది. 2024లో వడ్డీ రేట్లు తగ్గించడం ఇది రెండోసారి. ద్రవ్యోల్బణం ఇప్పుడు నియంత్రణలోకి వస్తుందని ఫెడ్ అభిప్రాయపడింది. డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికై 48 గంటలు కూడా గడవని తరుణంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. యుఎస్ సెంట్రల్ బ్యాంక్ ఎకనామిక్ డేటాపై నిఘా ఉంచుతుందని యుఎస్ ఫెడ్ చీఫ్ జెరోమ్ పావెల్ చెప్పారు. డిసెంబర్‌లో జరిగే తదుపరి సమావేశంలో, 2024లో వడ్డీ రేట్లలో తుది కోత పెట్టాలా వద్దా అని ఫెడ్ నిర్ణయిస్తుంది. అమెరికాలో వడ్డీ రేట్ల తగ్గింపు భారత్‌పై ఎలాంటి ప్రభావం చూపుతుందో తెలుసుకుందా.. వడ్డీ




రేట్ల తగ్గింపు అమెరికా, ఇతర దేశాల వడ్డీ రేట్ల మధ్య వ్యత్యాసాన్ని పెంచవచ్చు. దీని కారణంగా.. కరెన్సీ క్యారీ ట్రేడ్ పరంగా భారతదేశం వంటి దేశాలు మరింత ఆకర్షణీయంగా మారవచ్చు.

యూఎస్ వడ్డీ రేట్లు తక్కువగా ఉంటే, మధ్యవర్తిత్వానికి ఎక్కువ అవకాశం ఉంటుంది. ఇతర దేశాలలో కూడా వడ్డీ రేట్ల తగ్గింపు దశ ప్రారంభమయ్యే వరకు ఇది కొనసాగుతుంది.

వడ్డీరేట్లను తగ్గించాలన్న ఫెడ్ సంకేతం అమెరికాలో వృద్ధికి ఊతం ఇస్తుంది. ప్రపంచ వృద్ధికి ఇది శుభవార్త కావచ్చు. యూఎస్ డెట్ మార్కెట్లలో తక్కువ రాబడులు అభివృద్ధి చెందుతున్న మార్కెట్ స్టాక్‌లలో అస్థిరతకు దారితీయవచ్చు. దీంతో విదేశీ ఇన్వెస్టర్లలో ఉత్సాహం పెరిగే అవకాశం ఉంది. ఇది నిధుల ప్రవాహం కారణంగా కరెన్సీ మార్కెట్లపై కూడా ప్రభావం చూపవచ్చు. ఆర్‌బీఐ చివరిసారిగా మే 2020లో రెపో రేటును 40 బేసిస్ పాయింట్లు తగ్గించి 4%కి కుదించింది. అప్పుడు కరోనా మహమ్మారి కారణంగా డిమాండ్ తగ్గింది. ఉత్పత్తి కోతలు, ఉద్యోగాలు కోల్పోవడం జరిగింది. అనియంత్రిత ద్రవ్యోల్బణాన్ని అధిగమించేందుకు ఆర్‌బీఐ రెపో రేటును 2.5 శాతం పెంచి 6.5 శాతానికి చేర్చింది. ద్రవ్యోల్బణం రేటును 4% వద్ద ఉంచాలని సెంట్రల్ బ్యాంక్ లక్ష్యంగా పెట్టుకుంది. దీని కోసం 2% పైకి లేదా క్రిందికి వెళ్ళే స్వేచ్ఛను కలిగి ఉంది. ఆర్‌బీఐ మానిటరీ పాలసీ కమిటీ (ఎంపీసీ) తదుపరి సమావేశం డిసెంబర్ 4-6 తేదీల్లో జరగనుంది.

## జీవితకాల కనిష్ఠానికి పడిపోయిన రూపాయి విలువ

అమెరికా డాలర్ మారకంలో దేశీయ కరెన్సీ రూపాయి విలువ జీవితకాల కనిష్ఠ స్థాయికి దిగజారింది. దేశీయ మార్కెట్లలోకి విదేశీ సంస్థాగత పెట్టుబడుల ప్రవాహం తగ్గిపోవడం, మరోవైపు మార్కెట్లు స్తబ్దుగా ఉండడం రూపీ విలువపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. ఇవాళ ప్రారంభ ట్రేడింగ్‌లో అమెరికా డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ 5 పైసలు మేర క్షీణించింది. దీంతో జీవితకాల కనిష్ఠ స్థాయి 84.37కి పతనమైంది. ఫారెక్స్ ఎక్స్ఛేంజ్ వద్ద రూపాయి ఈ రోజు లాభంతో



84.32 వద్ద ప్రారంభమైంది. అయితే ఆ తర్వాత 5 పైసలు పడిపోయి ఆల్ టైమ్ కనిష్ఠ స్థాయికి పడిపోయింది. కాగా గత ట్రేడింగ్ సెషన్ గురువారం అమెరికా డాలర్‌తో పోల్చితే రూపాయి 1 పైసా మేర క్షీణించిన విషయం తెలిసిందే. వడ్డీరేట్లను తగ్గిస్తూ ఇటీవల అమెరికా ఫెడరల్ రిజర్వ్ తీసుకున్న నిర్ణయంతో గ్లోబల్ ఫైనాన్షియల్ మార్కెట్లలో పరిస్థితులు మారాయని ఫారెక్స్ ట్రేడర్స్ చెబుతున్నారు. మరోవైపు డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడిగా గెలవడంతో పన్నులు, వాణిజ్య విధానాలు గ్లోబల్ ఫైనాన్షియల్ మార్కెట్లను ప్రభావితం చేస్తాయేమోననే ఆందోళనలు నెలకొన్నాయని, అందుకే రూపాయి ఒడిదొడుకులకు లోనవుతోందని, తిరిగి పతన బాట పట్టిందని నిపుణులు చెబుతున్నారు.

యూఎస్ ఫెడరల్ రిజర్వ్ ఇటీవల ద్రవ్య విధాన ప్రకటనలో బెంచ్‌మార్క్ వడ్డీ రేటును 0.25 బేసిస్ పాయింట్లు తగ్గించడంతో 4.5 శాతానికి పడిపోయింది. ఇప్పుడు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్ణయంపై మార్కెట్ దృష్టి ఉంటుందని సీఆర్ ఫారెక్స్ అడ్వైజర్స్ మేనేజింగ్ డైరెక్టర్ అమిత్ పబరి అన్నారు. ద్రవ్యోల్బణం, ఉపాధిలో సమతుల్య నష్టాలను గుర్తించి యూఎస్ ఫెడ్ తటస్థ నుంచి వడ్డీ రేటును తగ్గించిందని, ఆర్బీఐ నిర్ణయం ఎలా ఉంటుందో చూడాలన్నారు.

## టాటా మోటర్స్‌కు అమ్మకాల సెగ..

దేశీయ ఆటోమొబైల్ దిగ్గజాల్లో ఒకటైన టాటా మోటర్స్ లాభాలకు బ్రేకపడింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికానికిగాను సంస్థ రూ.3,450 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో వచ్చిన రూ.3,832 కోట్ల లాభంతో పోలిస్తే 9.9 శాతం పడిపోయింది. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం రూ.1,04,444 కోట్ల నుంచి రూ.1,00,534 కోట్లకు పడిపోయినట్లు వెల్లడించింది. అమ్మకాలు తగ్గుముఖం పట్టడం వల్లనే లాభాల్లో క్షీణత కనబరిచినట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. నిర్వహణ ఖర్చులు రూ.1,00,649 కోట్ల నుంచి రూ.97,330 కోట్లకు తగ్గాయి. జేఎల్ఆర్ ఆదాయం 5.6 శాతం తగ్గి 6.5 బిలియన్ పౌండ్లకు పడిపోయింది. గత త్రైమాసికంలో సంస్థ ప్యాసింజర్ వాహన విక్రయాలు 6.1 శాతం తగ్గి 1,30,500కు పడిపోయాయి. కమర్షియల్ వాహన అమ్మకాలు కూడా ఏడాది ప్రాతిపదికన 19.6 శాతం తగ్గి 79,800కి తగ్గాయి. ఐటీ సేవల సంస్థ విప్రోలో 1.6 శాతం వాటాను కొనుగోలు చేసింది ప్రైవేట్ ఈక్విటీ సంస్థ ప్రేమ్‌జీ. పూర్తిగా బ్లాక్‌డీల్‌లో జరిగిన ఈ ఒప్పందం విలువ రూ.4,757 కోట్లు. షేరుకు రూ.560 చొప్పున 8,49,54,128 షేర్లను బహిరంగ మార్కెట్లో కొనుగోలు చేసింది. దీంతో విప్రోలో అజీం ప్రేమ్‌జీకి చెందిన ప్రేమ్‌జీ ట్రేడర్ 4.49 కోట్ల షేర్లను కొనుగోలు చేసినట్లు అయింది.




## హైదరాబాద్‌లో పౌల్ట్రీ ఇండియా ఎక్స్‌పో

హైదరాబాద్ మరోసారి పౌల్ట్రీ ఇండియా ఎక్స్‌పోకు వేదికవుతోంది. ఈ నెల 27 నుంచి 29 వరకు హైటెక్స్ ఎగ్జిబిషన్ కాంప్లెక్స్‌లో 'పౌల్ట్రీ ఇండియా ఎక్స్‌పో- 2024' జరగనుంది. హైదరాబాద్‌లో ఈ ఎగ్జిబిషన్ జరగడం వరుసగా ఇది 16వసారి. మూడు రోజుల పాటు జరిగే ఈ ఎక్స్‌పోలో దేశ, విదేశాలకు చెందిన పౌల్ట్రీ పరిశ్రమ కంపెనీలు 400కు పైగా స్టాల్స్ ఏర్పాటు చేయబోతున్నాయి. దీనికి తోడు 35కుపైగా దేశాలకు చెందిన ప్రతినిధులు హాజరవుతారని, ఏటా ఈ ఎక్స్‌పోను నిర్వహించే ఇండియన్ పౌల్ట్రీ ఎక్విపమెంట్ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్ (ఐపీఈఎంఏ) జాతీయ అధ్యక్షుడు ఉదయ సింగ్ బయాస్ విలేకరులతో చెప్పారు. ఎక్స్‌పో ప్రారంభానికి ముందు రోజు 26న నాలెడ్జ్ డే పేరుతో ప్రత్యేక సదస్సు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కొత్తగా పౌల్ట్రీ పరిశ్రమలోకి ప్రవేశించాలనుకునే ఔత్సాహికులకు పౌల్ట్రీ ఇండియా ఎక్స్‌పో చక్కటి వేదిక అన్నారు.

మన దేశ జనాభా ఎదుర్కొంటున్న పోషకాహారలేమి సమస్యను అధిగమించేందుకు చౌక గా లభించే కోడి గుడ్లు చక్కటి ప్రత్యామ్నాయమని విలేకరుల సమావేశంలో పాల్గొన్న వెంకటేశ్వర హేచరీస్ ఉన్నతాధికారి కేజీ ఆనంద్ అన్నారు.



# జాతీయం – అంతర్జాతీయం

## ఎరువుల నిర్వహణలో కేంద్రం వైఫల్యం

న్యూఢిల్లీ: ఎరువుల నిర్వహణలో బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ వైఫల్యాన్ని ఏఐకేఎస్ ఖండించింది. ఎరువుల కొరత, సంక్షోభాన్ని ఆపాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్ర వారం ఏఐకేఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అశోక్ దావలే, విజూ కష్ణన్ ఓ ప్రకటన విడుదల చేశారు. రబీ పంటల విత్తనం గరిష్ట స్థాయికి చేరుకున్నప్పుడు దేశంలోని అనేక ప్రాంతాల్లో తగినంత డి-అమ్మోనియం ఫాస్ఫేట్ (డీఏపీ), ఇతర ఎరువులు అందుబాటులో లేకపోవడంపై కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏఐకేఎస్ తన తీవ్ర నిరసనను వ్యక్తం చేసిందని పేర్కొన్నారు. ముఖ్యమైన ఎరువులు –డీఏపీ అవసరమైనప్పుడు పొందడానికి రైతులు పరుగెత్తుతున్నారని తెలిపారు. డీఏపీ పంపిణీ శాంతి భద్రతల సమస్యగా మారి



హర్యానాలోని చాలా చోట్ల పోలీస్ స్టేషన్‌ల నుంచి విక్రయిస్తున్నారంటే ఎరు వులకు ఏ మేరకు సంక్షోభం ఏర్పడిందో ఊహించు కోవచ్చని తెలిపారు. చాలా చోట్ల మహిళలు, పిల్లలతో సహా రైతులు పెద్ద ఎత్తున క్యూలో నిలబడటం, గంటల తరువాత కూడా చాలా మంది ఖాళీ చేతులతో తిరిగి వెళ్తున్నారని పేర్కొన్నారు. రబీ సీజన్‌కు ప్రణాళిక చేయడంలో ఎన్డీఏ ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని, 2023లో ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు 34.5 లక్షల టన్నులు దిగుమతి కాగా, ఈ ఏడాది అదే కాలంలో 19.7 లక్షల టన్నులు మాత్రమే దిగుమతి అయ్యిందని తెలిపారు. దేశీయంగా ఉత్పత్తి కూడా పడిపోయిందని, 2024 అక్టోబర్ 1న సిఫారసు చేసిన 27–30 లక్షల టన్నులకు గాను కేవలం 15–16 లక్షల టన్నులు స్టాక్‌లో ఉన్నాయని, ఇది అక్టోబరు మధ్య నుండి డిసెంబర్ మధ్యకాలంలో సుమారు 60 లక్షల టన్నుల డిమాండ్‌ను అంచనా వేశారని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన డీఏపీ ఎంఆర్‌పి కంటే దాదాపు రూ.300–రూ.400 అదనంగా చెల్లించాల్సి ఉంటుందని, అంటే 50 కిలోల బ్యాగ్‌కు రూ.1,350 అవుతోందని తెలిపారు.

## ఆమ్‌స్టర్‌డామ్‌లో 'యూదు వ్యతిరేక' అల్లర్లు

ఆమ్‌స్టర్‌డామ్ : గాజాలో ఇజ్రాయిల్ దాష్టీకాల నేపథ్యంలో నెదర్లాండ్స్ రాజధాని ఆమ్‌స్టర్‌డామ్‌లో గురువారం రాత్రి ఒక ఫుట్‌బాల్ మ్యాచ్ తరువాత 'యూదు వ్యతిరేక' అల్లర్లు చెలరేగాయి. ఈ అల్లర్లను నెదర్లాండ్, ఇజ్రాయిల్ ప్రభుత్వాలు ఖండిం చాయి. అల్లర్లకు పాల్పడిన 57 మందిని అరెస్టు చేసినట్లు నెదర్లాండ్స్ పోలీసులు తెలిపారు. గురువారం రాత్రి యూరప్ లీగ్‌లో భాగంగా ఇజ్రాయిల్ ఫుట్‌బాల్ క్లబ్ జట్టు మక్కాబి టెల్–అవీవ్, స్థానిక జట్టు అజాక్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో అజాక్స్ 5–0తో విజయం సాధించింది. మ్యాచ్ తరువాత ఫుట్‌బాల్ స్టేడియం నుంచి బయటకు వస్తున్న మక్కాబి అభిమానులపై ఒక్కసారిగా కొందరు వ్యక్తులు మెరుపుదాడికి పాల్పడ్డారు. తరువాత ఈ దాడులు నగరంలోని మరికొన్ని ప్రాంతాలకు విస్తరించాయి. దాడులను ఖండిస్తున్నామని, విచారణ చేస్తామని నెదర్లాండ్స్ ప్రధానమంత్రి డిక్ షూఫ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



## కెనడాలో ఖలిస్థానీ మద్దతుదారులున్నారు

టొరంటో : కెనడా–భారత్ దేశాల మధ్య దౌత్య సంబంధాలు దెబ్బతిన్న పరిస్థితుల్లో.. వివాదానికి కారణమైన ఖలిస్థానీల గురించి కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో కీలక ప్రకటన చేశారు. ఖలిస్థానీ మద్దతుదారులు కెనడాలో ఉన్నారని అంగీకరించారు. ఒట్టవాలోని పార్లమెంట్ హిల్‌లో ఇండో కెనడియన్లతో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొన్న ఆయన తమ ప్రభుత్వం ఖలిస్థానీ అతివాదులకు స్వర్గధామంగా ఉందని భారత్ చేసిన ఆరోపణలను పరోక్షంగా అంగీకరిస్తూ కెనడాలో ఖలిస్థానీ మద్దతుదారులు ఉన్నమాట వాస్తవమేనని చెప్పారు.

ఇటీవల ట్రూడో చేసిన వ్యాఖ్యలు, ఆరోపణలు కారణంగానే ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు దెబ్బతిన్నాయి. కాగా, ఖలిస్థానీల పట్ల ట్రూడో వైఖరి వారిలో సాధికారిత కల్పిస్తూ, ఆధునిక సిక్కుల్లో భయం పుట్టిస్తున్నదని రెండు రోజుల క్రితం సిక్కు, మాజీ మంత్రి ఉజ్జల్ దోసంజ్ విమర్శించిన సంగతి విదితమే.

## అలీగఢ్ వర్సిటీకి మైనారిటీ హోదా?



న్యూఢిల్లీ: అలీగఢ్ ముస్లిం విశ్వవిద్యాలయం(ఏఎంయూ) మైనార్టీ హోదా అంశంపై సర్వోన్నత న్యాయస్థానం కీలక తీర్పు వెలువరించింది. ఏఎంయూను మైనార్టీ విద్యాసంస్థగా పరిగణించలేమంటూ 1967లో ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పును శుక్రవారం ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం తోసిపుచ్చింది. అయితే, ఈ విద్యాసంస్థకు మైనార్టీ హోదా అర్హత ఉందా? లేదా? అనే అంశాన్ని ముగ్గురు సభ్యుల కొత్త ధర్మాసనం నిర్ణయిస్తుందని వెల్లడించింది. ఈ మేరకు 4–3తో భారత ప్రధాన న్యాయమూర్తి(సీజేఐ) జస్టిన్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం మెజార్టీ తీర్పు వెలువరించింది. ''శాసనం ద్వారా ఏదైనా విద్యాసంస్థ చట్టపరమైన రూపం సంతరించుకుంటే దాన్ని మైనార్టీ విద్యానంస్థగా గుర్తించబోమంటూ అజీజ్ బాషా (1967 తీర్పు) కేసులో వ్యక్తమైన అభిప్రాయాన్ని తోసిపుచ్చుతున్నాం'' అని జస్టిన్ సంజీవ్‌ఖన్నా, జస్టిస్ జె.బి.పార్దీవాలా, జస్టిస్ మనోజ్‌మిశ్రల తరఫున 118 పేజీల తీర్పును రాసిన సీజేఐ జస్టిన్ డి.వై.చంద్రచూడ్ పేర్కొన్నారు. చట్టం ద్వారా ఏర్పడినంత మాత్రాన విద్యాసంస్థ మైనారిటీ హోదా కోల్పోదని అన్నారు. విశ్వవిద్యాలయాన్ని ఎవరు స్థాపించారు.. దాని వెనక ఎవరి ఆలోచనలు ఉన్నాయన్న అంశాన్ని న్యాయస్థానం పరిశీలించాల్సిన అవసరం ఉందని చెప్పారు. మైనారిటీ సమూహమే స్థాపించిందని తేలితే.. రాజ్యాంగంలోని అధికరణం 30 ప్రకారం మైనారిటీ హోదా హక్కును కోరవచ్చని.. ఆ విషయాన్ని తేల్చడానికి తాము త్రిసభ్య ధర్మాసనానికి ఈ అంశాన్ని అప్పగిస్తున్నామని తెలిపారు. ధర్మాసనంలో జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ సతీశ్ చంద్రలు మాత్రం మెజారిటీ తీర్పుతో విభేదించారు. మెజారిటీ తీర్పు ప్రతి ఆఖరి క్షణంలో అందడంపై జస్టిస్ దీపాంకర్ దత్తా అసంతృప్తి వ్యక్తంచేశారు.

## వైట్‌హౌస్ చీఫ్ ఆఫ్ స్టాఫ్‌గా సూసీ వైల్స్

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన ట్రంప్ గురువారం తన మొదటి నియామకం చేపట్టారు. గత మూడేళ్లుగా తనకు ముఖ్యమైన సలహాదారుగా ఉన్న సూసీ వైల్స్‌ను వైట్‌హౌస్ చీఫ్ ఆఫ్ స్టాఫ్‌గా నియమించారు.బహుశా వైట్ హౌస్ చీఫ్ ఆఫ్ స్టాఫ్‌గా విధులు నిర్వహించిన మొదటి మహిళ అమే కావచ్చు. అధ్యక్షుని రోజువారీ కార్యక్రమ షెడ్యూలు రూపొందించడం, అమెరికన్ కాంగ్రెస్ సభ్యులతో సంబంధాలు కలిగి ఉండడం వంటి పనులను ఆమె నిర్వహిస్తారు. "సూసీ తెలివైన, వినూత్న ఆలోచనలు కలిగిన వ్యక్తి అని ట్రంప్ ప్రశంసించారు. అమెరికాను మళ్లీ గొప్పగా మార్చేందుకు సూసీ అవిశ్రాంతంగా కృషి చేస్తూనే ఉంటారు. అమెరికా చరిత్రలో మొట్టమొదటి మహిళా చీఫ్ ఆఫ్ స్టాఫ్‌గా



సూసీని నియమించడం గొప్ప గౌరవం. దేశం గర్వపడేలా ఆమె పని చేస్తారనడంలో ఎటువంటి సందేహం లేదు" అని ట్రంప్ ఒక ప్రకటనలో తెలిపారు. 2016, 2020 ఎన్నికల్లో ట్రంప్ ప్రచార బాధ్యతలను ఆమె విజయవంతంగా నిర్వర్తించారు. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ మళ్లీ విజయం సాధించడంలో ముఖ్య భూమిక పోషించారు. నాలుగు దశాబ్దాలకు పైగా అనుభవం ఉన్న, ఫ్లోరిడాకు చెందిన రాజకీయ నేత సూసీ వైల్స్ ఎక్కువగాతెర వెనుక వుండేందుకే ఇష్టపడతారు.

## దివ్యాంగుల కోసం ఆ ప్రమాణాలు పాటించాల్సిందే

న్యూఢిల్లీ: దివ్యాంగులు బహిరంగ ప్రదేశాలను తేలిగ్గా వినియోగించుకునేలా ఇప్పటికే రూపొందించిన 'తప్పనిసరిగా పాటించాల్సిన ప్రమాణాలను' మూడు నెలల్లో అమలు చేయాలని సుప్రీంకోర్టు శుక్రవారం కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. 2017 డిసెంబరు 15న నాటి కోర్టు తీర్పు అమలులో ఆశించిన పురోగతి లేకపోవడంతో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని జస్టిస్ పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం తాజా ఆదేశాలు జారీ చేసింది. కోర్టు ద్విముఖ వ్యూహాన్ని ప్రత్యేకంగా నొక్కి చెప్పింది. ఇప్పటికే ఉన్న మౌలిక సదుపాయాలను పునరుద్ధరించడం, కొత్తగా చేపట్టే నిర్మాణాలు దివ్యాంగుల అవసరాలకు అనుగుణంగా ఉండేలా చూడాలని సూచించింది. దివ్యాంగుల హక్కుల(ఆర్పీడబ్ల్యూడీ) చట్టంలోని ఓ నిబంధన అమలు క్రమంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని పేర్కొంది. ఇప్పటికే ఉన్న విస్తృత మార్గదర్శకాలకు భిన్నంగా చట్టబద్ధంగా అమలు చేయగల నిర్దిష్ట ప్రమాణాలు రూపొందించాలని ఆదేశించింది. ఈ ప్రమాణాల అభివృద్ధికి హైదరాబాద్ న్యాయ విశ్వవిద్యాలయం నల్సార్‌లోని సెంటర్ ఫర్ డిసేబిలిటీ స్టడీస్ సహకరిస్తుందని పేర్కొంది. రాజీవ్ రతూడి దాఖలు చేసిన ఈ ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని 2025 మార్చి 7కు వాయిదా వేస్తూ తమ ఆదేశాల అమలుపై నివేదిక సమర్పించాలని కేంద్రానికి సుప్రీంకోర్టు సూచించింది.

## మణిపూర్‌లో మళ్లీ మంటలు

ఇంఫాల్ : బిజెపి పాలనలో మణిపూర్ జాతి ఘర్షణలతో రావణకాష్టంలా రగులుతోంది. అక్కడి పరిస్థితి నానాటికీ దిగజారుతోంది. అస్సాంను ఆనుకుని వున్న సరిహద్దు జిల్లా జిరిబామ్‌లోని హమార్ గ్రామంపై సాయుధ మూకలు దాడి చేసి ఓ 31 ఏళ్ల కుకీ మహిళపై కాల్పులు జరిపి, ఆ తర్వాత సజీవ దహనం చేసిన కిరాతక ఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది. కుకీలు నివసించే ఈ గ్రామంపై కొందరు సాయుధ దుండగులు గురువారం రాత్రి 9 గంటల సమయంలో దాడి చేసి బీభత్సం సృష్టించారు. గంట సేపు విచ్చలవిడిగా కాల్పులు జరిపారు. పలు ఇళ్లను తగలబెట్టారు. భయభ్రాంతులైన స్థానికులు ప్రాణాలు అరచేత పెట్టుకుని సమీపంలోని అడవుల్లోకి పరుగులు తీశారు. స్థానిక హెర్మోన్ ద్యూ ఇంగ్లీష్ జూనియర్ హైస్కూలులో టీచర్‌గా పనిచేస్తున్న జో సాంగ్కిమ్‌ను సాయుధులు తుపాకీతో కాల్చివేశారని, అనంతరం సజీవ దహనం చేశారని ఇండిజినస్ ట్రైబల్ లీడర్స్ ఫోరమ్ (ఐటిఎల్ఎఫ్) తెలిపింది. కాల్పుల్లో జో సాంగ్కిమ్ తొడకు గాయమైందని, ఆమెను సజీవంగా ఇంటిలో వేసి తగలబెట్టారని ఆమె భర్త ఎన్‌గర్థన్‌సాంగ్ ఆవేదనతో చెప్పారు. దాడి, విధ్వంసం జరిగిన మాట నిజమేనని , అయితే ఎవరూ చనిపోయినట్లు సమాచారం లేదని, అయినా దీనిపై దర్యాప్తు జరుపుతామని సీనియర్ పోలీస్ అధికారి తెలిపారు. సజీవ దహనానికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో రోజంతా వైరల్ అయింది. కాలిమసైపోయిన మహిళ మృత దేహాన్ని పట్టుకుని కొందరు మహిళలు ప్రదర్శన చేస్తున్న దృశ్యాలు ఆ వీడియోలో స్పష్టంగా కనిపిస్తున్నాయి. మహిళ మృతి చెందిందా అనేది నిర్ధారించేందుకు ఫోరెన్సిక్ నిపుణుల బృందాన్ని గ్రామానికి పంపినట్లు అధికారులు తెలిపారు.

## పాలస్తీనా అధ్యక్షుడితో ట్రంప్ చర్చలు..!

హమాస్– ఇజ్రాయెల్ మధ్య యుద్ధం నేపథ్యంలో గాజాలో అనేక మంది పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోయారు. ఈ క్రమంలో అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్‌తో పాలస్తీనా అధ్యక్షుడు మహమూద్ అబ్బాస్ ఫోన్‌లో సంభాషించారు. ఈక్రమంలో న్యాయమైన సమగ్రశాంతి కోసం పనిచేస్తామని మహ్మద్ పేర్కొన్నట్లు తెలుస్తోంది. ఈమేరకు ఆయన కార్యాలయం ఓ ప్రకటనలో వెల్లడించింది. 'అంతర్జాతీయ నిబంధనల ప్రకారం న్యాయమైన, సమగ్రమైన శాంతిని సాధించేందుకు అధ్యక్షుడు ట్రంప్‌తో కలిసి పనిచేయడానికి అబ్బాస్ సంసిద్ధతను వ్యక్తం చేశారు. అధ్యక్షుడు ట్రంప్ సైతం యుద్ధాన్ని ఆపేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ ప్రాంతంలో శాంతి నెలకొల్పడానికి సంబంధిత పార్టీలతో కలిసి పనిచేస్తానని ట్రంప్ తెలిపారు ' అని కార్యాలయం పేర్కొంది. అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన ట్రంప్‌నకు ఈ సందర్భంగా అబ్బాస్ అభినందనలు తెలిపినట్లు వెల్లడించింది. గతేడాది అక్టోబరు 7న ఇజ్రాయెల్‌పై హమాస్ మిలిటెంట్లు విరుచుకుపడ్డారు. ఈ దాడుల్లో 1200 మంది మృతి చెందగా.. 250 మందిని మిలిటెంట్లు బందీలుగా తీసుకెళ్లారు. దీనికి ప్రతిస్పందనగా గాజాలోని పాలస్తీనియన్లపై టెల్‌అవీవ్ విరుచుకుపడింది. ఇప్పటివరకు 43 వేల మందికి పైగా పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోయారు. మరోవైపు ట్రంప్ తన అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో శాంతి స్థాపనకు కృషి చేస్తానని, యుద్ధాన్ని వారం రోజుల్లో ఆపేస్తానని హామీ ఇచ్చారు.

## మహిళల దుస్తుల కొలతలు పురుషులు తీసుకోవద్దు

లక్నో : ఉత్తరప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ కొన్ని కీలక ప్రతిపాదనలు చేసింది. మహిళల దుస్తుల కొలతలను పురుష టైలర్లు తీసుకోకూడదని, అమ్మాయిల శిరోజాలను కత్తిరించే పనులు కూడా చేయకూడదని ప్రతిపాదించింది. ఈ వివరాలను మహిళా కమిషన్ సభ్యురాలు హిమానీ అగర్వాల్ వెల్లడించారు. ఇటీవల జరిగిన సమావేశంలో కమిషన్ ఈ ప్రతిపాదనలు చేసినట్లు తెలిపారు. ఇలాంటి వృత్తుల్లో ఉన్న పురుషులు అమ్మాయిలను అసభ్యంగా తాకుతూ వేధించేందుకు ప్రయత్నించే అవకాశాలున్నందు వల్లే ఈ ప్రతిపాదనలు చేసినట్లు చెప్పారు. ఈ పనులను మహిళలే చేయాలన్నారు. ఈ ప్రాంతాల్లో సీసీ కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. జిమ్, యోగా సెంటర్లలో అమ్మాయిలకు మహిళా ట్రైనర్లే ఉండాలని, జిమ్‌లను తప్పనిసరిగా వెరిఫికేషన్ చేయాలని ప్రతిపాదించినట్లు చెప్పారు. స్కూల్



బస్సుల్లో తప్పనిసరిగా మహిళా ఆయా లేదా ఉపాధ్యాయిని ఉండాలని, డ్రామా ఆర్ట్ సెంటర్లలో అమ్మాయిలకు మహిళా డ్యాన్స్ టీచర్లను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించినట్లు చెప్పారు. మహిళల వస్తువులను విక్రయించే దుకాణాల్లో తప్పనిసరిగా మహిళా సిబ్బందే ఉండాలని ప్రతిపాదించినట్లు తెలిపారు. తమ ప్రతిపాదనలను త్వరలో రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పిస్తామని, ఈ నిబంధనలను కఠినంగా అమలు చేసేందుకు చట్టం తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరతామని పేర్కొన్నారు.

## 'జల్, జంగల్, జమీన్' దోపిడీకి బీజేపీ కుట్ర



రాంచీ: గిరిజనుల నుంచి జల్, జంగల్, జమీన్ (నీరు, అడవి, భూమి)ను దోచుకునేందుకు బీజేపీ కుట్ర పన్నుతోందని కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. జార?ండ్ ఎన్నికలను ఇండియా బ్లాక్, బీజేపీ, ఆర్ఎస్ఎస్‌ల మధ్య సైద్ధాంతిక పోరుగా అభివర్ణించారు. శుక్రవారం సిమ్‌దేగా నియోజకవర్గంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి, అడవి, నీరు కాషాయపార్టీ, ఆర్ఎస్ఎస్, పెట్టుబడిదారులకు చెందినవని బీజేపీ భావిస్తోందన్నారు. అందుకే ప్రధాని మోడీ మిమ్మల్ని వనవాసీ అని పిలుస్తున్నారని అన్నారు. అభివృద్ధి పేరుతో గిరిజనుల భూములను లాక్కోవాలని బీజేపీ చూస్తోందని మండిపడ్డారు. రాజ్యాంగంపై నిరంతరం దాడి జరుగుతోందని, రాజ్యాంగాన్ని రక్షించేందుకు ఇండియా బ్లాక్ యత్నిస్తోందని అన్నారు. నోట్ల రద్దు చేసి ఎనిమిదేండ్లయినా ఇంకా నగదు చలామణి అవుతుందని వివరించారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే కులగణన చేపడతామని, రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని తొలగిస్తామని అన్నారు. అయితే అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటన తర్వాత జార?ండ్‌లో రాహుల్ పర్యటన ఇది రెండోసారి.

## బ్రెజిల్ విమానాశ్రయంలో సాయుధుల కాల్పులు..

బ్రెజిల్‌లోని సావో పాలో అంతర్జాతీయ విమానాశ్రయంలో సాయుధులు కాల్పులు జరపడంతో ఓ వ్యాపారవేత్త ప్రాణాలు కోల్పోయారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. బ్రెజిల్‌కు చెందిన ఆంటోనియో వినిసియస్ లోపెస్ గ్రిట్జ్‌బాచ్ అనే వ్యాపారవేత్త గ్వారుల్‌హోస్‌లోని సావో పాలో అంతర్జాతీయ విమానాశ్రయంలోని టెర్మినల్ 2 వెలుపల ఉన్నారు. అదే సమయంలో అక్కడే ఉన్న ఓ కారు నుంచి కొందరు సాయుధులు బయటకు వచ్చి వ్యాపారవేత్తపై కాల్పులకు తెగబడ్డారు. ఈ దాడిలో అతను మృతిచెందగా, మరో ముగ్గురు వ్యక్తులు గాయపడ్డారు. గ్రిట్జ్‌బాచ్‌కు ఫస్ట్ క్యాపిటల్ కమాండ్ (పీసీసీ) అనే ఇంటర్నేషనల్ క్రిమినల్ గ్రూప్ నుంచి హత్య బెదిరింపులు వచ్చినట్లు తమ దర్యాప్తులో వెల్లడైందని పోలీసులు పేర్కొన్నారు. కాగా ఆ వ్యాపారవేత్తపై పలు మనీలాండరింగ్ ఆరోపణలు కూడా ఉన్నట్లు తేలిందన్నారు. తదుపరి విచారణ కొనసాగుతోందన్నారు. 1993 ఆగష్టులో స్థాపించిన ఫస్ట్ క్యాపిటల్ కమాండ్ (పీసీసీ) అనే ఇంటర్నేషనల్ క్రిమినల్ గ్రూప్‌నకు బ్రెజిల్‌లో అత్యంత భయంకరమైన గ్యాంగ్‌స్టర్ గ్రూప్‌గా పేరుంది. ఇది మాదకద్రవ్యాల మార్కెట్‌లు, స్మగ్లింగ్ మార్గాలు, సాయుధ దోపిడీలు వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతోంది. ఇందులో దాదాపు 10వేల మంది పని చేస్తున్నట్లు సమాచారం. బ్రెజిల్‌కు పొరుగునున్న పరాగ్వే, దక్షిణ అమెరికా వంటి దేశాల్లోనూ ఈ గ్రూప్ ప్రభావం ఉంది. అంతేకాకుండా బొలీవియన్ కొకైన్ ఉత్పత్తిదారులు, ఇటాలియన్ మాఫియాలకు చెందినవారితో వ్యాపారం చేస్తూ బాంబు దాడులు, హత్యలకు పాల్పడుతున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

## ట్రంప్‌నకు పాక్ ప్రధాని ఎక్స్‌లో అభినందనలు..

తాజాగా అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్‌నకు పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ అభినందనలు తెలిపారు. అయితే, ఆయన ఎక్స్ వేదికగా ఈ సందేశం ఇవ్వడం చర్చనీయాంశమైంది. ప్రస్తుతం పాక్‌లో ఈ సామాజిక మాధ్యమంపై నిషేధం కొనసాగుతున్న వేళ.. ప్రధానే 'ఎక్స్'ను వినియోగించడం గమనార్హం. దీంతో నెట్టింట ఆయనపై వ్యంగ్యాస్త్రాలు వ్యక్తమవుతున్నాయి. అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ గెలిచిన తర్వాత షెహబాజ్ ఈ పోస్ట్ చేశారు. అందులో 'రెండోసారి చరిత్రాత్మక విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్‌నకు అభినందనలు. పాకిస్థాన్– అమెరికా భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి రాబోయే పాలకులతో కలిసి పనిచేసేందుకు ఎదురుచూస్తున్నాను' అని రాసుకొచ్చారు.

అయితే ఈ పోస్ట్‌కు మైక్రోబ్లాగింగ్ సైట్ 'కమ్యూనిటీ నోట్స్'ను యాడ్ చేసింది. అందులో ప్రధాని షెహబాజ్ పాక్‌లో 'ఎక్స్'ను నిషేధించిన విషయాన్ని



గుర్తుచేసింది. వీపీఎన్‌ను ఉపయోగించి ప్రధాని ఎక్స్‌ను యాక్సెస్ చేసినట్లు పేర్కొంది. దీంతో ఈ పోస్ట్ కాస్తా నెట్టింట వైరల్‌గా మారింది. ఈ క్రమంలోనే ఆయనపై పలువురు నెటిజన్లు విమర్శలు గుప్పిస్తున్నారు. ఎక్స్‌ను పునరుద్ధరించకుండా దేశ ప్రధానే దాన్ని వినియోగించడం ఏంటని కొందరు ప్రశ్నిస్తున్నారు. ఈ ఏడాది ప్రారంభంలో జాతీయ భద్రతా కారణాల దృష్ట్యా సామాజిక మాధ్యమం ఎక్స్‌ను పాకిస్థాన్ నిషేధిస్తున్నట్లు ఆ దేశ సమాచార మంత్రి ప్రకటించారు. బలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీకి చెందిన ఉగ్రవాదులు తమ దేశ వ్యతిరేక కార్యకలాపాలను వ్యాప్తి చేసేందుకు ఈ మాధ్యమాన్ని ఉపయోగిస్తున్నట్లు ఆరోపించారు.



# చక్కని ఆరోగ్యం

## కరోనా వ్యాక్సిన్ విషయమై శుభవార్త చెప్పిన భారత్ బయోటెక్



గత కొన్ని నెలలుగా ప్రపంచాన్ని వణికిస్తున్న ప్రాణాంతక కరోనా వైరస్ వ్యాక్సిన్ విషయమై ఫార్మా దిగ్గజ సంస్థ భారత్ బయోటెక్ గుడ్ న్యూస్ అందించింది. ఈ కంపెనీ రూపొందిస్తున్న కరోనా వ్యాక్సిన్ (అనీలజీలీతిని)ను అనుకున్న సమయానికంటే ముందుగానే అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపింది. భారత వైద్య పరిశోధన మండలి (ఎఅఓఖీ)తో కలిసి భారత్ బయోటెక్ 'కొవాగ్జిన్' టీకాను అభివృద్ధి చేస్తున్న సంగతి తెలిసిందే. వచ్చే ఏడాది మార్చి తర్వాతే ఈ వ్యాక్సిన్ అందుబాటులోకి వస్తుందని కొన్ని రోజుల కిందట కంపెనీ ఓ ప్రకటనలో తెలిపింది. కరోనా యోధులకే ముందుగా టీకా అందించనున్నట్లు పేర్కొంది. అయితే.. అంతకంటే ముందుగా ఫిబ్రవరిలోనే వ్యాక్సిన్ విడుదలయ్యే అవకాశం ఉందని ఐసీఎంఆర్ సీనియర్ శాస్త్రవేత్త రజనీకాంత్ గురువారం (నవంబర్ 5) అన్నారు. కొవిడ్–19 టాస్క్‌ఫోర్స్ సభ్యుడైన ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

కొవాగ్జిన్‌కు సంబంధించి ఇప్పటికే రెండు దశల ప్రయోగాలు విజయవంతంగా పూర్తయ్యాయి. మూడో దశ ప్రయోగాలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. వీటికి ఐసీఎంఆర్ అనుమతి లభించింది. దేశంలోని 13 నుంచి 14 రాష్ట్రాల్లో సుమారు 25 నుంచి 30 ప్రాంతాల్లో వ్యాక్సిన్ ప్రయోగాలు జరిపేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు భారత్ బయోటెక్ తెలిపింది. కొవాగ్జిన్ సమర్థంగా పనిచేస్తోందని, వచ్చే ఏడాది ఫిబ్రవరి లేదా మార్చిలోనే అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని రజనీకాంత్ పేర్కొన్నారు. మొదటి, రెండో దశ ప్రయోగాల్లో, జంతువులపై జరిపిన ప్రయోగాల్లో వ్యాక్సిన్ సమర్థంగా పనిచేసిందని రజనీకాంత్ తెలిపారు.

అయితే.. మూడో దశ ఫలితాలు పూర్తి కాకుండా 100 శాతం కచ్చితంగా పనిచేస్తుందని చెప్పలేమన్నారు. వ్యాక్సిన్ అత్యవసర వినియోగంపై కేంద్ర ప్రభుత్వం కూడా ఆలోచన చేస్తోందని రజనీకాంత్ తెలిపారు. మూడో దశ ప్రయోగాలు కాకముందే టీకా అందజేస్తారా అనే ప్రశ్నకు ఆయన బదులిస్తూ.. ఆ అంశంపై ఐసీఎంఆర్ నిర్ణయం తీసుకుంటుందన్నారు. వ్యాక్సిన్ అత్యవసర వినియోగం అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నామని ఇటీవల కేంద్ర ఆరోగ్య మంత్రి హర్షవర్ధన్ కూడా తెలిపారు.

## ఆరోగ్యమైన దంతాలు కోసం పసుపుని వాడండి



అందంగా ఉండాలంటే ముఖం ఒక్కటే సౌందర్యంగా ఉంటే సరిపోదు. ముఖంతో పాటు అందమైన చిరునవ్వు కావాలి. అందమైన చిరునవ్వు కావాలంటే ఆరోగ్యవంతమైన పళ్ళు ఉండాలి. ఇక బలమైనా, ఆరోగ్యకరమైన పళ్ళకి కావాల్సిన కాల్షియం, మెగ్నీషియం, సెలీనియం, విటమిన్ సీ అన్నీ పసుపులో ఉన్నాయి. ఇందులో ఉండే యాంటీ-ఇన్ఫ్లమేటరీ. యాంటీ–బాక్టీరియల్ ప్రాపర్టీస్ ఓరల్ ప్రాబ్లంస్ నించి రిలీఫ్ ని ఇస్తాయి.

పసుపు తో డైరెక్ట్ గా అలాగే కానీ, లేదా ఇంకొన్ని పదార్థాలు కలిపి కానీ వాడచ్చు. నాలుగు టేబుల్ స్పూన్ల పసుపులో రెండు టీ స్పూన్ల బేకింగ్ సోడా, మూడు టేబుల్ స్పూన్ల కోకోనట్ ఆయిల్ కలపండి.

ఈ మిశ్రమం లో బ్రష్ ముంచి ఒకటి రెండు నిమిషాలు మృదువుగా బ్రష్ చేయండి. తరువాత కరిగించిన కొబ్బరి నూనె ని నోట్లో వేసుకుని ఒక నిమిషం పాటూ పుక్కిలించండి. ఇప్పుడు మౌత్ వాష్ చేసేసుకోండి. మొదటి వారం ఇలా చాలా సార్లు చేసి, తర్వాతా వారానికి ఒకటి, రెండు సార్లు చేయండి. అర గ్లాసు మంచి నీటిలో అర టీ స్పూన్ పసుపు వేసి కలపండి.

ఈ మిశ్రమం తో ఒక నిమిషం పాటూ పుక్కిలించి ఉమ్మేయండి. ఆ తరువాత మామూలు నీటితో మౌత్ వాష్ చేసుకోండి. ఇలా రోజూ చేయవచ్చు. పసుపు కొమ్ముని కొద్ది నిమిషాలు వేయించండి. ఇప్పుడు దాన్ని మెత్తగా పొడి చేయండి. అందులో నిమ్మ రసం, ఉప్పు కలపండి. ఈ పేస్ట్ ని పళ్ళ మీద అప్లై చేసి కొద్ది నిమిషాలు అలాగే వదిలేయండి. మౌత్ వాష్ చేసేయండి. వారంలో మూడు సార్లు ఇలా చేయండి.

## చుండ్రుతో ఇబ్బంది పడే ఆడవాళ్లకు

### –నిమ్మకాయను ఇలా ఉపయోగించి చుడండి.. !!



ఈ కాలంలో చాలామంది ఆడవాళ్లు ఎదుర్కొనే ప్రధాన సమస్య చుండ్రు. ఈ చుండ్రుకు మీరు చికిత్స చేయకపోతే, ఇది మీ జుట్టును శాశ్వతంగా దెబ్బతీస్తుంది. జుట్టు రాలడానికి చుండ్రు కూడా ఒక కారణమని గుర్తుంచుకోండి. అంతేకాకుండా చుండ్రు ఎక్కువగా ఉంటే ముఖం మీద మొటిమలు వచ్చే అవకాశాలు కూడా ఎక్కువగా ఉన్నాయి.

తలలో చుండ్రు కనక ఉన్నట్లయితే దురద, చికాకు పుడుతుంది. తలపై చుండ్రు తీవ్రమైన దురదతో ఉంటుంది. దురద మీ జుట్టు యొక్క మూలాలను దెబ్బతీస్తుంది. తద్వారా జుట్టు రాలడానికి దారితీస్తుంది. చుండ్రును నివారించడానికి ఈ రోజు మార్కెట్లో చాలా ఉత్పత్తులు ఉన్నాయి. అయితే బయట దొరికే ఉత్పత్తుల్లో రసాయనాలు వాడుతున్నారు ఉంటారు. వీటివలన సైడ్ ఎఫెక్ట్స్ వస్తూ ఉంటాయి. అందుకని చుండ్రు తగ్గడానికి ఇంటి నివారణగా నిమ్మకాయను ఉపయోగించవచ్చు.

చుండ్రుకు వ్యతిరేకంగా నిమ్మకాయ సమర్థవంతమైన నివారణ అని ఆయుర్వేదం చాలా కాలంగా చెప్పబడింది. నిమ్మకాయలో ఉన్న సిట్రిక్ యాసిడ్ జుట్టు మూలాల స్థాయి నుండి చుండ్రును నివారించడానికి సహాయపడుతుంది. మరోవైపు, నిమ్మకాయ యొక్క బలమైన యాంటీమైక్రోబయల్ లక్షణాలు మీ నెత్తిమీద సంభవించే ఫంగల్ చర్యను కూడా నివారిస్తాయి. చుండ్రును నియంత్రించడానికి మీరు వివిధ రకాల నిమ్మకాయలను ఉపయోగించవచ్చు.

చుండ్రును తొలగించడానికి నిమ్మకాయను ఎలా ఉపయోగించవచ్చో చూద్దాం. నిమ్మకాయతో గూస్బెర్రీని ఉపయోగించడం మీ సమస్యలకు గొప్ప పరిష్కారం. నిమ్మ, గూస్బెర్రీ యొక్క సిట్రస్ లక్షణాలు చనిపోయిన కణాల ఏర్పాటును తగ్గించటానికి సహాయపడతాయి.

అదనంగా, అవి మూలాలను పోషిస్తాయి. మీ నీరసమైన జుట్టుకు సహజమైన కాంతిని ఇస్తాయి. అలాగే నిమ్మకాయ, పెరుగు చుండ్రుతో కలిపి మీకు ఉత్తమమైన జుట్టును ఇవ్వవచ్చు.

ఈ సహజ ఎంజైములు, ఆమ్లాలు చుండ్రును తొలగించడానికి సహాయపడతాయి. మీ జుట్టు సమస్యలకు నిమ్మ, తేనె మిశ్రమం అంతిమ సమాధానం. తేనె యొక్క శోథ నిరోధక శక్తి, యాంటీమైక్రోబయల్ సమ్మేళనాలు చర్మం కింద శిలీంధ్ర కార్యకలాపాలను నిరోధిస్తాయి. ఒక టీస్పూన్ నిమ్మకాయ నీటిలో మూడు టేబుల్ స్పూన్ల తేనె కలపండి. వాటిని బాగా కలపండి. మీ నెత్తిపై 20 నిమిషాలు వర్తించండి. తరువాత తేలికపాటి షాంపూతో శుభ్రం చేసుకోండి. ఉత్తమ ఫలితాల కోసం, ఈ మిశ్రమాన్ని ప్రతి 3–4 రోజులకు ఒకసారి మీ జుట్టుకు వర్తించండి. జుట్టు ఆరోగ్యానికి గుడ్ల వాడకం చాలా కాలంగా ప్రాచుర్యం పొందింది. మీ నెత్తికి ఒక టేబుల్ స్పూన్ నిమ్మరసం, గుడ్లు వేయడం వల్ల నెత్తికి మాత్రమే కాకుండా మొత్తం జుట్టుకు కూడా అద్భుతమైన మార్పులు వస్తాయి.

## జామపండును ఈ సమయంలో తింటే 100 రోగాలకు చెక్..!



జామపండ్లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. జామపండే కదా అని తేలికగా తీసిపారేసే వారు.. ఈ ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే రోజుకు ఒకటైనా తీసుకుంటారు. ఈ జామపండును ఉదయం తీసుకుంటే దాదాపు 100 అనారోగ్యాలకు చెక్ పెట్టొచ్చు. జామ పేదవాడి యాపిల్‌గా పేరుపొందింది. ఈ పండును ప్రతిరోజూ తీసుకోడం వల్ల థైరాయిడ్ నుంచి విముక్తి పొందవచ్చు. ఇందులో ముఖ్యంగా విటమిన్–సి పుష్కలంగా ఉంటుంది. విటమిన్–సి లోపం కారణంగా సంభవించే వ్యాధులను జామపండు నయం చేస్తుంది. జామను తింటే థైరాయిడ్ దరి చేరదు. జామలో చాలా శక్తిమంతమైన యాంటీ ఆక్సిడెంట్లు ఉన్నాయి. ఇవి చర్మ ఆరోగ్యాన్ని కాపాడుతాయి. జామకాయ రోజూ ఒకటి తింటే చాలు చర్మం ముడతలు పడకుండా ఉంటుంది. 4. కంటి చూపును మెరుగుపరచడంలోనూ జామ పండు ఎంతో మేలు చేస్తుంది. అలాగే జామపండులో పీచు పదార్థాలు ఎక్కువ, పిండి పదార్థాలు తక్కువగా ఉంటాయి. ఇది ఒకటి తింటే చాలు కడుపు నిండుగా అనిపిస్తుంది. జామపండు చెడు కొవ్వును తగ్గించడంతో పాటు బరువును నియంత్రిస్తుందని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. జామపండులోని ఉండే మరో అద్భుతమైన గుణం ఏంటంటే. ఈ పండు కాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఈ పండు క్యాన్సర్ కణాల అభివృద్ధిని తగ్గించేందుకు గొప్ప ఔషధంగా పని చేస్తుంది. జామ పండులో ఉండే లైకోపీన్, క్వెర్సెటిన్, విటమిన్ సి, ఇతర పాలీఫెనాల్స్ శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లుగా పనిచేస్తాయి. ఇవి శరీరంలో ఉత్పత్తి అయ్యే ఫ్రీ రాడికల్స్‌ను తగ్గిస్తాయి. అంతేకాకుండా కాన్సర్ కణాల పెరుగుదలను నివారించడంలో కూడా ఇది సాయపడుతుంది. జామ పండు ప్రోస్టేట్ కాన్సర్, రొమ్ము కాన్సర్ కణాల పెరుగుదలను నిరోధిస్తుంది. ఇందులోని పోషకాలు సంతాన సమస్యలను దూరం చేస్తాయి. ఇది సంతానోత్పత్తిని ప్రోత్సహించడంలో సహాయపడుతుంది. పొటాషియం బీపీని కంట్రోల్‌లో ఉంచుతుంది. ఈ పండులో నీటి శాతం ఎక్కువగా వుంటుంది. ఇది మన చర్మాన్ని హైడ్రేట్‌గా ఉంచడానికి సహాయపడుతుంది. అంతేకాకుండా.. అనేక దంత సమస్యలను నివారిస్తుందని ఆయుర్వేద నిపుణులు సూచిస్తున్నారు.


## తేనె ఇలా వాడితే ఆ సమస్యలు అన్ని దూరం



చలికాలం ప్రారంభం అయిపోయింది ఈ చలికాలంలో తేమఎక్కువగా ఉంటుంది అంతేకాకుండా రోగనిరోధక వ్యవస్థ బలహీనంగా అయ్యి దగ్గు జలుబు గొంతు నొప్పి వంటి సమస్యలు ఎక్కువగా వస్తుంటాయి ఈ సమస్య వచ్చినప్పుడు తేనె చాలా అద్భుతంగా పనిచేస్తుంది తేనె లో ఎన్నో పోషకాలు ఉన్నాయి తేనె వాడేటప్పుడు కల్తీ లేకుండా చూసుకోవాలి ఆర్గానిక్ తేనె అయితే చాలా మంచిది తేనెలో వుండే యాంటిబయాటిక్స్ దగ్గు జలుబును తగ్గించడంలో చాలా ఎఫెక్టివ్ గా పనిచేస్తాయి జలుబు దగ్గు ఉన్నప్పుడు ఒక స్పూన్ అల్లం రసం లో ఒక స్పూన్ తేనె కలిపి తీసుకుంటే దగ్గు జలుబు తగ్గడమే కాకుండా గొంతు నొప్పి కూడా తగ్గిపోతుంది. ఒక స్పూన్ తేనెలో చిటికెడు

దాల్చిన చెక్క పొడి కలిపి తీసుకున్న మంచి ఫలితం కనబడుతుంది నిద్రలేమి సమస్యతో బాధపడేవారికి తేనె చాలా మంచి సహాయం చేస్తుందని చెప్పవచ్చు రాత్రి పడుకోవడానికి ముందు ఒక గ్లాసు గోరువెచ్చని నీటిలో ఒక స్పూన్ తేనె కలిపి తాగితే మంచి నిద్ర పడుతుంది బరువు తగ్గడానికి కూడా తేనె సహాయపడుతుంది అదే బరువు తగ్గడానికి అయితే ఉదయం సమయంలో గోరువెచ్చని నీటిలో తేనె కలుపుకొని తాగాలి ఏది ఏమైనా ఈ చలి కాలంలో మన ఆరోగ్యానికి తేనె చాలా బాగా సహాయపడుతుంది

## దేవుని కారుణ్యాన్ని పొందిన మోషే!!



దైవజనుడైన మోషే కారణజన్ముడు. కాని లోకపరంగా ఆలోచిస్తే ఒంటరితనానికి నిర్వచనంగా బతికాడు. తల్లి ఒడిలో వెచ్చగా గడపాల్సిన పసితనాన్ని నైలు నదిలో, ఒక జమ్ముపెట్టెలో ఒంటరిగా గడిపాడు. ఫరో కుమార్తె తీసుకెళ్లి రాజభవనంలో పెంచినా, అక్కడా తనవాళ్లెవరూ లేని ఒంటరితనమే నలభై ఏళ్ళ పాటు మోషేను వెంటాడింది. తన వాళ్ళనుకొని హెబ్రీయుల వద్దకు వెళ్తే వాళ్ళతణ్ణి ఈసడించి మరింత ఒంటరి వాణ్ణి చేశారు. ప్రాణభయంతో మిద్యాను అరణ్యానికి పారిపోయి, అక్కడ తనకు పిల్లనిచ్చిన మామతో మందలు మేపుతూ, తన జీవితానికంటూ ఒక గమ్యం, లక్ష్యం, అర్థం కనబడని పరిస్థితుల్లో మోషే మరో నలభై ఏళ్ళు గడిపాడు. అలా ఎనభై ఏళ్ళు నిండిన పండు వృద్ధుడై జీవితాంతంలో తానిక ప్రజలకు కాని, తన దేవునికి కాని చేయగలిగిందేమీ లేదనుకొని తీవ్ర నిస్పృహకు, తీరని ఒంటరి భావనకు లోనైన దశలో మోషే రాసిన 90వ కీర్తన, బైబిల్‌లోని 150 కీర్తనల్లోకెల్లా అత్యంత ప్రాచీనమైనది.

ఎంతో ప్రతిభ కలిగి, దేవునిలో అత్యున్నతంగా ఎదిగి కూడా, దేవుడు తన ద్వారా ఏం చెయ్యాలనుకొంటున్నాడో తెలియని పరిస్థితుల్లో, అదిక తన జీవిత చరమాంకమనుకొని 'మా ఆయుష్కాలం డెబ్బై సంవత్సరాలు, అధికబలముంటే ఎనభై సంవత్సరాలు' అని ఆ కీర్తనలో మోషే పాడుకున్నాడు (కీర్తన 90:10). అయితే దేవుడతని ఆలోచనలు తారుమారు చేస్తూ, హోరేబు కొండమీద ఒక మండే పొద ద్వారా ప్రత్యక్షమై 'ఇది నీ జీవితానికి అంతం కాదు, ఆరంభం' అన్నట్టుగా తన దర్శనాన్నిచ్చాడు. తన ప్రజల్ని దాస్య విముక్తులను చేసి, ఐగుప్తు నుండి వాగ్దాన దేశానికి నడిపించే అత్యంత ఆశీర్వాదకరమైన పరిచర్యను మోషేకు అప్పగించాడు. ఆ నలభై ఏళ్ల పరిచర్యతో మోషే జీవితానికి సాఫల్యత, సార్థకత లభించి, తాననుకున్నట్టుగా 80 ఏళ్లకు కాక, 120 ఏళ్లకు విజయవంతంగా జీవితాన్ని ముగించుకున్నాడు.

దేవునికున్న అత్యంత విశేషమైన లక్షణాల్లో ఒకటి 'ఆయన ఆశ్చర్యకరుడు' అన్నది (యెషయా 9:6). మానవాళిని, లోకాన్ని ఆశ్చర్యపర్చడంలో దేవుని మించిన వారు లేరు. కరోనావైరస్ లోకాంతానికి సూచన అంటూ హడావుడి చేస్తున్నారు. చర్చిల్లో, విశ్వాసుల్లో నాణ్యత, పరిపక్వత, నిబద్ధత తగ్గి, మాలిన్యం, రాజకీయాలు, ప్రచారాలు, ధనమోహం, వేషధారణ, ఆడంబరాలు, అహంకారం పెచ్చరిల్లి, దేవుని స్థానాన్ని అవి ఆక్రమించిన పరిస్థితుల్లో, కరోనావైరస్ ఒక ప్రమాద ఘంటిక!! కరోనావైరస్ ఈ అవలక్షణాలన్నింటినీ అంతం చెయ్యాలి, అంతం చేస్తోంది కూడా. పది నెలలుగా చర్చిలు నడవడం లేదు, మొన్నటిదాకా దేవుని స్థానాన్ని చర్చి తీసేసుకుంటే, కరోనావైరస్ విశ్వాసుల్ని ఇపుడు మళ్ళీ దేవుని పాదాల వద్దకు తెచ్చింది. మనిషి ఆలోచనల్ని తారుమారు చేసి, ఆయన తన పద్ధతిలో తన ప్రణాళికల్ని అమలు చేసి ఆశ్చర్యపరిచే దేవుడని మరోసారి రుజువైంది. తాను మహా అయితే 80 ఏళ్ళు బతుకుతానేమో అని మోషే అనుకుంటే, దేవుడతనికి 120 ఏళ్ళ ఆయుష్షునివ్వడమేకాక, జీవితంలోని అతని చివరి దశను అద్భుతమైన పరిచర్యతో నింపి దేవుడతణ్ణి ఆశ్చర్యపరిచాడు.

తననాశ్రయించిన ఎవరి జీవితాన్నైనా అనూహ్యమైన ఆశీర్వాదాలతో నింపి, అంతాన్ని ఆరంభంగా, ఆనంద సముద్రంగా మార్చగల సమర్థుడు దేవుడు. నెల్సన్ మండేలా 27 ఏళ్ళు దుర్భరమైన ఏకాంత కారాగారావాసాన్ని గడిపినా, అతని దీక్ష, దర్శనం మసకబారలేదు. మనసుని పిండి పిప్పి చేసే ఏకాంతంలోనూ దేవుడే తనతోపాటు ఉండి జైల్లో తాను బలహీనపడకుండా కాపాడాడని తనకు అత్యంత సన్నిహితుడైన మెథడిస్ట్ బిషప్ పుంవలానాకు జైలు నుండి రాసిన ఒక లేఖలో మండేలా పేర్కొన్నాడు. అయితే తన క్రైస్తవ సాక్ష్యాన్ని బహిరంగం చేసి ప్రజల్లో రాజకీయవిభేదాలకు కారణం కావడం కన్నా, ఆ విశ్వాసాన్ని తనకు, తన దేవునికి మధ్య గల అత్యంత అపురూపమైన బంధంగా దాచుకోవడమే తనకిష్టమని కూడా ఆయన ఆ లేఖలో పేర్కొన్నాడు. సంకుచితత్వానికి మారుపేరైన డాంబిక క్రైస్తవులకు ఈ మార్మికత అర్థం కాదు. దుర్భరమైన జైలుజీవితం నేపథ్యంలో కూడా దక్షిణాఫ్రికా అధ్యక్షుడుగా ఆయన అందించినసేవల్లో అణువణువునా క్రైస్తవ క్షమ, ప్రేమా సౌరభమే గుబాళిస్తుంది. తనను ఆశ్రయించిన వారికెవరికైనా జీవనసార్థకతను, సాఫల్యాన్నివ్వడానికి దేవుడు ఏ దశలోనైనా సిద్ధమే.

## చిత్తానుసారం ఫలం



కేతుమాల వర్షంలో సత్యకేతుడు, ధర్మకేతుడు, కామ్యకేతుడు అనే ముగ్గురు అన్నదమ్ములు ఉండేవారు. ముగ్గురూ తమ విద్యాభ్యాసం పూర్తికాగానే గురువుగారి ఆశీస్సులతో సాధనా మార్గంలో ప్రవేశించారు. ఇంటికి వెళ్లకుండా దగ్గరలో ఉన్న విపుల పర్వత శ్రేణిలోని సితోద సరస్సు ప్రాంతానికి చేరుకున్నారు. ఆ ప్రదేశంలో ఎత్తైన మహా వృక్షాలుండేవి. వాటిలో ఒక విశాలమైన వృక్షం ఈ అన్నదమ్ములు ముగ్గురికీ నివాసంగా కుదిరింది. ఆ చెట్టుకు మూడువైపులా మూడు గుహల వంటి తొర్రలలో వారు నివాసం ఏర్పరచుకున్నారు. సంవత్సర దీక్ష తీసుకుని శివుని గురించి తపస్సు చేయడం మొదలు పెట్టారు. అయితే వారి తపస్సు మొదలైన తొలి వారం నుంచి చెట్టుపైనున్న కొమ్మల నుంచి బంగారపు రాశులు తునకలు తునకలుగా వారి ముందు పడుతున్నాయి.

చెట్టు పైన ఉన్న భేరుండ పక్షులు సమీప వనాల నుంచి మిగుల ముగ్గిన సువర్ణవృక్ష ఫలాలను తెచ్చి తినే సమయంలో రాలుతున్నతునకలవి. సత్యకేతుడు ప్రతి రోజూ అలా పడిన బంగారాన్ని అంతటినీ పోగుచేసి, దూరంగా పారబోసి వచ్చేవాడు. అతనికి మనసులో ఎప్పుడూ శివుని దివ్య స్వరూపమే కనబడుతుండేది. ధర్మకేతుడు తనముందు పడిన బంగారాన్ని పోగుచేసి వారానికి ఒకసారి సమీపంలో ఉన్న గ్రామాలకు వెళ్లి ఆ గ్రామస్థులకు దానం చేసి వస్తుండేవాడు. వారి ఉద్ధరణకు తాను ఏదో చేయాలి అనుకునే వాడు. కామ్యకేతుడు తానున్న గుహను అలా పడిన తునకలతో నింపుతున్నాడు. రోజులు నెలలవుతున్నాయి. వారి దీక్ష ఎంతో శ్రద్ధాసక్తులతో జరుగుతోంది.

ఈ మధ్యలో కామ్యకేతుణ్ని.. అక్కడ సంచరించే సిద్ధపురి దంపతుల విహారాలు కూడా ఆకట్టుకున్నాయి. సితోద సరస్సులో వారి జలక్రీడల సమయం, ఇతని స్నానసమయం ఒకటే. ఒకసారి సిద్ధపురి రాజకుమారిని చూశాడు. ఇక అతని సంకల్పంలో ప్రతి నిత్యం సిద్ధరాజకుమారి కూడా ఒక భాగం అయ్యింది. సంవత్సర దీక్ష ముగిసింది. ముగ్గురికీ శివ సాక్షాత్కారం అయ్యింది. సత్యకేతుడు తనకు మోక్షం తప్ప మరేమీ అక్కర్లేదన్నాడు. ధర్మకేతుడు.. ప్రజలను ధర్మ తత్పరులను చేసి, ధర్మస్థాపన చేసేందుకు తగిన శక్తిసామర్థ్యాలను కోరుకున్నాడు. కామ్యకేతుడు.. తాను కుబేరుడంత ధనవంతుడు అయ్యేలా, సిద్ధరాజకుమారి తనకు భార్య అయ్యేలా వరం అడిగాడు. శివుడు ముగ్గురినీ తథాస్తు అని ఆశీర్వదించాడు. అయితే.. "ముందు మీ గ్రామాలకు వెళ్లి పితృ ఋణం తీర్చుకోండి" అని సూచించాడు. శివుని ఆజ్ఞ మేరకు ముగ్గురూ తమ గ్రామానికి చేరుకునేసరికి వారి తండ్రి గతించాడు. తండ్రికి జరపవలసిన ఉత్తర క్రియలన్నీ నిర్వహించారు. తల్లిని చూసుకునే బాధ్యతను ధర్మకేతుడు తీసుకున్నాడు. కామ్యకేతుడు తాను తెచ్చిన బంగారాన్ని ఇంటికి చేర్చగానే అది అనంతంగా పెరగడం మొదలు పెట్టింది.

అతని ఐశ్వర్యం లోకోత్తరంగా ఉంది. సిద్ధచక్రవర్తికి కబురు పంపగానే కామ్యకేతుని గురించి అంతా తెలుసుకుని.. రాజు తన కుమార్తెను ఇచ్చి వివాహం జరిపించాడు. సత్యకేతుడు తనువు చాలించి శివసాయుజ్యం పొందాడు. అతను తనువును విడిచిన ప్రదేశంలో ఒక దివ్య వటవృక్షం ఆవిర్భవించింది. కష్టాలతో బాధపడేవారు ఆ చెట్టు కిందకు చేరి ప్రార్థన చేస్తే వారి కష్టాలు తీరుతుండేవి. ధర్మ కేతువు తన ప్రాంతానికి రాజై ప్రజలనందరినీ ధర్మవర్తనులుగా తీర్చి దిద్దాడు. చిత్తానుసారం ఫలం.. అంటే, భగవంతుని ఎవరు ఏ బుద్ధితో కొలిస్తే అదే విధమైన ఫలితం లభిస్తుందని చెప్పే కథ ఇది.




# సినిమా



## ధనుష్ ఇడ్లికడై నయా లుక్‌తో రిలీజ్ అప్‌డేట్

ఈ ఏడాది రాయన్‌తో హీరో కమ్ డైరెక్టర్‌గా సూపర్ హిట్‌ను ఖాతాలో వేసుకున్న కోలీవుడ్ స్టార్ యాక్టర్ ధనుష్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడు. కాంపౌండ్ నుంచి వస్తోన్న మరో చిత్రం ఇడ్లికడై ఈ చిత్రం షూటింగ్‌ను సైలెంట్‌గా మొదలు పెట్టి ఇప్పటికే అభిమానులకు సర్‌ప్రైజ్ చేశాడు ధనుష్. %ణణ%4గా వస్తోన్న ఈ చిత్రంలో నిత్యమీనన్ హీరోయిన్‌గా నటిస్తుంది. తాజాగా సినిమా విడుదల తేదీ ప్రకటిస్తూ కొత్త పోస్టర్ విడుదల చేశారు. ఈ మూవీని 2025 ఏప్రిల్ 10న విడుదల చేయనున్నారు. తాటాకుల పైకప్పుతో ఉన్న చిన్న రూం వైపు నడుచుకుంటూ వెళ్తున్న లుక్ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తుంది. ఇంతకీ ఈ సారి ఎలాంటి స్టోరీతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడనేది ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ మూవీలో అరుణ్ విజయ్, సత్యరాజ్, అశోక్ సెల్వన్, రాజ్‌కిరణ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఆకాశ్ (డెబ్యూ) నిర్మిస్తోన్న ఈ చిత్రానికి జీవీ ప్రకాశ్ కుమార్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. తిరు సినిమా తర్వాత ధనుష్, నిత్యమీనన్ కాంబోలో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగా ఉన్నాయి.






## అందంతో కియారా అద్వానీ మ్యాజిక్

### రాంచరణ్ గేమ్‌ఛేంజర్ నయా లుక్ వైరల్

తెలుగు ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని భామ కియారా అద్వానీ ఈ భామ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి గ్లోబల్ స్టార్ రాంచరణ్ టైటిల్ రోల్‌లో పోషిస్తున్న గేమ్‌ఛేంజర్ శంకర్ దర్శకత్వం వహిస్తున్నాడు. నవంబర్ 9న లక్నోలో గేమ్ ఛేంజర్ టీజర్ గ్రాండ్‌గా లాంచ్ చేయబోతున్న విషయం తెలిసిందే. నవంబర్ 9న మూడు రాష్ట్రాలు 11 థియేటర్లలో సాయంత్రం 4:30 గంటల నుంచి సెలబ్రేషన్స్ ఉండబోతున్నాయని తెలియజేశారు. మరోసారి టీజర్ డేట్ గుర్తు చేస్తూ కియారా అద్వానీ లుక్ విడుదల చేశారు మేకర్స్. నీలం రంగు కాస్ట్యూమ్స్‌లో హొయలుపోతూ అందాలు ఆరబోస్తున్న లుక్ నెట్టింట హల్ చల్ చేస్తూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తుంది. ఈ చిత్రంలో రాజోలు సుందరి అంజలి మరో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. నవీన్ చంద్ర, సునీల్, శ్రీకాంత్, బాలీవుడ్ యాక్టర్ హ్యారీ జోష్, కోలీవుడ్ యాక్టర్లు ఎస్‌జే సూర్య, సముద్రఖని, కన్నడ నటుడు జయరామ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు తెరకెక్కిస్తుండగా.. కార్తీక్ సుబ్బరాజు కథనందిస్తుండగా.. సాయిమాధవ్ బుర్రా డైలాగ్స్ సమకూరుస్తున్నారు. ఈ మూవీకి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.



### ప్రభాస్ సంచలన నిర్ణయం..

## 'కేజీఎఫ్' బ్యానర్‌తో 3 ప్రాజెక్ట్‌లు ఒకే చేసిన డార్లింగ్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. ఇప్పటికే వరుస ప్రాజెక్ట్‌లను లైన్‌లో పెట్టిన డార్లింగ్ తాజాగా కన్నడ ఇండస్ట్రీ టాప్ బ్యానర్‌తో 3 ప్రాజెక్ట్‌లను సంతకం చేశాడు. కేజీఎఫ్, కేజీఎఫ్ 2, కాంతార, సలార్ వంటి ప్యాన్ ఇండియా బ్లాక్ బస్టర్లు తీసిన నిర్మాణ సంస్థ హొంబాలే ఫిలింస్ తాజాగా ప్రభాస్‌తో బంఫర్ ఆఫర్ కొట్టేసింది. ప్రభాస్‌తో ఒక్క సినిమా తీస్తేనే అదృష్టం అనుకుంటున్న సమయంలో ఏకంగా మూడు ప్రాజెక్ట్‌లను ఒప్పందం చేసుకుంది. అవును 2026 నుంచి 2028 వరకు ప్రభాస్‌తో మూడు భారీ ప్రాజెక్ట్‌లు ఉండబోతున్నట్లు హొంబాలే ఫిలింస్ ప్రకటించింది. రెబల్ స్టార్ ప్రభాస్‌తో భారీ ప్రాజెక్ట్‌లలో భాగమవుతున్నందుకు చాలా ఆనందంగా ఉంది. ఏడాదికో క్రేజీ ప్రాజెక్ట్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నాం. ముందుగా సలార్ 2 రాబోతుంది అంటూ హొంబాలే వెల్లడించింది. దీన్ని బట్టి చూస్తే.. ప్రభాస్ మరో నాలుగు సంవత్సరాలు ఫుల్ బిజీగా ఉండబోతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే మారుతితో రాజా సాబ్ చేస్తున్న ప్రభాస్ దీని అనంతరం హను రాఘవపూడితో ఫౌజీ చేస్తున్నాడు. ఇవే కాకుండా లైన్‌లో సలార్ 2, కల్కి 2, స్పిరిట్, ప్రశాంత్ వర్మ చిత్రాలు ఉన్నాయి.



## 'పుష్ప 2' ప్రమోషన్స్.. ఇండియా వైడ్‌గా భారీ ఈవెంట్‌లు ప్లాన్ చేస్తున్న మేకర్స్

మరో 27 రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా పుష్ప 2 సందడి మొదలు కానున్న విషయం తెలిసిందే. 3 ఏండ్లుగా తెరకెక్కుతున్న ఈ ప్రాజెక్ట్ ఎట్టకేలకు డిసెంబర్ 05న ప్రేక్షకుల ముందకు వస్తుంది. అయితే ఈ సినిమా విడుదల తేదీ దగ్గరపడటంతో మేకర్స్ భారీ ప్రమోషనల్ ఈవెంట్‌లను ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటికే వరల్డ్ వైడ్‌గా పుష్ప ఫీవర్ స్టార్ట్ అయిన విషయం తెలిసిందే. ఓవర్సీస్‌లో పుష్ప బుకింగ్స్ స్టార్ట్ అవ్వగా.. హాట్ కేకుల్లా అమ్ముడవుతున్నాయి. అయితే పాన్ ఇండియా వైడ్‌గా తెగ హైప్ ఉన్న ఈ సినిమాకు సంబంధించి ప్రమోషనల్ ఈవెంట్‌లను భారీగా ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తుంది.

ప్రమోషనల్ ఈవెంట్‌లో భాగంగా ఇండియాలోని ఆరు పెద్ద నగరాలను మేకర్స్ సెలక్ట్ చేసినట్లు తెలుస్తుంది. ఇందులో హైదరాబాద్‌తో పాటు, పాట్నా, ముంబై, కొచ్చి, చైన్నై, బెంగళూరులో పుష్ప ప్రీ రిలీజ్ జరుపబోతున్నట్లు తెలుస్తుంది. కాగా దీనిపై మైత్రి మూవీ మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. అల్లు అర్జున్, రష్మికా మందన్నా జంటగా వస్తున్న ఈ చిత్రంలో రావు రమేష్, అజయ్, డాలీ ధనుంజయ, ఫహాద్ ఫజిల్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రలో నటిస్తుండగా.. సుకుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు.

# బీ కేర్ ఫుల్

-మొదటిపేజీ తరువాయి

ఒక కొత్త అనుభూతి కలిగిందన్నారు. శ్రీశైలం సమీపంలోని అక్కమహాదేవి గుహలు.. ట్రెక్కింగ్ కు ధ్యాన కేంద్రాలకు అనుకూలంగా ఉందన్నారు. తిరుపతి, శ్రీశైలం ప్రశాంతమైన ప్రదేశాలన్నారు. శ్రీశైలంలో రథోత్సవానికి ఇబ్బందులు లేకుండా రోడ్ల విస్తరణ...రింగ్ రోడ్డు నిర్మాణం చేశామన్నారు. కమిటీ వేసి మాస్టర్ ప్లాన్ లో భాగంగా శ్రీశైలంను దివ్య క్షేత్రం పర్యాటక కేంద్రంగా ఏర్పాటుకు శ్రీకారం చుడతామన్నారు.

రాష్ట్రాన్ని ప్రమోట్ చేయడానికి, రాష్ట్రంలో ఆర్థిక కార్యకలాపాలు పెంచడానికి, ఉపాధి, ఉద్యోగావకాశాలు సృష్టించడానికి అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలనూ ఉపయోగించుకోవాల్సిన అవసరముందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అభివృద్ధి జరగాలి.. సంపద సృష్టి జరగాలి.. అప్పుడే ఆదాయం పెరుగుతుంది. ఆదాయం పెరిగితే ఆ ఆదాయాన్ని పేదరిక నిర్మూలన కోసం సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టేందుకు అవకాశముంటుంది. అసలు సంపదే లేకుంటే అప్పులు చేసి అరకొర సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తే అది శాశ్వతం కాదు. ఇదే మాట అప్పుడూ చెప్పాను. ఇప్పుడూ అదే చెబుతున్నాను. నేటి ఆధునిక టెక్నాలజీని పూర్తిగా వినియోగించుకొని జీరో పావర్టీకి కృషిచేసి.. పేదలను కూడా పైకి తీసుకురావొచ్చు. ఒక ప్రభుత్వ విధానం వల్ల ప్రస్తుత తరాలతో పాటు భావితరాల భవిష్యత్తును మార్చేందుకు అవకాశముంటుంది. 25 ఏళ్ల ముందే నేను ఐటీని ప్రమోట్ చేశాను. దీనివల్ల అమెరికాలో అత్యధిక తలసరి ఆదాయం భారతీయులకొస్తోంది.

సీ-ప్లేన్‌తో ఎక్కడికక్కడ రవాణా సదుపాయాలు..

ప్రధాని నరేంద్ర మోదీగారుకూడా సీ-ప్లేన్ అభివృద్ధికి ముందుకొచ్చారని ముఖ్యమంత్రి వెల్లడించారు. నేనూ ప్రయత్నం చేశాను. మామూలుగా విమాన ఛార్జీలు ఎంతుంటాయో అదే విధంగా సీ-ప్లేన్ ఛార్జీలు కూడా ఉండే స్థాయికి తేగలిగితే ఈ రంగానికి మంచి భవిష్యత్తు ఉంటుంది. సీ-ప్లేన్‌కు ఎక్కడా విమానాశ్రయాలు అవసరం లేదు. 934 కి.మీ. మేర మనకు తీరప్రాంతం ఉంది. పక్కనే నగరాలున్నాయి. సీ-ప్లేన్ సహాయంతో పనులను చక్కబెట్టుకునే పరిస్థితి ఉంటుంది. రాబోయే రోజుల్లో విమానాశ్రయాలే కాకుండా సీ-ప్లేన్ ద్వారా ఎక్కడికక్కడ రవాణా సదుపాయాలు ఏర్పాటుచేసుకునే పరిస్థితి వస్తుంది. దానికి మనం కృషిచేయాల్సిన అవసరముంది. ఒక్క రూపాయి ఖర్చుపెట్టకుండా హైదరాబాద్‌లో శంషాబాద్ ఎయిర్‌పోర్టు తీసుకొచ్చాం. ఈరోజు ఆ విమానాశ్రయం వల్ల 18-20 శాతం వృద్ధిరేటు పెరిగే పరిస్థితి వచ్చింది. దేశంలో 800 ఫ్లయిట్లు ఉన్నాయి.. 275 హెలికాప్టర్లు ఉన్నాయి. ఈరోజు రామ్మోహన్ నాయుడుకు ఒకటే చెబుతున్నా. రాబోయే ఏడాది కాలంలో పది స్లీ-ప్లేన్స్ అభివృద్ధి చేయండి.. ఒకటి, రెండు సీ-ప్లేన్‌లను ఇక్కడే వాడుకునేందుకు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చాను. ఒకప్పుడు మొత్తం మనమే చేయాలనేది విధానం.. ఇప్పుడు ప్రభుత్వ విధానం.. మనం ఒక పాలసీ ఇస్తే ప్రైవేటు వ్యక్తులు వచ్చి పెట్టుబడులు పెట్టి సంపద సృష్టించే పరిస్థితికి వచ్చారు. దీన్నే మనం ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం (పీపీపీ) విధానం అన్నాం. రోడ్లు వచ్చినా, విమానాశ్రయాలు వచ్చినా, విద్యుత్ వచ్చినా, అనేక మౌలిక వసతులు వచ్చినా అన్నీ పీపీపీలో వచ్చే పరిస్థితి వచ్చింది. భూసార స్థాయిని కూడా డ్రోన్ల ద్వారా, శాటిలైట్ల ద్వారా తెలుసుకునే పరిస్థితి వస్తుంది. పంట ఎంత వస్తుందో డ్రోన్ల ద్వారా అంచనా వేసి.. కోతలకు, మార్కెటింగ్‌కు ముందుగానే ఏర్పాట్లు చేసుకునే పరిస్థితి వస్తుంది. నాలెడ్జ్ ఎకానమీలో పెను మార్పులు వచ్చాయి. ఇంకా వస్తాయి. రాబోయే రోజుల్లో హార్డ్ వర్క్ కంటే స్మార్ట్ వర్క్‌కు ప్రాధాన్యం ఇవ్వాలి. స్మార్ట్ వర్క్ వల్ల పదిరెట్లు ఎక్కువ పనిచేసే అవకాశం వస్తుంది. రియల్‌టైమ్ డేటాతో విప్లవాత్మక ప్రయోజనాలు ఉంటాయి. భవిష్యత్తులో ఏ నిర్ణయమైనా 80 శాతం కచ్చితత్వంతో తీసుకుంటే ఆ నిర్ణయం వల్ల మంచి ఫలితాలు వస్తాయి. టూరిజం వల్ల వైట్ కాలర్ జాబ్స్ వస్తాయి.

టూరిజానికి ఇండస్ట్రియల్ స్టేటస్ ఇచ్చాం. త్వరలోనే విధానం వస్తుంది. మంచి హోటళ్లు తీసుకొస్తాం. ఆతిథ్యానికి ప్రాధాన్యం ఇస్తాం. కోనసీమ, అరకు వంటి సుందర ప్రాంతాలు ఉన్నాయి. అరకులో ప్రకృతి సోయగాలను చూస్తూ కాఫీ తాగితే వచ్చే అనుభవం పారిస్‌లో రాదని చెబుతున్నా. రాష్ట్రంలో లా అండర్ ఆర్డర్ సమస్య ఉంటే టూరిజం రాదు. రౌడీలుంటే ఈ ప్రాంతానికి ఎవరూ రారు. ప్రశాంతమైన వాతావరణం ఉంటే ఆ ప్రశాంతమైన వాతావరణం కోసం ప్రపంచం మొత్తం వచ్చే పరిస్థితి వస్తుంది. పరిశ్రమలు వస్తాయి. మన భవిష్యత్తు బాగుంటుందని పేర్కొన్నారు.

మార్చి నుంచి..

సున్నిపెంటను తిరుపతి నివాస యోగ్యంగా చేస్తామని స్పష్టం చేశారు. గండికోట.. ప్రపంచంలో టాప్ టెన్ టూరిజం ప్రదేశాల్లో ఒకటి అని.. గండికోటలో సీ ప్లేన్ ఆపరేషన్లు ఉంటాయని తెలిపారు. మార్చి నుంచి సీ ప్లేన్ సర్వీసు సేవలు ప్రారంభమవుతాయని వెల్లడించారు. అరకు, లంబసింగి, కాకినాడ కలిపితే టూరిజంగా అభివృద్ధి చేస్తే ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందుతుందన్నారు. మనం ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా ఇతరులే మన దగ్గరకు వచ్చేలా టూరిజం డెస్టినేషన్ కు ప్రాధాన్యత ఇస్తామన్నారు. టూరిజం డెవలప్ చేస్తే ఫైవ్ స్టార్ హోటల్లు, హౌసెస్ వస్తాయని..




ఎకానమీ పెరుగుతుందని వివరించారు.

డ్రోన్ హబ్ గా ఓర్వకల్లు..

ఐదేళ్లలో వ్యవస్థలను జగన్ నాశనం చేశారని.. నిధులను డైవర్ట్ చేసి టోటల్ గా రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం సహకారం వల్ల రాష్ట్రం వెంటిలేటర్ నుంచి బయటపడిందన్నారు. పెన్నా, గోదావరి, వంశధార నదులు కలిపి రాయలసీమకు నీళ్లు తీసుకొస్తే.. బిగ్ ఛేంజర్ అవుతుందని వ్యాఖ్యానించారు. త్వరలోనే గుడ్ న్యూస్ వింటారని.. రాయలసీమలో అపారమైన వనరులు ఉన్నాయని.. వాటినన్నిటినీ ఉపయేగించుకుంటామని అన్నారు. ఓర్వకల్లును డ్రోన్ హబ్ గా చేసి ప్రపంచ దేశాలకు డ్రోన్ లు ఎగుమతి చేసేలా చేస్తామన్నారు.

వార్నింగ్..

ఆడ పిల్లల జోలికి వస్తే తమ ప్రభుత్వం ఏ మాత్రం సహించదన్నారు. పోలీసులు తోక జాడిస్తే అదే లాస్ట్ రోజు అవుతుందని.. ఫేక్ అకౌంట్లతో సభ్యత సంస్కారం మరిచిపోయి ప్రవర్తిస్తే ట్రీట్మెంట్ వేరేలా ఉంటుందని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. వైసీపీ వాళ్ల ఆడ బిడ్డల జోలికి వచ్చినా వదిలి పెట్టమని వార్నింగ్ ఇచ్చారు. బాబాయ్ ని చంపి గుండెపోటు అంటే తాను కూడా నమ్మానన్నారు. నారాసుర రక్త చరిత్ర అని తనపై బురద చల్లారని.. ఆ రోజు ముఖ్యమంత్రిగా ఉన్న నేను వారిని లోపలేసుంటే అప్పుడే అన్ని నిజాలు బయటపడేవన్నారు. మర్యాదగా ఉంటే మర్యాదగా ఉంటాం... ఆడబిడ్డల జోలికి వస్తే ఊరుకునేది లేదు అని హెచ్చరించారు. నేను ఒక నిర్ణయం తీసుకున్నానంటే ఎంత కఠినంగా ఉంటానో మీకు తెలుసు... 95 సీఎం అంటే ఏంటో ఇంకా కొంతమందికి అర్థం కావడంలేదు... అప్పటికింకా వీళ్లు పుట్టి ఉండరు... ఒకవేళ పుట్టినా గోలీలు ఆడుకుంటూ ఉంటారు... అందుకే 1995 సమయంలోని కాక వీళ్లకు తెలియదు అని వ్యాఖ్యానించారు. రౌడీయిజాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించలేది లేదని, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు.

"తల్లి, చెల్లి అంటే ఏమాత్రం గౌరవం లేని వ్యక్తి జగన్. మాకు సభ్యత, సంస్కారం ఉన్నాయి. అయితే మృగాలను ఎలా నిలువరించాలో మాకు తెలుసు. రౌడీలు, గూండాల ఆటలు నా దగ్గర సాగవు. సోషల్ మీడియాలో ఇష్టానుసారం అసభ్యకర పోస్టులు పెడితే కఠిన చర్యలు ఉంటాయని గుర్తించాలి. వ్యక్తిత్వ హననానికి పాల్పడితే వదిలిపెట్టేది లేదు" అని స్పష్టం చేశారు.

## అమరావతిలో సీప్లేన్ డెమో మనందరికీ గర్వకారణం

-మొదటిపేజీ తరువాయి

ఎదురైన సమస్యలను పరిష్కరించి, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు గారి సలహాలు, సూచనలతో ప్రస్తుతం సీప్లేన్ డెమోను రీలాంచ్ చేస్తున్నట్లు వివరించారు. ఈమేరకు విజయవాడలోని పున్నమి ఘాట్ వద్ద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సీప్లేన్ డెమో కార్యక్రమానికి కేంద్ర మంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ... చంద్రబాబు ఆశీస్సులతో తాను కేంద్ర మంత్రి కావడం, సివిల్ ఏవియేషన్ శాఖ బాధ్యతలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ రంగంలోని అవకాశాలన్నింటినీ ఉపయోగించి భారతదేశాన్ని సివిల్ ఏవియేషన్ రంగంలో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకురావాలని చంద్రబాబు తనకు సూచించారన్నారు. ఆయన సూచనలతో ఛాలెంజింగ్ గా పనిచేయాలని తన శాయశక్తులా కృషిచేస్తున్నట్లు వివరించారు. సివిల్ ఏవియేషన్ అంటే కేవలం ఎయిర్ పోర్టులు, ఎయిర్ ప్లేన్స్ మాత్రమే కాదని మంత్రి గుర్తుచేశారు. ఎయిర్ పోర్టులు లేనిచోట కొత్త వాటిని నిర్మించడం కొంత కష్టమైన పని అని, దీనికి అవసరమైన భూసేకరణ కష్టంగా మారిందని చెప్పారు. ఈ క్రమంలోనే సీప్లేన్ ద్వారా ప్రయాణికులను చేరవేసే ప్రత్యామ్నాయం ఆలోచించినట్లుతెలిపారు. మన దేశంలోని ఓ చిన్న జిల్లా పరిమాణంలో ఉండే మాల్దీవులలో వందలాది సీప్లేన్ లు నిత్యం ఎగురుతున్నాయని చెప్పారు. మాల్దీవులతో పోలిస్తే భారతదేశంలో సీప్లేన్లకు ఎంతో పొటెన్షియల్ ఉందని వివరించారు. ఈ విషయంలో ఏపీ సీఎం చంద్రబాబు సూచనలతో సీప్లేన్ లాంచింగ్ లో ఎదురవుతున్న సమస్యలపై నిపుణులతో చర్చించామన్నారు. అవరోధాలను అధిగమించి, నిపుణుల మార్గదర్శకాలతో ఈ రోజు అమరావతిలో సీప్లేన్ డెమో లాంచ్ చేస్తున్నామని మంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. ఎక్కడెక్కడి నుంచో ఈ కార్యక్రమానికి వచ్చారని, వారందరికీ ధన్యవాదాలు అని మంత్రి చెప్పారు.

### చంద్రబాబుపై పొగడ్తల వర్షం

కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తన ప్రసంగంలో ఏపీ సీఎం చంద్రబాబుపై పొగడ్తల జల్లు కురిపించారు. ఆకాశంలో చంద్రుడు ఉంటే భూమికి పున్నమి వెలుగు అని, అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ కు చంద్రబాబు వల్ల వెలుగు అని అన్నారు. చంద్రబాబు తన ఆలోచనలతో అసాధ్యాన్ని సుసాధ్యం చేసే గొప్ప నాయకుడని, ఆయన శిష్యుడ్ని కావడం తన అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. చంద్రబాబుతో కలిసి పనిచేయడమంటే జెట్ స్పీడ్ తో ముందుకు వెళ్లడమేనని, ఆయనను అందుకోవడం అంత తేలిక కాదని వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సీప్లేన్ డెమో లాంచింగ్ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకుని ఇంత చక్కగా నిర్వహించడం సంతోషకరమని రామ్మోహన్ నాయుడు చెప్పారు.

## రాష్ట్రానికి పెనుముప్పుగా డ్రగ్స్

-మొదటిపేజీ తరువాయి

డ్రగ్స్ మాఫియా, గంజాయి సాగు, సంబంధిత నేర కార్యకలాపాలను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించాలి. కొంతకాలం క్రితం విశాఖపట్నంలో సీజ్ చేసిన డ్రగ్స్ లింకులు విజయవాడలోని ఒక వ్యాపార సంస్థలో తేలాయి. ఇలాంటివి ఇంకా చాలా ఉన్నాయి. గత పాలనలో డ్రగ్ మాఫియా బాగా అభివృద్ధి చెందింది. నేరగాళ్లను కట్టడి చేసేందుకు కేంద్రం చర్యలు తీసుకోవాలి. దీనికి సమగ్ర కార్యాచరణ ప్రణాళిక అవసరం" అని జనసేనాని ట్వీట్ చేశారు. ఇప్పుడీ ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

## ఏపీలో డైవర్షన్ పాలిటిక్స్



-మొదటిపేజీ తరువాయి

అన్నారు. ఈ సందర్భంగా గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం శాంతిభద్రతల విషయంలో విఫలమైందని ఆరోపించారు. రాష్ట్రంలో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని గుడివాడ అమర్నాథ్ మండిపడ్డారు. వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలను అక్రమంగా అరెస్టులు చేస్తున్నారని ఆరోపించారు. నిజంగా వైసీపీ కార్యకర్త తప్పుడు పోస్టులు పెడితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. పోలీసులు చట్టం ప్రకారం వ్యవహరించాలని అన్నారు. తాము ఫిర్యాదు చేస్తే కనీసం రసీదు ఇవ్వలేదని.. సంతకం పెట్టి కూడా కొట్టేశారని మండిపడ్డారు అక్రమ అరెస్టులపై న్యాయ పోరాటం చేస్తామని చెప్పారు. విశాఖపట్నంలో పట్టుబడిన డ్రగ్స్ కంటైనర్ వెనుక ఎవరున్నారనేది తేల్చాలని అన్నారు. ఇప్పటికి జగన్‌పై ఆరోపణలు చేయడం సరికాదని చెప్పారు. తప్పు చేస్తే చర్యలు తీసుకోండి. కావాలని ఇబ్బందులు పెడితే వదిలే ప్రసక్తే లేదని గుడివాడ అమర్నాథ్ హెచ్చరించారు.

## నేడు ఒక అద్భుతం ఆవిష్కృతమైంది



ఏపీ టూరిజం చరిత్రలో నేడు మరో కీలక ఘట్టం నమోదైంది. సీఎం చంద్రబాబు, కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు విజయవాడ నుంచి శ్రీశైలంకు సీప్లేన్ సర్వీస్ ను ప్రారంభించారు. ఈ డెమో కార్యక్రమంలో ఏపీ టూరిజం శాఖ మంత్రి కందుల దుర్గేశ్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇవాళ ఇక అద్భుతాన్ని ఆవిష్కరించిన సందర్భం అని అభివర్ణించారు. అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల కాలంలోనే, నిరంతరం అనేక సంస్కరణలు చేపడుతూ... సంక్షేమాన్ని, అభివృద్ధిని ఏకకాలంలో ముందుకు తీసుకెళుతున్న సీఎం చంద్రబాబు కీర్తికిరీటంలో ఈ సీప్లేన్ ఒక కలికితురాయి అని పేర్కొన్నారు. "మనం జలయానం చేశాం, ఆకాశ యానం చేశాం... ఇవాళ మనం జలంతో పాటు, ఆకాశంలోనూ ప్రయాణించే వినూత్న కార్యక్రమం ప్రారంభించుకున్నాం. జలమార్గం ద్వారా ఆకాశమార్గంలోకి ప్రయాణించడం అనే ఈ సీ ప్లేన్ కార్యక్రమాన్ని ఆవిష్కరించడం కేంద్ర విమానయాన శాఖకు, ఏపీ టూరిజం శాఖకు గర్వకారణం. ఏపీకి 974 కిలోమీటర్ల పొడవైన సముద్ర తీర ప్రాంతం ఉంది. కృష్ణా, గోదావరి, పెన్నా వంటి జీవనదులు మనకున్నాయి. దాంతో పాటు అటవీప్రాంతం, ప్రకృతి రమణీయత ఉన్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. కానీ గడచిన ఐదేళ్లలో ఏపీ పర్యాటక రంగాన్ని సమూలంగా నాశనం చేసిన ఒక దుర్మార్గమైన ప్రభుత్వాన్ని చూశాం. ఇవాళ సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో, ఆయనకు సహకారంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నాయకత్వంలో... ఏపీ టూరిజంను మళ్లీ పట్టాలెక్కించేందుకు కృషి చేస్తున్నారు. ముఖ్యంగా ప్రధాని నరేంద్ర మోదీ కూడా సహకారం అందిస్తున్నారు. ఈ సీ ప్లేన్ కార్యక్రమాన్ని సుస్థిరం చేసుకోవడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నాం" అని వివరించారు.

# పదవుల పండగ!

-మొదటిపేజీ తరువాయి

అడ్వైజర్ గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ( స్టూడెంట్స్ ఎథిక్స్ అండ్ వాల్యూస్ )గా నియమించారు. అదేవిధంగా శాసన మండలి మాజీ చైర్మన్
మహమ్మద్ షరీఫ్ (టీడీపీ)కి అడ్వైజర్ గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ( మైనార్టీ అఫైర్స్ )గా నియమిస్తూ క్యాబినెట్ ర్యాంక్ హోదా కల్పించారు. అదేవిధంగా ఏపీ శెట్టి బలిజ వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - కూడిపూడి సత్తిబాబు ( రాజమండ్రి - టిడిపి), ఏపీ గవర వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - మాల సురేంద్ర ( అనకాపల్లి - టిడిపి ), ఏపీ కళింగ వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ రోనంకి కృష్ణం నాయుడు ( నరసన్నపేట - టిడిపి ), ఏపీ కొప్పుల వెలమ వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్- పీవీజీ కుమార్ ( మాడుగుల - టిడిపి ), ఏపీ కురుబ - కురుమ వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - దేవేంద్రప్ప ( ఆదోని - టిడిపి ), ఏపీ నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - ఆర్ సదాశివ ( తిరుపతి - టిడిపి ), ఏపీ రజక వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - సావిత్రి ( అడ్వొకేట్ - బీజేపీ ),
ఏపీ తూర్పు కాపు వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - పాలవలస యశస్వి ( శ్రీకాకుళం - జనసేన ), ఏపీ వాల్మీకి - బోయ వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - కపట్రాల సుశీలమ్మ ( బోజమ్మ ) ( ఆలూరు - టిడిపి )ను నియమించారు. ఏపీ వన్యకుల క్షత్రియ ( వనేరెడ్డి, వన్నికాపు, పల్లి కాపు, పల్లి రెడ్డి) కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ - సి ఆర్ రాజన్ ( చంద్రగిరి -టిడిపి), ఏపీ యాదవ వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - నరసింహ యాదవ్( తిరుపతి - టిడిపి ), ఏపీ అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - చిలకలపూడి పాపారావు ( రేపల్లె - జనసేన), ఏపీ గౌడ వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - వీరంకి వెంకట గురుమూర్తి ( పామర్రు - టిడిపి ), ఏపీ కోపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ లిమిటెడ్ - గండి బాబ్జి ( పెందుర్తి - టిడిపి), ఏపీ శిల్పారామం ఆర్ట్స్, క్రాఫ్ట్స్ అండ్ కల్చరల్ సొసైటీ విజయవాడ - మంజులా రెడ్డి రెంటిచింతల - ( మాచర్ల - టిడిపి), ఏపీ స్టేట్ బయో - డైవర్సిటీ బోర్డు - నీలాయపాలెం విజయకుమార్ (తిరుపతి - టిడిపి ), ఏపీ స్టేట్ ఫైబర్ నెట్ లిమిటెడ్ - జీవి రెడ్డి ( మార్కాపురం - టిడిపి ), ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ లిమిటెడ్ - మన్నవ మోహన్ కృష్ణ ( గుంటూరు వెస్ట్ టిడిపి ), ఏపీ కల్చరల్ కమిషన్ - తేజస్వి పొడపాటి ( ఒంగోలు - టిడిపి), ఏపీ ఎన్విరాన్మెంట్ మ్యానేజ్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ - పొలంరెడ్డి దినేష్ రెడ్డి ( కోవూరు - టిడిపి ), ఏపీ ఫారెస్ట్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - సుజయ్ కృష్ణ రంగారావు ( బొబ్బిలి - టిడిపి ), ఏపీ గ్రంధాలయ పరిషద్ - గోనుగుంట్ల కోటేశ్వర రావు ( నరసరావుపేట - టిడిపి ), ఏపీ ఇండస్ట్రియల్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ - డేగల ప్రభాకర్ ( గుంటూరు ఈస్ట్ - టిడిపి ), ఏపీ ఖాదీ అండ్ ఇండస్ట్రీస్ బోర్డు ( కేకే చౌదరి - కోడూరు - టిడిపి ), ఏపీ మెడికల్ సర్వీసెస్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - చిల్లపల్లి శ్రీనివాస రావు ( జనసేన ), ఏపీ రోడ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - ప్రగడ నాగేశ్వర రావు ( యలమంచిలి - టిడిపి ), ఏపీ స్టేట్ అగ్రికల్చర్ మిషన్ - మరెడ్డి శ్రీనివాస రెడ్డి ( ఒంగోలు - టిడిపి ), ఏపీ స్టేట్ ఆక్వా కల్చర్ డెవెలప్మెంట్ అథారిటీ - ఆనం వెంకట రమణా రెడ్డి ( నెల్లూరు రూరల్ - టిడిపి ), ఏపీ స్టేట్ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ అడ్వైజరీ కమిటీ - రఘురామ రాజు గొట్టిముక్కల ( విజయవాడ సెంట్రల్ - టిడిపి ), ఏపీ స్టేట్ ఆర్గానిక్ ప్రొడక్ట్స్ సర్టిఫికేషన్ అథారిటీ - సావల దేవదత్ (తిరువూరు - టిడిపి ), ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ - రావి వెంకటేశ్వర రావు ( గుడివాడ - టిడిపి ), ఏపీ ఉమెన్స్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ - కావాలి గ్రీష్మ ( రాజాం - టిడిపి ) ఏపీఎస్ఆర్టిసి రీజనల్ బోర్డు ఛైర్మన్ ( దొన్ను దొర - టిడిపి( విజయనగరం జోన్ ) , రెడ్డి అప్పల నాయుడు - జనసేన( విజయవాడ జోన్ ), సురేష్ రెడ్డి - బీజేపీ( నెల్లూరు జోన్ ) , పోలా నాగరాజు - టిడిపి ( కడప జోన్ ), ఏపీ హ్యాండ్ లూమ్ కోపరేటివ్ సొసైటీ - సజ్జా హేమలతా ( చీరాల - టిడిపి )లను నియమించారు. వీరితో పాటు ఏపీ నాటక అకాడమీ - గుమ్మడి గోపాల కృష్ణ ( పామర్రు - టిడిపి ), ఎన్టీఆర్ వైద్య సేవ - సీతారామ సుధాకర్ ( విశాఖపట్నం సౌత్ - టిడిపి ), స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ మిషన్ - కొమ్మారెడ్డి పట్టాభి రామ్ ( విజయవాడ వెస్ట్ - టిడిపి ), అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - స్వామినాయుడు ఆలాడ ( అమలాపురం - టిడిపి ), అనంతపూర్ - హిందూపూర్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - టి.సి. వరుణ్ - అనంతపూర్ - జనసేన ), అన్నమయ్య అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - రూపానంద రెడ్డి ( కోడూరు - టిడిపి ), బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - సలగల రాజశేఖర్ బాబు ( బాపట్ల - టిడిపి ), బొబ్బిలి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - తెంటు లక్ష్మి నాయుడు ( బొబ్బిలి - టిడిపి ), చిత్తూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - కే. హేమలత ( చిత్తూరు - టిడిపి ), కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - తుమ్మల రామస్వామి ( కాకినాడ - జనసేన ), కర్నూలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - సోమిశెట్టి వెంకటేశ్వర్లు ( కర్నూలు - టిడిపి ), మచిలీపట్టణం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - మట్టా ప్రసాద్ ( మచిలీపట్నం - బీజేపీ ), నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ( నెల్లూరు రూరల్ - టిడిపి ), రాజమండ్రి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - బొడ్డు వెంకటరమణ చౌదరి ( రాజానగరం - టిడిపి), శ్రీకాకుళం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - కోరికన రవికుమార్ ( శ్రీకాకుళం - జనసేన ), విశాఖపట్నం మెట్రో రీజియన్ డెవలప్మెంట్ అథారిటీ - ప్రణవ్ గోపాల్ ( విశాఖపట్నం ఈస్ట్ ), ఏపీ స్టేట్ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ - ముస్తాక్ అహ్మద్ ( నంద్యాల టిడిపి ), ఏపీ ఆర్య వైశ్య వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - డి. రాకేష్ ( విజయవాడ వెస్ట్ - టిడిపి), ఏపీ క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - వి. సూర్యనారాయణ రాజు ( కనకరాజు సూరి ) ( భీమవరం - జనసేన ), ఏపీ స్టేట్ కాపు వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - కొత్తపల్లి సుబ్బారాయుడు ( నరసాపురం - జనసేన), ఏపీ మాదిగ వెల్ఫేర్ కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ - ఉండవల్లి శ్రీదేవి ( తాడికొండ - టిడిపి ), ఏపీ మాల వెల్ఫేర్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ - డాక్టర్ పెదపూడి విజయ్ కుమార్ ( ఒంగోలు - జనసేన ), ఏపీ గిరిజన కోపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్ - కిడారి శ్రావణ్ ( అరకు వ్యాలీ - టిడిపి ) లను నియమించారు.

## వైసీపీకి మరో షాక్.. బీజేపీలోకి కన్నబాబు?

**ఎన్నికల్లో ఓటమి తర్వాత పార్టీతో అంటీముట్టనట్టు వ్యవహరిస్తున్న కన్నబాబు**

**జిల్లా అధ్యక్ష పదవి అప్పగించినా అదే తీరు**

**బీజేపీలో చేరేందుకు ఢిల్లీ స్థాయిలో మంతనాలు**

సార్వత్రిక ఎన్నికల్లో దారుణ పరాభవం తర్వాత వైసీపీకి వరుసగా ఎదురుదెబ్బలు తగులుతూనే ఉన్నాయి. ఆ పార్టీ నేతలు ఒక్కొక్కరుగా పార్టీని వీడుతున్నారు. తాజాగా, కాకినాడ జిల్లా వైసీపీ అధ్యక్షుడు, మాజీ మంత్రి కురసాల కన్నబాబు పార్టీని వీడేందుకు సిద్ధమైనట్టు వార్తలు వస్తున్నాయి. ఓటమి తర్వాత ఆయన పార్టీతో అంటీముట్టనట్టు వ్యవహరిస్తున్నారు. క్యాడర్‌కు దూరంగా ఉంటూ వస్తున్నారు. ఎన్నికల్లో పార్టీ ఓటమి తర్వాత కన్నబాబుకు జగన్ జిల్లా పార్టీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించినప్పటికీ ఆయన మాత్రం పెద్దగా క్రియాశీలంగా కనిపించడం లేదు. మీడియా ముందుకు కూడా రావడం లేదు. వైసీపీకి భవిష్యత్తు లేకపోవడంతో పార్టీ మారాలని నిర్ణయించుకున్నారని, టీడీపీ, జనసేన పార్టీల్లో చేరే అవకాశం లేకపోవడంతో జాతీయ పార్టీ అయిన బీజేపీలో చేరేందుకు సిద్ధమవుతున్నారన్న వార్తలు వినిపిస్తున్నాయి. ఈ మేరకు ఢిల్లీ స్థాయిలో మంతనాలు జరుపుతున్నట్టు జోరుగా ప్రచారం జరుగుతోంది.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : **SIRIKONDA MARIA**, **RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.